www.prajapakasham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

7th ANNIVERSARY 22nd October, 2025

సంపుటి 28, సంచిక: 116 | గురువారం | 16-10-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

ఇపిఎఫ్‌లో అమానుష నిబంధనలు

# తక్షణం రద్దు

**కేంద్ర కార్మికమంత్రికి ప్రతిపక్షాల డిమాండ్**

**న్యూఢిల్లీ:** ఇపిఎఫ్ఓ (ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ) నిబంధనలలో కొత్త మార్పులను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. తక్షణం వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. ఈ కొత్త నిబంధనలు దిగ్భ్రాంతికరంగా హాస్యాస్పదంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. ఆర్థిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం తప్పుదారి పట్టించడంవల్ల వేతన జీవులు శిక్షలు అనుభవిస్తున్నారని విమర్శించాయి. ఉద్యోగ భవిష్యనిధిలో అమానుషమైన నిబంధనలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపి మాణిక్కంటాగోర్ కేంద్ర కార్మిక,ఉపాధిశాఖామంత్రి మన్సుఖ్ మాండవీయను డిమాండ్ చేశారు. కార్మికమంత్రి తీసుకున్న నిర్ణయం భవిష్యనిధిపై ఆధారపడే పెన్షనర్ల జీవితాలను అంతం చేసేలా ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు చేసుకున్న తమ సొంత పొదుపు నుండి ధనాన్ని తీసుకోవడం వారికి శిక్షగా మారిందని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బుధవారం ఆయన పోస్టింగ్ పెట్టారు. ''మోదీజీ, తమ పొదుపు నుండి అవసరమైనప్పుడు ధనం తీసుకోవడం పెన్షనర్లకు, ఉద్యోగాలు పోయిన వారికి ఒక పెద్ద శిక్షగా మారింది, మీరు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించండి, మీరు జోక్యం చేసుకునే పరిస్థితి వచ్చింది, మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారు, ఇపిఎఫ్ఓ నిబంధనల ప్రకారం గతంలో ఎవరైనా ఉద్యోగి నిరుద్యోగిగా మారితే రెండునెలల్లోనే తన పొదుపు మొత్తాన్ని తీసుకునే అవకాశం ఉండేది, కానీ ఇప్పుడు నిరుద్యోగిగా తరువాయి 2లో

ధాన్యం కొనుగోలు వివరాలు నమోదైన

# 48 గంటల్లో చెల్లింపులు

- మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్
- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని చర్యలూ తీసుకోవాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం
- ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్‌టైమ్ రికార్డు సృష్టించిందని వెల్లడి




ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు వివరాలు నమోదైన 48 గంటల వ్యవధిలోనే చెల్లింపులు ఉంటాయని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్‌ను అందిస్తామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు కొనుగోలుకు సంబంధించిన అన్ని పరికరాలనూ అమర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. 'వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అంశంపైన జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్‌లోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖ కమిషనర్ రఘునందన్ రావు, తరువాయి 2లో

మరణశిక్ష పడిన ఖైదీకి

# ఆప్షన్ ఇవ్వలేం

సుప్రీంకోర్టు అసహనం!



**న్యూఢిల్లీ :** మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలులో ఉరితీత విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్రం కోర్టుకు తెలిపింది. దాంతో ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని వ్యాఖ్యానించింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా ఈ పిటిషన్ దాఖలు చేశారు. మరణశిక్ష పడిన ఖైదీకి కనీసం ఉరితీతా? లేదంటే ప్రాణాంతక ఇంజెక్షనా? అనే ఆప్షన్ ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ తన పిటిషన్‌లో కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయని, దానివల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ పేర్కొన్నారు. దాంతో సుప్రీం ధర్మాసనం.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని, దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వ తరఫు న్యాయవాదికి సూచించారు. అయితే తరువాయి 2లో

జూబ్లీహిల్స్ నియోజకవర్గ

# బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును పార్టీ జాతీయ నాయకత్వం ఖరారు చేసింది. ఆయన 2023 ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి బిజెపి అధిష్ఠానం ఆయనకే టికెట్ ఖరారు చేసింది. ఈ స్థానం నుంచి టికెట్ కోసం జూటూరి కీర్తి రెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లను జాతీయ నాయ కత్వానికి పంపించగా దీపక్ రెడ్డి పేరును ఖరారు చేశారు. దీపక్ రెడ్డి ప్రస్తుతం బిజెపి హైదరాబాద్ సెంట్రల్ తరువాయి 2లో




నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత



మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి కి పలువురి ఘననివాళి 03


మొక్కజొన్న కొనుగోలుకు

# కేంద్రం విముఖత

- రైతు ప్రయోజనాల దృష్ట్యా నేటినుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం
- మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/హైదరాబాద్

మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని, అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గురువారం నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఆరంభిస్తున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, హాకా, ఆర్ఐసి సంస్థల ఎండిలతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.వివిధ పంటల కోతలు ప్రారంభమైన సందర్భంగా వాటి సేకరణ,మార్కెటింగ్ డిపార్ట్ మెంట్ ద్వారా వరిధాన్య సేకరణలో అవసరమయ్యే తరువాయి 12లో



2040 నాటికి చంద్రుడిమీద

# భారత్ టూరిజం!

- డిసెంబరులో గగనయాన్ 'వ్యోమమిత్ర'
- 2027లో మానవ సహిత గగనయాన్
- ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

**రాంచీ:** మానవ రహిత గగనయాన్ ప్రయోగాలలో భాగంగా ఈ ఏడాది డిసెంబరులో 'వ్యోమమిత్ర' (హాఫ్–హ్యూమనోయిడ్ రోబో)ను పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ చెప్పారు. మానవ సహిత గగనయాన్‌కు ముందుగా మూడు మానవ రహిత గగనయాన్ ప్రయోగాలు చేస్తామని, ఇందులో భాగంగా మొదటి విడత 'వ్యోమిమిత్ర'ను ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మిగిలిన రెండు మానవ రహిత గగనయాన్ ప్రయోగాలను 2026లో పూర్తిచేస్తామన్నారు. ఇస్రోకు ప్రధానమంత్రి నిర్వచించిన బృహత్తర ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాలన్ని వరుసగా జరుగుతాయని, తరువాయి 2లో

దివిస్ కోసం పేద రైతుల

# పొట్టగొడతారా?

సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ధ్వజం

భూమికి భూమి ఇవ్వాల్సిందే

అమరావతి కంటే మిన్నగా చెటుప్పల్ రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ 03






## 42% రిజర్వేషన్ అమలయ్యేదాకా పోరాటం

స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒపైన హైకోర్టు స్టే విధించడాన్ని ఖండిస్తూ బుధవారం 'బిసి హక్కుల సాధన సమితి' ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాలలో రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పాల్గొన్నారు. 09

ఆయుధాలు వదలకపోతే

# హింసతో లొంగదీస్తాం

హమాస్‌కు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్ :** ఇజ్రాయెల్ సైన్యం నిర్దేశిత ప్రదేశం నుండి వెనక్కు వెళ్ళిపోయిన తర్వాత గాజాలో అధికారంపై పూర్తి పట్టు సాధించేందుకు హింసాత్మక దాడులతో హమాస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. గాజాలో యుద్ధ విరమణ శాంతి ఒప్పందం ప్రకారం సహేతుకమైన సమయంలోపు హమాస్ ఆయుధాలు వదిలిపెట్టాలని హెచ్చరించారు. తమ దళాలు నిరాయుధీకరణ పాటిస్తాయంటూ హమాస్ అగ్రనాయకులు చర్చల్లో తమకు వాగ్దానం చేశారని గుర్తుచేశారు. ఆయుధాలు వదిలేయకపోతే తామే హమాస్‌ను హింసాత్మక పద్ధతులలో లొంగదీస్తామని హెచ్చరించారు. ''మీరు ఆయుధాలు వదిలేస్తున్నారు...సరేనా? అని అడిగాం, ఎస్ సర్, మేం ఆయుధాలు వదిలేస్తాం అని వాళ్ళు చెప్పారు, ఇదే చర్చల్లో జరిగిన విషయం'' అని అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్‌ను ఉటంకిస్తూ వైట్‌హౌస్‌లో పాత్రికేయులకు ట్రంప్ చెప్పారు. షర్మ్–ఎల్–షేక్‌లో మధ్యవర్తుల సమక్షంలో జరిగిన చర్చల్లో విట్‌కాఫ్‌తోపాటు ట్రంప్ అల్లుడు కుష్నేర్ కూడా ప్రతినిధిగా పాల్గొన్నారు. గాజాలో హమాస్ యోధులు తమ ప్రత్యర్థులకు బహిరంగంగా ఉరిశిక్షలు అమలు చేయడం, తరువాయి 2లో





# ప్రపంచం WORLD NEWS

## భారత్‌లో చికిత్స పొందుతూ కెన్యా మాజీ ప్రధాని ఒడింగా మృతి

**నైరోబీ:** తూర్పు ఆఫ్రికాదేశం కెన్యా మాజీ ప్రధానమంత్రి రైలా ఒడింగా భారత్‌లోని కేరళ కూత్తకూళం దేవమాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. కుటుంబ సభ్యులతో కలిసి నడుస్తూ వెళుతుండగా ఆకస్మికంగా ఆయన కుప్పకూలి పోయారని, వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించారని వైద్యులు ధృవీకరించినట్లు భారత్ పోలీసులు ప్రకటించినట్లు అంతర్జాతీయ మీడియా ప్రకటించింది. రైలా ఒడింగా రెండుసార్లు కెన్యా ప్రధానమంత్రిగా పనిచేశారు. 2008–2013 వరకూ ఒకసారి, 2018 అక్టోబరు నుండి 2023 ఫిబ్రవరి వరకూ మరోసారి ఆయన ప్రధానమంత్రి పదవిలో ఉన్నారు. ఐతే దేశాధ్యక్ష పదవి చేజిక్కించుకోవాలని ఆయన ఎంతో తాపత్రయపడ్డారు. ఐదుసార్లు అధ్యక్ష పదవికోసం ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రతిసారీ ఆయన ఓటమి చెందారు. కానీ ఆయన తన ఓటమి అంగీకరించలేదు. ప్రత్యర్థులు తన విజయాన్ని లాగేసుకున్నారని ఆయన ప్రతిసారీ వాదించారు.

# సైన్యం స్వాధీనంలోకి మడగాస్కర్ పాలన

### అధ్యక్షుడు రాజోలినా అభిశంసన



**అంటనానరివో:** ఆఫ్రికా ఆగ్నేయ తీరప్రాంత దేశం మడగాస్కర్‌లో అధికారాన్ని సైన్యం స్వాధీనం చేసుకుంది. దేశాన్ని స్వాధీనం చేసుకుంటామని ముందు ప్రకటించినవిధంగానే అధికారం చేజిక్కించుకుంది. మరోవైపు దేశంనుండి పారిపోయి గుర్తుతెలియని ప్రాంతంలో తలదాచుకున్న అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా (51)ను పార్లమెంటు సభ్యులు అభిశంసించారు. 163 మంది ఎంపీలున్న జాతీయ చట్టసభలో 130 మంది అభిశంసనకు మద్దతు తెలిజేయగా రాజోలినా మాత్రం సోషల్ మీడియా ద్వారా దీనిని తిరస్కరించారు. అధ్యక్ష పదవి నుండి వైదొలగేందుకు తిరస్కరించారు. శిక్షలనుండి తప్పించుకోవడంకోసంఆయన రెండు రోజులక్రితమే పార్లమెంటు (నేషనల్ అసెంబ్లీ)ను రద్దుచేశారు. తన ప్రాణాలకు ముప్పు ఉన్నందువల్ల దేశం వదిలి సురక్షితమైన ప్రదేశానికి వెళ్ళిపోయినట్లు ప్రకటించారు. జాతీయ చట్టసభను రద్దుచేసినట్లు రాజోలినా జారీ చేసిన డిక్రీ చెల్లుబాటు కాదని ప్రతిపక్షాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రాజోలినా మంగళవారం ఎక్స్ వేదికగా విడిగా మరో పోస్టింగ్ పెడుతూ, దేశంలో తిరిగి కొత్త పార్లమెంటును ఎన్నికల ద్వారా ఏర్పాటు చేసేందుకు చట్టసభను రద్దుచేస్తూ తాను నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. రెండేళ్ళ క్రితం ఎన్నికల్లో ఆయన గెలుపు తీవ్ర వివాదాస్పదంగా మారడంతో దేశంలో యువకుల ఉద్యమం మొదలైంది. కానీ విద్యుత్ సరఫరాలో కోతలు, నీటి సరఫరా లేకపోవడం వంటి సమస్యలతో యువకులలో మొదలైన అసంతృప్తి గడచిన 20 రోజులుగా ఉద్ధృతరూపం దాల్చి హింసాత్మక నిరసనలస్థాయికి చేరుకుంది.. 2009లో కుట్రద్వారా రాజోలినాను సైన్యం అధికారంలో కూర్చోబెట్టింది. ఇప్పుడు ఆయనకు ఎదురుతిరిగింది. 2023లో రాజోలినా ఎన్నిక వివాదాస్పదమైనప్పటినుండీ దేశంలో ప్రజాందోళన చెలరేగింది.

**ఫ్రెంచ్ అధ్యక్షుడి సహాయంతో పరారైన రాజోలినా**

మడగాస్కర్ దేశాధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సహాయంతో దేశం వదిలి సురక్షిత ప్రాంతానికి వెళ్ళిపోయారు. ఫ్రెంచ్ యుద్ధ విమానంలో రాజోలినా గడచిన ఆదివారం (అక్టోబరు 12) దేశం వదిలిపారిపోయారు! మేక్రాన్‌తో ఈ మేరకు ఆయన ఒప్పందం చేసుకున్నారని ఫ్రాన్స్ ఆర్‌ఎఫ్‌ఐ (రేడియో ఫ్రాన్స్ ఇంటర్నేషనల్) ధృవీకరించింది. బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో మడగాస్కర్‌లో కూడా యువకులు తిరుగుబాటు చేసి అనేక వారాలుగా ఆందోళన కొనసాగిస్తున్న తరుణంలో తన ప్రభుత్వాన్ని కూల్చివేస్తారని, తనకు ప్రాణహాని ఉందని ముందుగానే గుర్తించిన ఆండ్రీ రాజోలినా ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆయనను ఫ్రెంచ్ యుద్ధ విమానంలో సురక్షిత ప్రాంతానికి మేక్రాన్ తరలించారు. ఐతే మడగాస్కర్‌లో తలెత్తిన అంతర్గత సంక్షోభంలో తాము జోక్యం చేసుకోలేదని ఫ్రెంచ్ ఉన్నతస్థాయి అధికారులు బుధవా రం వివరణ ఇచ్చారు. మడగాస్కర్‌లో సంక్షోభం ముదిరి పాకాన పడి గతనెల అంటే సెప్టెంబరు 25 నుండి ప్రపంచదేశాల దృష్టికి వచ్చింది.

## కామెరూన్‌లో పాల్ బియా గెలిస్తే ప్రపంచ వృద్ధ దేశాధినేతగా రికార్డుల్లోకి..



**యావుండే:** సెంట్రల్ ఆఫ్రికాలో నైజీరియా పొరుగుదేశం కామెరూన్‌లో దేశాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. అనేక దశాబ్దాలుగా దేశాధ్యక్షుడుగా, తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న వృద్ధ నాయకులు పాల్ బియా (92) మరోసారి కూడా దేశాధ్యక్షుడిగా పోటీచేశారు. అధ్యక్ష పదవికి పోలింగ్ ప్రక్రియ గడచిన ఆదివారం (అక్టోబరు 12) పూర్తయింది. ఈ ఎన్నికల ఫలితాలు ఈనెల 25వ తేదీ నాటికిగానీ వెలువడే అవకాశం లేదు. ఈలోపే ఆ దేశంలో అంతర్గంగా ఉద్రిక్తతలు చెలరేగుతుండగా, ప్రపంచ దేశాలు కూడా తీవ్ర ఉత్కంఠతో ఈ ఎన్నికల ఫలితాలకోసం ఎదురుచూస్తున్నాయి. కామెరూన్ అధ్యక్షుడు పాల్ బియా ఇప్పటికే 43 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్నారు. ప్రతిసారీ ఎన్నికల్లో ఆయన తిరుగులేకుండా విజయం సాధిస్తూనే ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో 11 మంది పోటీపడ్డారు. కానీ పాల్ బియా పేరు తప్ప దేశంలో ప్రజలకు మరో పేరు ఏదీ తెలియదని విశ్లేషకులు చెబుతున్నారు. ఈసారి కూడా ఆయనే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని భారీ అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే నిజమై మళ్ళీ ఆయన గెలిస్తే ప్రపంచంలో అత్యంత వృద్ధుడైన దేశాధినేతగా పాల్ బియా రికార్డు సృష్టిస్తారు. కామెరూన్ దేశానికి ఇప్పటివరకూ ఇద్దరే ఇద్దరు అధ్యక్షులుగా ఉన్నారు. దేశాధికారం తీసుకున్న పాల్ బియా రెండో అధ్యక్షుడు. 1982 నుండీ ఇప్పటివరకూ ప్రతిసారీ 70 శాతం ఓటింగ్‌తో పాల్ బియా గెలుస్తూ వస్తున్నారు. ఐతే బియా కూడా విశ్వాసంతో ఉన్నప్పటికీ, ''ఏదీ స్థిరంగా ఉండదు, ఎన్నికల ఫలితాలు వచ్చేవరకూ మనం ఎదురుచూద్దాం'' అని పాల్‌బియా పాత్రికేయులతో అన్నారు.

**నేనే గెలిచా... ప్రతిపక్షనేత ఏకపక్ష ప్రకటన**

కామెరూన్ అధ్యక్ష ఎన్నికల్లో ఈసారి 11 మంది పోటీపడుతుండగా వారిలో ప్రతిపక్ష నాయకుడు, పాల్‌బియా మంత్రివర్గంలో పని చేసిన ఒకప్పటి నాయకుడు ఇస్సా చిరోమా బకారీ (79) అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఈ ఎన్నికల్లో తానే గెలిచానని ఇంకా ఫలితాలు రాకముందే ఆయన ఏకపక్షంగా ప్రకటించుకున్నారు. దీర్ఘకాలంగా అధికారంలో ఉన్న పాల్ బియా తన ఓటమి అంగీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో ఎన్నికల సంఘం మండిపడింది. ఎన్నికల ఫలితాలు వచ్చేవరకూ ఎదురుచూడాలని, ఎన్నికల ఫలితాలు ప్రకటించేది తామేనని పేర్కొంది. వాస్తవం ఏమిటంటే పాల్ బియా పాత స్నేహితులు అందరూ ఈసారి ఎన్నికల్లో చాలావరకూ ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు.

# గుర్తుతెలియని మృతదేహం అప్పగించిన హమాస్

### ఇజ్రాయెల్ మండిపాటు



గడచిన 48 గంటల్లో (అక్టోబరు 13,14) హమాస్ సంస్థ అప్పగించిన ఎనిమిది మంది బందీల మృతదేహాల్లో ఒక మృతదేహం తమ దేశ బాధిత కుటుంబీకులకు చెందినది కాదనీ, ఎవరో గుర్తు తెలియని మృతదేహాన్ని తెచ్చి తమకు అప్పగించారని ఇజ్రాయెల్ ప్రభుత్వం మండిపడింది. అందువల్ల కేవలం ఏడుగురు బందీలను మాత్రమే హమాస్ తమకు అప్పగించిందని తెలియజేసింది. ఈ ఏడుగురు మృతదేహాలను కూడా వారి బంధువులు గుర్తించారు. ఎనిమిదో మృతదేహ ఇజ్రాయెల్‌కు సంబంధంలేదని ఇజ్రాయెల్ సైనిక దళం (ఐడిఎఫ్) తెలియజేసింది. ''మేం రాజీపడే ప్రశ్నేలేదు, నిర్జీవుడైన చివరి బందీ (మొత్తం 28 మంది నిర్జీవులు) ఇజ్రాయెల్ చేరేవరకూ మేం విశ్రమించేది లేదు, మా కృషిని కొనసాగిస్తాం, కుంటి సాకులు చెప్పకుండా హమాస్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేల్సిందే, ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందం ప్రకారం వాళ్ళు నిరాయుధీకరణ కూడా పాటించాల్సిందే'' అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు బుధవారం ఉదయం ఉద్ఘాటించి చెప్పారు.

**రఫా క్రాస్ తెరిచిన ఐడిఎఫ్**

వివాదాలమధ్య రఫా క్రాసింగ్‌ను ఇజ్రాయెల్ సైన్యం రాకపోకల నిమిత్తం తెరిచింది. మొదట నాలుగు మృతదేహాలను హమాస్ స్వాధీనం చేసింది. హమాస్ వాగ్దానం మరచిందని, 24 మృతదేహాలను ఇంకా స్వాధీనం చేయలేదని, అందువల్ల రఫా క్రాంసింగ్‌ను రాకపోకలకు తెరచేది లేదని, మానవతా సహాయాన్ని గాజాలోకి అనుమతించబోమని ఇజ్రాయెల్ హెచ్చరించింది. దీంతో హమాస్ వెంటనే స్పందించి మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత మరో నలుగురు బందీల మృతదేహాలను రెడ్‌క్రాస్‌కు స్వాధీనం చేసింది. కానీ ఇందు లో ఒక మృతదేహం తమదికాదని ఇజ్రాయెల్ గుర్తించి విమర్శలు ప్రారంభించింది. ఐనప్పటికీ బుధవారం ఉదయం రఫా క్రాసింగ్‌ను ఐడిఎఫ్ తెరచింది. దీంతో 600 లారీలు గాజాలోకి ప్రవేశించాయి. ఈ లారీలలో మానవతాసహాయాన్ని తీసుకువచ్చారు. కానీ ఇక ప్రతిరోజూ కేవలం 300 లారీలను మాత్రమే గాజాలోకి అనుమతిస్తామని ఇజ్రాయెల్ షరతు విధించింది.

# పాక్–అఫ్ఘాన్ సరిహద్దుల్లో ఆగని ఘర్షణలు

### 40 మంది తాలిబన్లు మృతి

### 48 గంటలు కాల్పుల విరమణకు అంగీకారం



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్–అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో సైన్యం ఘర్షణలు ఆగడంలేదు. కొద్దిరోజుల ప్రశాంతత తర్వాత ఖుర్రం సెక్టర్‌లో మళ్ళీ మంగళవారం అర్థరాత్రి దాటాక ఘర్షణ చెలరేగింది. వేరువేరుచోట్ల ఘర్షణల్లో 40 మంది తాలిబన్‌లను చంపినట్లు పాకిస్థాన్ ఆర్మీ బుధవారం ప్రకటించింది. ఐతే అనంతరం జరిగిన పరిణామాల్లో ఈ ఉద్రిక్తతలను చల్లార్చుకోవడంలో భాగంగా 48 గంటలు కాల్పుల విరమణ పాటించాలని రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. సమస్యను పరిష్కరించుకోవడానికి చర్చల మార్గం అనుసరించాలని కూడా నిర్ణయించుకున్నట్లు బుధవారం సాయంత్రం పాకిస్థాన్ విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటించింది. పాకిస్థాన్ ఆక్రమిత బలూచిస్థాన్ రాష్ట్రం స్పిన్‌బోల్డక్‌లోని నాలుగు ప్రాంతాలలో అఫ్గానిస్థాన్ తాలిబన్లు చేసిన దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టి వారిని కాల్చి చంపినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. నిషేధిత తెహ్రీక్–ఎ–తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులు తాలిబన్ ప్రభుత్వ సైన్యం మద్దతుతో తమ భూభాగంలోకి దాడులు చేస్తున్నారని తెలిపింది. ''దాడులను తిప్పికొట్టాం, దాదాపు 20 మంది తాలిబన్లు కాల్పుల్లో మరణించారు, అనేకమంది గాయపడ్డారు'' అని పాక్ ఆర్మీ చెప్పింది. ఫిత్నా, అల్ ఖ్వారిజ్, అఫ్గాన్ తాలిబన్‌లు ఈ దాడులకు పొంచి ఉన్నారని తెలిపింది. అఫ్గానిస్థాన్ సరిహద్దుల నుండి దాడులు చేస్తున్న నిషేధిత తెహ్రీక్–ఎ–తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులను ఉద్దేశించి ఫిత్నా అల్–ఖ్వారిజ్ అనే పదాన్ని పాకిస్థాన్ సైనికులు ఉపయోగిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో రెండువైపులా గ్రామస్థులు విడిపోయి దాడులు చేస్తున్నారు. పౌరులు మరణిస్తుంటే తాలిబన్లు ఏ మాత్రం పశ్చాత్తాపం చెందడంలేదని పాకిస్థాన్ ఆర్మీ పేర్కొంది. ''తమ సరిహద్దులవైపు ఉన్న పాక్–అఫ్గానిస్థాన్ ఫ్రెండ్‌షిప్ గేట్‌ను కూడా అఫ్గానిస్థాన్ తాలిబన్లు ధ్వంసం చేశారని తెలిపింది. ఖైబర్‌పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని ఖుర్రం సెక్టర్‌లో ఉన్న పాకిస్థానీ బోర్డర్ పోస్టులపై అఫ్గాన్ తాలిబన్–ఫిత్నా అల్–ఖ్వారిజ్ ఉగ్రవాదులు దాడికి యత్నించారని చెప్పింది. తమ ఎదురుదాడులతో అఫ్గానిస్థాన్‌కు చెందిన ఎనిమిది పోస్టులను, ఆరు ట్యాంకులను ధ్వంసం చేసినట్లు తెలిపింది. తాలిబన్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆర్మీ ప్రకటించింది. పాకిస్థాన్‌పై దాడికి ఎలాంటి ప్రయత్నాలనైనా పూర్తిస్థాయి సైనికబలంతో తిప్పికొడతామని ఆర్మీ ప్రకటించింది. పాకిస్థాన్ విమానాలు అఫ్ఘానిస్థాన్ భూభాగంలోకి ప్రవేశిస్తున్నాయని, ఇతరదేశాల యుద్ధ వాహనాలను తమ గగనతలంలోకి అనుమతించేదిలేదని, వారి ఆటలు సాగనివ్వబోమని అఫ్గానిస్థాన్ ప్రకటించింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, ప్రచురణ, ప్రచారం పూర్తిగా నిషేధించామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఈ నిషేధం నవంబర్ 6వ తేదీ ఉదయం 7 గంటల నుండి నవంబర్ 11వ తేదీ సాయంత్రం 6.30 గంటల వరకు అమల్లో ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం 2025 అక్టోబర్ 13న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కాలంలో టెలివిజన్, రేడియో, వార్తా పత్రికలు, సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఏ మాధ్యమం ద్వారా అయినా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, ప్రచురించడం, ప్రచారం చేయడం కఠినంగా నిషేధించబడిందని కర్ణన్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి ప్రజాప్రతినిధుల చట్టం, 1951లోని సెక్షన్ 126ఎ ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష లేదా జరిమానా, లేదా రెండూ విధించవచ్చని ఆయన హెచ్చరించారు. పోలింగ్ ముగియకముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల సంబంధిత సర్వేలు, అభిప్రాయ సేకరణ ఫలితాలు ఎలక్ట్రానిక్ లేదా ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దు అన్నారు. 126(1)(బి) సెక్షన్‌లోని నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయని వివరించారు. మీడియా సంస్థలు, రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా వినియోగదారులు ఈ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. స్వేచ్ఛా, నిష్పాక్షిక, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో సహకరించాలని కోరారు.

**రూ.10 లక్షలకుపైగా నగదు స్వాధీనం**



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పర్యవేక్షణ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు బుధవా రం వేర్వేరు ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో రూ.10లక్షలకుపైగా నగదును స్వాధీ నం చేసుకున్నాయి. అధికారుల వివరాల ప్రకారం, ఫ్లయింగ్ స్క్వాడ్ 3ఎ బృందం అమీర్‌పేట్ చౌరస్తాలో వాహనాన్ని ఆపి రూ.1.50 లక్షలు స్వాధీనం చేసింది. ఫ్లయింగ్ స్క్వాడ్ 10ఎ బృందం వెంకటగిరి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.2.30 లక్షలు స్వాధీనం చేసింది. ఇక ఫ్లయింగ్ స్క్వాడ్ 6బి బృందం మధురానగర్‌లో రూ.6.50 లక్షలు స్వాధీనం చేసింది. స్వాధీనం చేసిన నగదును సంబంధిత పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మధురానగర్ పోలీస్ స్టేషన్‌లకు అప్పగించారని ఎన్నికల అధికారులు తెలిపారు.

## లంకల దీపక్ రెడ్డి (మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి దీపక్ రెడ్డి ఓటమిచెందారు. 25 వేల ఓట్లు సాధించి మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు. దీంతో అన్ని సమీకరణాలను పరిగణలోనికి తీసుకున్న పార్టీ అధిష్టానం దీపక్ రెడ్డి వైపే మొగ్గుచూపింది. దీపక్ రెడ్డి గతంలో తెలుగు యువత నగర అధ్యక్షునిగా, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అలాగే పిపుల్స్ ఫర్ బేటర్ హైదరాబాద్ అనే స్వచ్ఛంద సంస్థ అధ్యక్షునిగా కూడా ఆయన సేవలు అందించారు.

**మాగంటి సునీత నామినేషన్ దాఖలు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మొదటి నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం స్వీకరించారు. ప్రధాన మూడు పార్టీల్లో బిఆర్ఎస్ మొదటి నామినేషన్ దాఖలు చేసింది. నామినేషన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, టి.పద్మారావు గౌడ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు చేసే ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి దేవాలయంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పూజలు చేశారు. మాగంటి గోపీనాథ్ అనవాయితీ ప్రకారం నామినేషన్ వేయడానికి ముందు పెద్దమ్మగుడిలో ప్రత్యేక పూజలు చేసేవారు. అదే ఆనవాయితీని భార్య సునీత కొనసాగించారు. మాగంటి సునీతతో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆప్షన్ ఇవ్వలేం (మొదటి పేజీ తరువాయి)

పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని, దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నామని న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటుచేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వ తరఫు న్యాయవాది సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయని, కానీ ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదని, అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబర్ 11కు వాయిదా వేసింది.

## భారత్ టూరిజం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రణాళిక అమలుకోసం సంస్కరణలు చేపట్టామన్నారు. శుక్రగ్రహ అధ్యయనానికి అనుమతి లభించిందని, అంగారకుడి (కుజుడు) మీదకు కొత్త చంద్రయాన్–4, చంద్రయాన్–5 యాత్రలుతోపాటు యాక్సియం, వంటి అత్యున్నతమైన ప్రాధాన్యతగల ఖగోళ పరిశీలనా అధ్యయన యాత్రల ప్రాజెక్టులు కూడా చేపడతామన్నారు. బుధవారం పిటిఐ వార్తాసంస్థ ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అంతరిక్షప్రాజెక్టులు, భారత్ లక్ష్యాలను ఆయన వివరించారు. భారత పౌరులు 2040 నాటికి చంద్రుడిమీద సంచరిస్తారనీ, వారిని మళ్ళీ సురక్షితంగా కిందకు తీసుకు రావడమే తమ లక్ష్యమని ప్రకటించారు. మొట్టమొదటి మానవ సహిత గగనయాన్ మిషన్ 2027లో చేపడతామని ఇస్రో 2035 నాటికి భారత జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తామని, ఈ దిశగా అంతరిక్ష రంగంలో సంస్కరణలు చేపట్టామన్నారు. ''దేశీయ చంద్రయాన్ 2040లో జరుగుతుంది, ఇందుకు వీలుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారు, ఈ దేశీయ చంద్రయాన్ ప్రకారం 15 ఏళ్ళ తర్వాత మనదేశ పౌరులు చంద్రుడిమీద తిరుగుతారు, మళ్ళీ వారిని సురక్షితంగా భూమి మీదకు తీసుకువస్తాం, దీనికి ముందుగా మూడు మానవ రహిత గగనయాన్ ప్రయోగాలు, మానవ సహిత యాత్రలు జరుగుతాయి, శుక్రగ్రహం (వీనస్ ఆర్బిటార్ మిషన్) అధ్యయనానికి దానిచుట్టూ పరిభ్రమించి పరిశీలించడానికి కూడా ఆమోదం లభించింది'' అని నారాయణన్ చెప్పారు. భారతీయ అంతరిక్ష కేంద్రం (బిఎఎస్) 2035 నాటికి ఎజెండాలోకి వస్తుంది, దీనికి ముందుగా అవసరమైన మాడ్యూల్స్‌ను 2027 నాటికంటే ముందుగానే సిద్ధం చేస్తాం అని చెప్పారు. రాంచీ కేంద్రంగా పనిచేసే బిర్లా టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (బిట్) మెస్రా 35వ స్నాతకోత్సవంలో నారాయణన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ఇంటర్వ్యూలో ఈ విషయాలన్నీ చెప్పారు.''గగనయాన్‌లో అనేక పరిణామాలు సంభవిస్తున్నాయి, మనం ఇంకా మరికొన్ని ప్రయోగాలు చేసేందుకు కూడా ప్రణాళిక చేసుకుంటున్నాం, 'వ్యోమ్మిత్ర' ప్రయోగం ఈ ఏడాది డిసెంబరులోనే జరుగుతుంది, వచ్చే ఏడాది మరో రెండు మానవ రహిత గగనయాన్ ప్రయోగాలు చేస్తున్నాం, మానవ సహిత గగనయాన్ 2027 మొదటి అర్థభాగంలోనే చేపడతాం'' అని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాలా స్పష్టమైన బృహత్తర ప్రణాళికను ఇస్రోకు నిర్వచించారని, ఆ మేరకు తమ ప్రణాళికలతో ముందుకు వెళతామని చెప్పారు. ఇస్రో చాలా విశ్వాసంతో ముందుకు ప్రయాణం చేస్తోందని భారతదేశ ప్రజల కలలను, ఆశయాలను నెరవేర్చేదిశగా అడుగులు వేస్తామని చెప్పారు. ఇప్పటికే ఇస్రో ఆదిత్య ఎల్1 మిషన్‌ను చేపట్టి అనేక ఫలితాలు సాధించిందని చెప్పారు. 15 టెరాబైట్స్ పైగా సోలార్ డేటాను సంపాదించామని, అంతరిక్ష వాతావరణానికి సంబంధించి ఎంతో విలువైన సమాచారం లభించిందని చెప్పారు. అంతర్జాతీయంగా పలు దేశాలతో కలిసి ఉమ్మడి ప్రయోగాలకు కూడా ఇస్రో సిద్ధంగా ఉందన్నారు. భారతదేశం స్వయం సమృద్ధి సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. వాదతావరణశాస్త్రం, అంతరిక్ష పరిశక్షధన వంటి విషయాల్లో స్వయం సమృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈనాడు భారతదేశం అంతరిక్షరంగంతో ప్రపంచ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థానంలో నిలబడి ఉందన్నారు. చంద్రుడిపై నీటి జాడలున్నాయని చంద్రయాన్–1 ద్వారా తెలుసుకోవడం దగ్గర నుండి చంద్రుడి దక్షిణధృవం వద్ద చంద్రయాన్–3 దిగడం దగ్గర నుండి అనేక రికార్డులు విజయాలు సాధించామన్నారు. మొత్తం తొమ్మిది రంగాల్లో ఇస్రో ప్రపంచవ్యాప్తంగా ప్రథమస్థానంలో ఉందన్నారు.

## 48 గంటల్లో చెల్లింపులు

(మొదటి పేజీ తరువాయి)

పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించిందని, యావత్ భారతదేశంలోని 29 రాష్ట్రాలలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని ఆయన గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అత్యవసరమైతే అదనపు ఖర్చులకు వెనుకడుగు వేయకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 నుండి 72 గంటల వ్యవధిలో రైతులకు నగదు చెల్లింపులకు వీలుగా తూకం నుండి డేటా ఎంట్రీ వరకు సమయపాలన పాటించాలని ఆదేశించారు. వాతావరణం మార్పులు,వర్ష సూచనలను పౌర సరఫరాల అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని, వర్షం వస్తే ధాన్యం చెడిపోకుండా ఉండేందుకు గాను టార్పలిన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తనతో పాటు పౌర సరఫరాల శాఖ కమిషనర్ ను సంప్రదించాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సున్నితమైన అంశమని,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా చూడాలని ఆయన సూచించారు.

**రూ.23వేల కోట్లతో 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య కొనుగోలు**

148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో వ్యవసాయ చరిత్రలోనే రికార్డ్ నమోదవ్వడంతో పాటు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం కుడా సరికొత్త రికార్డ్ అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రూ.22 వేల నుండి రూ.23 వేల కోట్లను వెచ్చించి,80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు,40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు చేయనున్నట్టు ఆయన వివరించారు. మొత్తం 66.8 లక్షల ఎకరాలలో ఉత్పత్తయిన ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో 4,259 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా,3,517 ఐకెపి కేంద్రాల ద్వారా, ఇతర సంస్థల ద్వారా మరో 566 కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు పూర్తి స్థాయిలో రవాణ వసతిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత అనుభవలను పరిగణనలోకి తీసుకుని వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.

**ఇబ్బందులొస్తే '1800-425-00333/1967' హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయండి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తితే 180042500333/1967 హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కేంద్రం నుండి కొనుగోలు కేంద్రాల వరకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేశామన్నారు. ప్రస్తుత వానాకాలంలో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి వచ్చిన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రత్యేక దృష్టితో సారించాలన్నారు.

## తక్షణం రద్దు (మొదటి పేజీ తరువాయి)

మారిన 12 నెలల తర్వాత గానీ తన పొదుపును తీసుకునే అవకాశం రావడం లేదు, మోదీజీ మీరు జోక్యం చేసుకోండి'' అని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం టాగోర్ తన ఎక్స్ పోస్టింగ్‌లో కోరారు. ఇన్ని నెలలపాటు ఉద్యోగం పోయిన వారు తన పొదుపు డబ్బుకోసం ఎదురుచూడాలా? దీనివల్ల ఎవరు ప్రయోజనం పొందుతున్నారు? పెన్షన్లను ఇప్పుడు రిటైరైన 36 నెలల తర్వాత మాత్రమే విత్‌డ్రా చేసుకోవాలి, కానీ ఇంతకుముందు రిటైరైనవారికి రెండు నెలలకే పెన్షన్ వచ్చేది, ఉద్యోగ భవిష్యనిధిని శాశ్వతంగా ఉద్యోగులకు కాకుండా తాళంవేసి స్తంభింపజేశారా? అని మోదీని మాణిక్కం టాగోర్ నిలదీశారు. ''ఈ విధానం వల్ల ఎవరు ప్రయోజనం పొందుతున్నారు మోదీజీ? ఖచ్చితంగా కార్మికులకైతే ప్రయోజనం లభించడంలేదు, ఒక్కసారి ఊహించండి, ఒక కార్మికుడు ఉద్యోగం కోల్పోయిన తర్వాత 12 నెలలపాటు తన పొదుపు తీసుకోవడానికి ఎదురుచూడాలా? లేకపోతే ఒక రిటైరైన ఉద్యోగి ఎంతో కష్టపడి తను కూడబెట్టుకున్న సొమ్మును పెన్షన్‌ను తీసుకోవడానికి 36 నెలలు ఎదురుచూడాలా? ఒకవైపు కేంద్ర ప్రభుత్వం తన ధనవంతులైన మిత్రులకు, కోటీశ్వరులకు లక్షలకోట్లు పన్నుల రాయితీలు, మాఫీలు ప్రకటిస్తోంది, మరోవైపు కార్మికులు కష్టపడుతున్నారు, ఇవి సంస్కరణలు కాదు, దోపిడీ'' అని విమర్శించారు. టిఎంసి ఎంపి సాకేత్ గోఖలే కూడా కొత్త ఇపిఎఫ్ఓ నిబంధనలను తీవ్రంగా విమర్శించారు. నిబంధనల్లో మార్పులు దిగ్భ్రాంతికరంగా, హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ''ఈ నిబంధనల మార్పు వేతన జీవులను బాహాటంగా బెదిరింపులకు గురిచేయడమే, ఇపిఎఫ్‌లో ఉన్నది ప్రజల సొమ్ము, వారి కష్టార్జితం, వారి పొదుపు మొత్తం, ఇంతకుముందు నిబంధనల ప్రకారం ఎవరైనా ఉద్యోగం పోగొట్టుకుంటే రెండు నెలల్లో పిఎఫ్ సొమ్మును విత్‌డ్రా చేసుకోవచ్చు, కానీ ఇప్పుడు ఈ కనీస గడువు దిగ్భ్రాంతికరంగా ఏడాదికాలంగా నిర్దేశించారా? మౌలికంగా ఎవరి సొమ్ము వారిదే, వారు తీసుకోవాలంటే ఇంతకాలం ఆగాలా? దయచేసి అమానుషమైన ఈ నిబంధనలను తక్షణం రద్దుచేయండి'' అని సాకేత్ గోఖలే డిమాండ్ చేశారు.

## లొంగదీస్తాం (మొదటి పేజీ తరువాయి)

సామూహిక దాడులు చేసి హతమార్చడం వంటి చర్యలకు పాల్పడుతూ ఉండటంతో ట్రంప్ పైవిధంగా హెచ్చరిక చేశారు. గాజాలో యుద్ధ విరమణకు ట్రంప్ శాంతి ఒప్పందంలో కొన్ని మౌలిక అంశాలను మాత్రమే హమాస్ అంగీకరించింది. అనేక అంశాలపై తిరిగి చర్చ జరగాల్సి ఉందని హమాస్ మొదటి నుండీ వాదిస్తోంది. ఆయుధాలు వదిలిపెడతామని హమాస్ ఇప్పటివరకూ తనంతట తానుగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. హమాస్ ఆయుధాలు వదిలేవరకూ, ఆ సంస్థను పూర్తిగా నిర్మూలించేవరకూ గాజాలో యుద్ధం విరమించేదిలేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ కూడా మొదటినుండీ మొన్న మొన్నటివరకూ వాదించారు. ఇప్పుడు కూడా ఆయుధాలు వదిలిపెట్టకపోతే మళ్ళీ దాడులు ప్రారంభిస్తామని కూడా గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రపంచదేశాలన్నీ ఏకమై స్వతంత్ర పాలస్తీనా దేశం ఆవిర్భవించాలని పట్టుబడుతున్నాయి. ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ వార్షిక సమావేశాలలో కూడా అనేక దేశాలు పాలస్తీనా భుజం కాయడంతో ఇజ్రాయెల్ ఏకాకిగా మారింది.దీంతో ట్రంప్ వ్యూహం మార్చి 20 అంశాల శాంతి ఒప్పందం ముందుకు తెచ్చి అందరినీ పరుగులు పెట్టించి ఒప్పందం మొదటిదశ అమలయ్యేలా చూశారు. ఇప్పుడు ఇజ్రాయెల్‌ను అందరూ ప్రేమిస్తారని, ఇక ఇజ్రాయెల్‌ను ఎవరూ వ్యతిరేకించడంలేదని పదే పదే ప్రకటనలు చేస్తూ, హమాస్ ఆయుధాలు వదిలిపెట్టకపోతే తామే లొంగదీస్తామని తాజా హెచ్చరికలు చేశారు.

**రెండో దశ మొదలైంది, కానీ.. అనుకున్నది ఇంకా పూర్తికాలేదు**

ఇజ్రాయెల్–హమాస్ మధ్య ఒప్పందం ప్రకారం రెండోదశ ప్రక్రియ ఇప్పుడే మొదలైందని డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ దశలో హమాస్ యోధులు ప్రధానంగా నిరాయుధీకరణ పాటించాల్సి ఉంటుంది. 20 అంశాల శాంతి ఒప్పందంలో మొదటి దశ ప్రకారం 20 మంది సజీవులైన బందీలు సురక్షితంగా ఇజ్రాయెల్‌కు చేరుకున్నారని, అనుకున్నవిధంగా వారిని జాగ్రత్తగా అప్పగించారన్నారు. కానీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇంకా నిర్జీవులైన 21 మంది బందీల మృతదేహాలను హమాస్ స్వాధీనం చేయలేదని అన్నారు. ''పని పూర్తికాలేదు, ఇంకా మిగిలే ఉంది, నిర్జీవులైన బందీలను స్వాధీనం చేయలేదు'' అని సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టింగ్ పెట్టారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## రైలు బోగీలో మహిళపై అత్యాచారం

ప్రజాపక్షం/హైదరాబాద్: రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం సంత్రగచి స్పెషల్ ట్రైన్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది.రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

# బిసి జెఎసి బంద్‌కు బిజెపి, బిఆర్‌ఎస్ మద్దతు





ప్రజాపక్షం/హైదరాబాద్ : బిసి జెఎస్ బంద్‌కు మద్దతు ఇవ్వాలని జెఎసి చైర్మన్ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో జెఎసి ప్రతినిధులు బిజెపి రాష్ట్ర నాయకత్వాన్ని మద్దతు కోరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిసి జెఎసి ప్రతినిధులు బుధవారం బిజెపి పార్టీ నేతలతో సమావేశమయ్యారు. బిసిలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో బిసి జెఎసి ఈనెల 18వ తేదీన బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తెలిపారు. బిసిలు న్యాయం కోరి చేపట్టిన ఈ ఉద్యమానికి బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. బిసిల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య సంవత్సరాలుగా పోరాడుతున్నారన్నారు. బిసి సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని పార్టీ సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నిర్లక్ష్యంగా చేయడం వల్ల బిసి సమాజం అసంతృప్తికి ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. బిజెపి కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బిసి మంత్రులు ఉన్నట్లు, ఇది బిసిలకు పార్టీ ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. 1931 తర్వాత తొలిసారిగా చేపట్టిన కులగణనను వెంటనే ప్రారంభించడం ద్వారా బిసిల జనాభా ఆధారంగా విధానాలు రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. ఈ నిర్ణయం బిసి సమాజం చరిత్రాత్మక విజయమన్నారు. బిసి జెఎసి పిలుపుపై పార్టీని చెందిన రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు బంద్‌లో సంపూర్ణంగా పాల్గొనాలని, అవసరమైన మద్దతును అందించాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**బిసి రిజర్వేషన్‌ల నెపాన్ని ఇతరులపై తోసేస్తున్న కాంగ్రెస్ : కెటిఆర్**

పార్లమెంట్‌లో చేయాల్సిన పనిని శాసన సభలో చేసి, నెపాన్ని ఇతరుల మీద తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. ఎన్‌డిఏ, ఇండియా కూటమి పక్షాలు అనుకుంటే చాయ్ తాగినంత సమయంలో బిసి రిజర్వేషన్‌లు వస్తాయని రెండు కూటములు అనుకుంటే బిల్లు కాస్తా చట్టంగా మారుతుందన్నారు. బిసి జెఎస్ బంద్‌కు మద్దతు ఇవ్వాలని జెఎసి చైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జెఎసి ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌తో భేటీ అయ్యారు. ఈ నెల 18న బిసి సంఘాలు తలపెట్టిన బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా పూర్తిగా సంపూర్ణంగా మద్దతు ఇస్తామని కెటిఆర్ తెలిపారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బిజెపి నేతలు బిసి రిజర్వేషన్ కోసం ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్తే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం లాగే బిసి పోరాటాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లి సాధించుకుందామని కెటిఆర్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామంటే తాము అసెంబ్లీలో మద్దతిచ్చామన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్‌లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత అని చెబుతోందన్నారు. బిసి రిజర్వేషన్‌లపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటామన్నారు.

# రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలు




బిసి బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు

సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ

ప్రజాపక్షం/హైదరాబాద్: బ్రాహ్మణ, బనియా పార్టీగా పేరొందిన దురహంకార అగ్రకుల పక్షపాతి బిజెపి ఓబిసి రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్లపై మండల్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేసారు. ఓబిసి గుర్తింపును తిరస్కరించడం, కుల ఆధారిత రిజర్వేషన్లను వ్యతిరేకించడంలో సంఘ్ పరివార్ ఆదేశాలను బిజెపి పాటిస్తోందని, అందుకే తెలంగాణాలో బిసి రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సమావేశం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో బుధవారంజరిగింది. సమావేశానికి సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఈ.టి.నరసింహ ప్రసంగిస్తూ ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల చరిత్ర ఎల్లప్పుడూ దళితులు, అణగారిన, వెనుకబడిన ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తుందని తెలిపారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీఓతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకరమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని అయన డిమాండ్ చేశారు. బిసిలకు న్యాయం పేరుతో ఈ నెల 18న బిసి జెఎసి నిర్వహించే రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపుతుందని, సిపిఐ శ్రేణులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ.టి.నరసింహ పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, కౌన్సిల్ సభ్యులు ఎం.నరసింహ, జి.చంద్ర మోహన్ గౌడ్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఈటి.నర్సింహకు అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్యవర్గం తరపున హైదరాబాద్, హిమాయత్ నగర్‌లోని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జ శ్రీనివాసులు, టి.సత్యప్రసాద్, శ్రీమాన్, యుగంధర్, చేపూరి కొండల్ తదితరులు పాల్గొన్నారు.




# దివిస్ కోసం పేద రైతుల పొట్టగొడతారా?

సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ధ్వజం

భూమికి భూమి ఇవ్వాల్సిందే

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలి

అమరావతి కంటే మిన్నగా చౌటుప్పల్ రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్



ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దివిస్ లాబొరేటరీస్ పరిశ్రమను కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ ప్రకారం భూములు కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్‌ను అశాస్త్రీయంగా రీజనల్ రింగు రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని చౌటుప్పల్ కు ఉత్తర దక్షిణ ప్రాంతంలో 28 కిలోమీటర్లు ఎందుకు కుదించారని ఆయన నిలదీశారు. ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు మరోచోట 60 కిలోమీటర్లు చౌటుప్పల్ దగ్గరికి వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఎన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట అమరావతి కంటే చౌటుప్పల్‌లో భూముల విలువ తక్కువేమీ కాదని... జాతీయ రహదారి అనుకుని ఉన్న భూములు కోల్పోయే భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్ ధర ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఫార్మా కంపెనీల కొమ్ము కోస్తూ పేద రైతుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని లేని ఎడల బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, భూ నిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కురిమిద్దె శ్రీనివాస్, బోడ సుదర్శన్, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, పెరబోయిన మహేందర్, పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, భూ నిర్వాసితులు సందగల మల్లేశం, జాల శ్రీశైలం, బోరం ప్రకాశ్‌రెడ్డి, గుండెబొయిన వేణు, మార్గం నరసింహ, సుర్కంటి శశికళ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరంయాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో దేవి రెడ్డి బంగ్లా, లింగ వారి గూడెం, పుట్టపాక ఎస్ వి ఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులను కలిసి భూములను సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి నేతృత్వంలో సిపిఐ బృందం పరిశీలించింది. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌లో భూములు కోల్పోతున్న రైతులు, ఆయా గ్రామాల ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**కొడంగల్ తరహాలో న్యాయం చేయాలి...**

కొడంగల్‌లో ఏ విధంగానైతే 50 కిలోమీటర్ల పరిధి అలైన్మెంట్ కు తీసుకున్నారో ఉత్తరభాగం దక్షిణభాగం సమాంతరంగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ సంస్థలకు పరిశ్రమలకు ఒక న్యాయం రైతులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు పల్లా వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. భూనిర్వాసిత కమిటీ నాయకులు పల్లె పుష్ప రెడ్డి, నడికుడి అంజయ్య, గాజుల అంజయ్య, వర్ధన్ నాగార్జున, భూ నిర్వాసిత రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు. అనంతరం సిపిఐ నేతలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాతృమూర్తి శంకరమ్మ దశదినకర్మలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# 18న రాష్ట్ర బంద్‌కు 135 బిసి కుల సంఘాల మద్దతు




బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకూ ఉద్యమం ఆగదు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బిసిలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బుధవారం హైదరాబాద్‌లో 135 బిసి కుల సంఘాలతో పాటు మరో 35 బిసి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అధ్యక్షత హైదరాబాద్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ నారగోని, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజకృష్ణ ప్రసంగించారు. స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం కల్పిస్తూ జారీ చేసిన జిఒపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయం అని పేర్కొన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేమన్నారు. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదని గుర్తు చేశారు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బిసిలపై అన్యాయంగా స్టే ఇచ్చారని, నోటిఫికేషన్‌తో వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారని అని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారని అన్నారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటిరోజే స్టే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించిందన్నారు. రిజర్వేషన్ల కేసులో 30 బిసి సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేయగా పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 243డి6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉందన్నారు. దీని ప్రకారం జీవో జారీ చేశారని తెలిపారు. చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారని గుర్తు చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బిసి బిల్లు పాసయిందని, న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉందని అన్నారు. మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పిందని తెలిపారు. ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసే జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పిందని, ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50శాతం సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందన్నారు. సమయం సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు ఉన్నాయని, అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తివేసారన్నారు. బిసి కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి? ఈ సంఘాల బంద్‌ను జయప్రదం చేయాలని వారందరు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు.

# మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మికి ఘననివాళి

ప్రజాపక్షం/హైదరాబాద్: మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి దివంగత పురిటిపాటి విజయలక్ష్మికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. విజయలక్ష్మి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణారెడ్డి మాతృమూర్తి పి.విజయలక్ష్మి ఈ నెల 5వ తేదీన తుదిశ్వాస విడిచారు. విజయలక్ష్మి సంస్మరణ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగింది. తొలుత భర్త పి.వీరారెడ్డి, కుమారులు ఎంఈఐఎల్ ఎండి పి.వి.కృష్ణా రెడ్డి, ఎంఈఐఎల్ సిఈఓ పి.వి.సుబ్బారెడ్డి, కుమార్తె ప్రసన్న, సోదరుడు, ఎంఈఐఎల్ చైర్మన్ పిపి రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యు లు హైటెక్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై విజయలక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ, ఎపి అసెంబ్లీ ఉప సభాపతి ఆర్.రఘురామ కృష్ణంరాజు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపిలు సిఎం రమేష్, కె.రఘువీర్ రెడ్డి, డి.కె.అరుణ, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, ఎంఎల్‌ఎలు టి.హరీష్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, సినీ నటులు కొణిదెల చిరంజీవి, దగ్గుబాటి వెంకటేష్, మాజీ ఎంపిలు కెవిపి.రామచంద్ర రావు, ఎపి జితేందర్ రెడ్డి, మధుయాష్కి గౌడ్, తెలంగాణ హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి సి.వి.ఆనంద్, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్, టిడిపి నేత జె.సి.పవన్ రెడ్డి తదితర ప్రముఖులు విజయలక్ష్మికి నివాళులు అర్పించారు.



# ఎమ్మెల్యే తల్లికి సిఎం నివాళి



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హన్మకొండ : నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. హన్మకొండలోని పిజిఆర్ గార్డెన్‌లో బుధవారం ఎమ్మెల్యే తల్లి దశదిన కర్మ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మ ణ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశశ్వినిరెడ్డి, ఎంపీలు బలరాంనాయక్, కడియం కావ్య, రఘువీరా రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

**సిఎం రాకతో పోలీసులు భారీ బందోబస్తు....**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతుండడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటుచేస్తున్నారు. హన్మకొండ కలెక్టరేట్‌లో హెలిప్యాడ్ వద్దకు సీఎం రాగానే కలెక్టర్ స్నేహ సబర్వాల్, సిపి సన్‌ప్రీత్ సింగ్‌లు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. హన్మకొండ సుబేదారి కలెక్టరేట్ నుండి ఒడ్డెపల్లి పిజెఆర్ కల్యాణ మండపం వరకు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత



త్వరలో అక్రిడిటేషన్ పాలసీ : మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: జర్నలిస్టుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్.ప్రియాంక, సిపిఆర్ఓ గుర్రం మల్సూర్‌తో కలిసి 'అక్రిడిటేషన్ విధానం'పై మంత్రి శ్రీనివాస్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కి తీసుకురావాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.


**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, డివిజన్ నెం.19, ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి, యూసఫ్‌గూడ, హైదరాబాద్.**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నెం. 26/EE/DIV-19/SLPZ/GHMC/2025-26 తేది: 14.10.2025

NIT No. 26/EE/DIV-19/SLPZ/GHMC/2025-26, పనుల సంఖ్య: (2) నెంబర్ల ఎలక్షన్ పనులు, అంచనా విలువ: రూ. 13.10 లక్షలు, ప్రారంభ తేది / డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం: 15.10.2025న మ.02.00 గం.ల నుండి 18.10.2025న మ.12.00గం.ల వరకు మాత్రమే. అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, జిహెచ్ఎంసి. శ్రీ బి.భద్రు 99899-30549. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.19, (ఎస్ఎల్‌పిజెడ్), జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 9230-PP/CL/ADVT/1/2025-26, Date: 15-10-2025



**ST.JOHN'S P.G. COLLEGE**

Chengicherla (V), Medipally(M), Medchal - Malkajgiri (Dist)

(Approved by AICTE, Affiliated to O.U) Ph : 9949490652, 9849139745

**SPOT ADMISSIONS**

- No of Vacancies / Unreported Candidates :

**MBA : 13 & MCA : 01**

- Eligible Candidates attend with originals on or before : 18-10-2025
- Candidates to Pay Tution Fee, Special Fee, Processing Fee
- Admissions are Subject to Ratification by TGICET / TGCHE
- Fee Reimbursements is not applicable

www.stjohnspgcollege.in Contact : 9849139745, 9603216358



**పురపాలక సంఘ కార్యాలయము - ఎల్లారెడ్డి, జిల్లా: కామారెడ్డి**

నెం.యం.సి E1/91/2025-26 తేదీ: 14.10.2025

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఈ క్రింద తెలిపిన అభివృద్ధి పనుల కొరకు సీల్ కొటేషన్ స్వీకరించుట.

| క్ర.సం. | పని వివరములు |
|---|---|
| 1 | Supply & fixing of Machinery/Equipments for processing solid waste |
| a | Electronic Weigh Bridge Size 4.8x2.8 m/10 Ton capacity/2 kg least Count |
| b | Garden Shredder/shredder |
| c | Dry waste sorting table |
| d | Baling Machine size-540x680x2600 mm with 25 Ton(Jack f |
| e | Air blower of 1500 cfm |
| f | Trommel (16 to 40 mm, 4 to 6 mm) |
| g | Sorting Conveyer belt |

పై చూపబడిన వస్తువుల యొక్క సీల్డ్ కొటేషన్స్ తేదీ:18.10.2025 సాయంత్రం 4-00 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయము ఎల్లారెడ్డి యందు సమర్పించగలరు మిగితా వివరాలకు కార్యాలయ పని వేళల యందు ఫోన్ నెం. 7995660845 నకు సంప్రదించగలరు.

దీని ప్రతి:- నోటీస్ బోర్డ్ పై సమాచార నిమిత్తం ఉంచనైనది.

సం/- కమిషనర్ పురపాలక సంఘం ఎల్లారెడ్డి

DIPR R.O. No. : 9217-PP/CL/ADVT/1/2025-26, Date: 15-10-2025



# జనరల్

STATE & REGIONAL NEWS

## రూ.21.21 లక్షలను విడుదల చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద స్వాధీనం చేసుకున్న రూ.21.21 లక్షలను బుధవారం అధికారులు విడుదల చేశారు. జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ కె. మంగతాయారు అధ్యక్షతన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ కమిటీ విచారణ నిర్వహించింది. మొత్తం 5 కేసులకు సంబంధించి సాక్ష్యాధారాలు పరిశీలించింది. ఎన్నికలకు సంబంధం లేని నగదు అని నిర్ధారణ చేసుకున్న తర్వాత స్వాధీనం చేసుకున్న రూ.21,21,600 నగదును సంబంధితులకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పి. వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు వసుంధర, వి. శరత్ చంద్రలు పాల్గొన్నారు.




## 42 శాతం బిసి రిజర్వేషన్లపై నేడు 'సుప్రీం'లో విచారణ

**న్యూఢిల్లీ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల జిఒను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. రిజర్వేషన్ల అమలు జిఒపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని సవాల్ చేసింది. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించనుంది. పిటిషన్ విచారణకు స్వీకరించాలో? లేదో? ఖరారు చేయనుంది.హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని వాదించనుంది. సుప్రీం కోర్టు తీర్పులకు అనుగుణంగా జనాభా గణాంకాలపై సర్వే నిర్వహించి, బిసి జనాభా 57.6 శాతం ఉన్నందున 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్‌ల పరిమితిని సవరిస్తూ చట్టం తీసుకువచ్చిన విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లనుంది.

# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం

పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




**ప్రజాపక్షం/కోదాడ :** బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితిలో అడుకుంటామని, అందుకు రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర బారీ నీటిపారుదశా, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ పట్టణ సూర్యాపేట రోడ్డులోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గల సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బనకచర్ల విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలకు తెర తీసారని, ప్రాజెక్టు విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రాజెక్టును అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్కుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ప్రతిఘటిస్తుందని తెలిపారు. కృష్ణా నది జాలలలో 70 శాతం వాటాను దక్కించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చెస్తుందని, కృష్ణా జలవివదాల ట్రిబ్యునల్‌తో పాటు, సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో నీటిపారుదలపై 80వేల కోట్లు ఖర్చుపెట్టిన వారు ఏమిసాధించలేదని ఎద్దేవ చేశారు. కాళేశ్వరంతో సాగులోకి వచ్చింది నామమాత్రపు ఆయకట్టేనని, పాలమూరు, రంగారెడ్డి, సీతారాం ప్రాజెక్టులతో ఒనగూరి ప్రయోజనం ఏమిలేదని, పెండింగ్ ప్రాజెక్టులు ప్రాధన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి, డిసిసిల ఎంపికకు అభిప్రాయ సేకరణ చేశారు.

**మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి....**

హుజూర్‌నగర్ నియోజవర్గ కేంద్రంలో ఈనెల 25న "సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ" సౌజన్యంతో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళను ఈప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బారీ నీటిపారుదలశాఖ మాత్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 150 కంపేనీలు పాల్గొను ఈమేళలో 10వ తరతగతి నుండి డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐతో పాటు వివిధ వృత్తి విద్య కోర్సులు పూర్తిచేసిన వారందరి పాల్గొని ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎ.ఐ.సి.సి పరిశీలకులు సారత్‌రైత్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, పి.సి.సి డెలిగేట్లు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిజిపిని కలిసిన రైతు కమిషన్ బృందం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కొత్తగా డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డిని రైతు కమిషన్ బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపి కార్యాలయంలో శివధర్ రెడ్డికి శాలువా కప్పి, పూల బొకే కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి అదజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్ లో వస్తున్న అసభ్యకరంగా పోస్ట్‌లపై డిజిపితో వారు చర్చించారు. వ్యక్తులను టార్గెట్ చేసి అసభ్యకరమైన పోస్ట్ లు, టైటిల్స్, థంబ్ నెల్స్ పెడ్తున్నారని దానివల్ల ఆ వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు కూడా ఇబ్బంది పడ్తున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. అత్యున్నత హోదాలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డిపై కూడా పోస్ట్‌లు పెట్టడం, కొందరితో అసభ్యకరంగా మాట్లాడింది యూట్యూబ్ లో అప్లోడ చేయడం మంచి పద్దతి కాదన్నారు. ఏ వ్యక్తిపై కూడా అసభ్యకరమైన పోస్ట్ లు పెట్టకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## గ్రూప్-1పై స్టే పొడిగింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియను నిలిపేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్ అమలును నిలిపివేస్తూ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన స్టే ఆర్డర్‌ను బుధవారం పొడిగించింది. ప్రతివాదులు తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయకపోవడంతో విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ఆన్సర్ షీట్లను మోడరేషన్ విధానంలో పునఃమూల్యాంకనం చేశాకే నియామకాలు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు, అలా చేయకపోతే తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టిజిపిఎస్‌సిని ఆదేశించింది. ఈ తీర్పును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ, అర్హత పొందిన అభ్యర్థులు వేరువేరుగా వేసిన అప్పీళ్లను బుధవారం చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. మెయిన్ కేసులోని పిటిషనర్లు రాతపూర్వక వాదనలు దాఖలు చేయకపోవడంతో విచారణను వాయిదా వేసింది. అప్పటి వరకు మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

## హైకోర్టులో పిటిషన్ దాఖలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం కొత్త కొమ్ముగూడెం గ్రామానికి చెందిన రెంక సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.ఈనెల 9 తేదీన హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎన్నికల ప్రక్రియను నిలిపివేయలేదని, కేవలం 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలు 9, 41, 42లపై మాత్రమే స్టే విధించిందని పిటిషనర్ న్యాయవాది నలిమెల వెంకటయ్య పేర్కొన్నారు. 9వ తేదీన వెలువరించిన హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని, వివిధ జడ్జిమెంట్లను ప్రస్తావిస్తూ 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ముందుకు వెళ్లాలన్నారు, అయితే, రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిగా నిలిపివేసిందన్నారు. కోర్టు ఉత్తర్వులు పదవ తేదీన వెలువడినప్పటికీ, హడావుడిగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 9వ తేదీనే ఎన్నికల ప్రక్రియను నిలిపివేసిందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యిందని, అన్ని జిల్లాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారని, నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైందని, ఆ తర్వాత ఎన్నికలను నిలిపివేయడం చెల్లదని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించడం ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైందని, వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానిక సంస్థల్లో పాలన మరుగున పడిందన్నారు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రాజకీయ పార్టీలు తమ సొంత లాభం కోసం వివిధ కారణాలతో ఎన్నికల ప్రక్రియను తీవ్ర జాప్యం చేస్తున్నాయని చెప్పారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఒకటి రెండు రోజుల్లో విచారణ చేసే అవకాశముంది.

## నారాయణ్‌పేట-కొడంగల్ ప్రాజెక్టుపై పిటిషన్ డిస్మిస్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కాంట్రాక్ట్‌ను సవాల్ చేస్తూ కాంగ్రెస్ మాజీ సభ్యుడు బక్కా జడ్సన్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పిటిషన్‌ను నెంబర్ కేటాయింపు దశలోనే డిస్మిస్ చేసింది. కాంగ్రెస్‌లో ఉండగా పిటిషన్ వేయకుండా ఆపార్టీ నుంచి బయటకు వచ్చాక పిటిషన్ వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించింది. రాజకీయ ఉద్దేశాలతో దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణ చేయమని చెప్పింది. పిటిషనర్‌కు పిటిషన్ వేసే అర్హత లేదని చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ బెంచ్ తీర్పు చెప్పింది. కాంగ్రెస్ ఎన్నికల బాండ్‌లు సమర్పించడంతో సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కాంట్రాక్ట్‌ల విలువను పెంచేశారని పిటిషన ర్ వాదన. కాంగ్రెస్ పార్టీలో ఉండగా పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని హైకోర్టు ప్రశ్నించి నెంబర్ ఇవ్వకుండానే కొట్టివేసింది.

## రూ.2950 కోట్లతో అనంతగిరిలో లగ్జరీ రిసార్ట్‌లు

2,500 మందికి ఉపాధి లభ్యం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలోని అనంతరగిరి కొండల్లో రూ.2950 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన లగ్జరీ రిసోర్ట్స్‌లు, ఐదు స్టార్ హోటల్స్ నిర్మిస్తుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టిజిటిడిసి) ఎండి వల్లూరు క్రాంతి వెల్లడించారు. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించిన పర్యాటక శాఖ మంత్రులు, అధికారుల సమావేశం జరిగింది. ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతంలో కనీసం ఒక ప్రపంచస్థాయి పర్యాటక ఆకర్షణీయ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఇచ్చిన "ఒక రాష్ట్రం ఒక ప్రపంచ శ్రేణి ఆకర్షణీయ కేంద్రం" అనే నినాదంపై ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ..ఆకర్షణీయమైన పర్యాటక స్థలాలను తీర్చిదిద్దడంలో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, పరిశ్రమ ఆసక్తిదారుల మధ్య సహకార పూర్వక కార్యచరణ ఎంతైన అవసరమని స్పష్టం చేశారు. అనంతరగిరిలో పర్యాటకుల సౌకర్యార్థ నిర్మిస్తున్న వెల్‌నెస్ సెంటర్, లగ్రీ రిసార్ట్‌లు,ఫారెస్ట్ వ్యూ విల్లాలు, లగరీ టెన్టెడ్ వసతి, 130 గదుల ఫైవ్ స్టార్ హోటల్ నిర్మిస్తున్నామని తద్వారా 2500 మందికి ఉపాధి లభిస్తుందని ఈ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి వివరించారు.

# రేపు 'హ్యామ్' రోడ్లకు టెండర్లు

మొదటి దశలో 7,449 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం

మూడు దశల్లో ప్రాజెక్ట్ నిర్మాణం

టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభం : మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైబ్రిడ్ యానుయయిటీ మోడ్ (హ్యామ్) ప్రాజెక్టుల టెండర్ నోటిఫికేషన్ ప్రక్రియ శుక్రవారం విడుదల కానుంది. ఫేజ్ Iలో 17 ప్యాకేజీల కింద, 96 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,162 రహదారులు (7,449.50 కిలో మీటర్ల పొడవుతో) నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ టెండర్లలో జాతీయ, అంతర్జాతీయ రహదారి నిర్మాణ సంస్థలు పాల్గొనాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. హ్యామ్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ గ్రామీణ రహదారులు కొత్త దశలోకి ప్రవేశిస్తాయన్నారు. ఈ విధానం ద్వారా గ్రామీణ రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, రవాణ సౌకర్యాలు విస్తృతంగా మెరుగుపడతాయని వివరించారు. హ్యామ్ ప్రాజెక్టు అమలుతో గ్రామీణ రహదారి సదుపాయాలు మరింత బలోపేతమవుతాయని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని, ఈ హ్యామ్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి కోసం చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మకమై కార్యక్రమం అని మంత్రి సీతక్క తెలిపారు.

**ఈ ప్రాజెక్ట్‌లో 40 శాతం ప్రభుత్వానిదే..**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నుండి మండల కేంద్రం, మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం, జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర కేంద్రం వరకు రహదారి కనెక్టివిటీని పెంచేందుకు హ్యామ్ పద్ధతిలో నిర్మాణం, అప్‌గ్రేడేషన్ , నిర్వహణ చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ విధానంలో ప్రాజెక్ట్ వ్యయానికి 40 శాతం ప్రభుత్వమే నిర్మాణ దశలో చెల్లిస్తుందని, మిగిలిన 60 శాతం మొత్తాన్ని కాంట్రాక్టర్లు బ్యాంకుల ద్వారా సమీకరిస్తారని, రహదారుల నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్లదే.

**మూడు దశల్లో ప్రాజెక్ట్ నిర్మాణం..**

'హ్యామ్ ప్రాజెక్టు'ను మూడు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్ I కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ స్టడీని పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎల్ఎలు, ఎంపిల ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రతిపాదిత పనులను పంచాయతీ రాజ్ ఇంజనీర్లు ఎంపిక చేశారు. కేబినెట్ ఇప్పటికే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రతిపాదనలను ఆమోదించింది. ప్రభుత్వం 17 ప్యాకేజీలుగా పిఆర్ ఇంజనీరింగ్ డిపార్టమెంటు సర్కిళ్ల వారీగా పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. మొత్తం ప్రాజెక్ట్ అంచనా వ్యయాన్ని రూ. 6,294.81 కోట్ల ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ అనుమతి కూడా మంజూరైంది. దీంతో ఫేజ్ I హ్యామ్ రోడ్ల టెండర్ల ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. 17 ప్యాకేజీలకు సంబంధించిన టెండర్ ప్రక్రియను శుక్రవారం నుంచే ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ ఇంజనీర్‌ఇన్‌చీఫ్ జోగా రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అదే రోజున పేపర్ నోటీసు ద్వారా టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# 11 ఏళ్లలో 35,000 కి.మీ రైల్వే లైన్ల నిర్మాణం

16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన

న్యూఢిల్లీలో ప్రారంభించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రైల్వే మంత్రిత్వ శాఖ సహకారంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (సి.ఐ.ఐ) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 16వ అంతర్జాతీయ రైలు పరికరాల ప్రదర్శనతో పాటు అంతర్జాతీయ రైల్వే సదస్సు(ఐ.ఆర్.సి)ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రారంభించారు. ఐ.ఆర్.ఇ.ఇ అనేది రైల్వేలు రవాణా రంగంలో ఆసియాలో అతిపెద్ద ప్రపంచంలో రెండవ అతిపెద్ద ప్రదర్శన. ఈ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమ నాయకులను , ఆవిష్కర్తలను వాటాదారులను ఒకచోట చేర్చింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైల్వేల ఆధునీకరణపై బలమైన దృష్టి సారించారని, దాని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ 11 సంవత్సరాల కాలంలో దాదాపు 35,000 కిలోమీటర్ల కొత్త ట్రాక్‌లు నిర్మించబడ్డాయని, 46,000 కిలోమీటర్ల రైల్వే లైన్లు విద్యుదీకరించబడ్డాయని ఆయన హైలైట్ చేశారు. ప్రస్తుతానికి భారతీయ రైల్వేలు 156 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, 30 అమృత్ భారత్, మరియు 4 నమో భారత్ సర్వీసులు నడుపుతుందని , ఇవి దేశవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందాయని మరియు ప్రతి సంవత్సరం 7,000 కోచ్‌లు తయారు చేయబడుతుండటంతో మన ఉత్పత్తి స్థాయిలు కూడా గణనీయంగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శన గురించి మంత్రి మాట్లాడుతూ, రైల్వే టెక్నాలజీ, తయారీతో పాటు ఆవిష్కరణలలో భారతదేశం యొక్క పురోగతిని ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప ప్రధాన వేదికగా పనిచేస్తుందని, అదే సమయంలో భాగస్వామ్యాలు, పెట్టుబడులు, అభివృద్ధికి నూతన మార్గాలను తెరుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ), గతి శక్తి విశ్వవిద్యాలయ మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎమ్.ఓ.యూ)పై సంతకం చేయడం జరిగింది. ఈ అవగాహన ఒప్పందం పరిశ్రమ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ప్రదర్శన మరియు సమావేశం మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఇందులో పరిశ్రమ చర్చలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, వ్యాపార సమావేశాలు మరియు సాంకేతిక ప్రదర్శనలు ఉంటాయి తద్వారా రైలు రవాణా భవిష్యత్తును రూపొందించడంలో భారతదేశం పాత్రను మరింత బలోపేతం చేస్తాయి. ఐఆర్ఇఇ 2025 ఆస్ట్రియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ మరియు ఇతర దేశాలతో సహా 14+ దేశాల నుండి 20,000కు పైగా పరిశ్రమ నిపుణులను మరియు 450 కంటే ఎక్కువ ప్రదర్శనకారులను ఒకచోటకు చేర్చుతోంది. భారతీయ రైల్వేలు గతంలో లేని విధంగా అతిపెద్ద పెవిలియన్‌ను ప్రదర్శిస్తోంది

## ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు 'జాగృతి జనం బాట'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'సామాజిక తెలంగాణ' ఏర్పాటులో భాగంగా క్షేత్ర స్థాయి పరిస్థితులను అధ్యయనం చేసి, ప్రజాభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ నెల 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జాగృతి ఆధ్వర్యంలో "జగృతిజనంబాట"పేరుతో యాత్ర నిర్వహించనున్నట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్ల డించారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితుల్లో నూతన రాజకీయ పార్టీని పెట్టాలా?, వద్దా ? అనే అంశాన్ని కూడా ప్రజలనే అడుగుతామన్నారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో 'జాగృతిజనం బాట' పోస్టర్‌ను బుధవారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ నిజామాబాద్ నుంచి యాత్రను ప్రారంభిస్తామని, దాదాపు నాలుగు నెలల పాటు, వారానికి నాలుగు రోజులు ప్రతి జిల్లాల్లో రెండు రోజుల పాటు అన్ని వర్గాలతో చర్చిస్తామన్నారు. ప్రజలే గురువులు అని, పెద్ద పెద్ద నాయకులను ఓడించి ఇంట్లో కూర్చొబెట్టినా, సామాన్యులను అందలమెక్కించినా ప్రజలతోనే సాధ్యమని, అందుకే తాను ప్రజల వద్దకే వెళ్లి తెలంగాణ వచ్చాక సాధించుకున్నదేమిటీ?, ఇంకా ఏం చేయాల్సి ఉందనే విషయాలను అడుగుతానని అన్నారు. కెసిఆర్ ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్నారని, అలాంటప్పుడు ఆయన ఫోటోతో తాను జనం బాట పట్టటం నైతికంగా సరైంది కాదన్నారు. కెసిఆర్ అనే చెట్టు నీడలో ఉన్నన్ని రోజులు ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ చేశానని, కానీ తాను సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే తనపై కుట్ర చేసి పార్టీ నుంచి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బండారి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఐపిఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్

36 శాతానికి పెరిగిన మహిళా ఐపిఎస్‌లు

తెలంగాణ, ఎపికి నలుగురేసి కేటాయింపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** శిక్షణ పొందిన 77వ (2024) ఐపిఎస్ బ్యాచ్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ (ఎస్‌విపిఎన్‌పిఎ)లో నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ వెల్లడించారు. ఈ దీక్షాంత్ పరేడ్‌కు ముఖ్య అతిధిగా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి పాల్గొని కవాతును సమీక్షించి ప్రసంగిస్తారని తెలిపారు. అకాడమీలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో 77వ బ్యాచ్ ఐపిఎస్ శిక్షణ ముగింపు వివరాలను అమిత్‌గార్గ్ విరించారు. మొత్తం 190 మంది యువ ఐపిఎస్‌లకు శిక్షణ ఇచ్చారు. వీరిలో భారత్‌కు చెందిన 174 మంది, నేపాల్, భూటాన్,మాల్దీవ్‌లకు చెందిన 16 మంది ఉన్నారు. 174 మందిలో 62 మంది మహిళలు ఉండడం గమనార్హం.గతంలో 29 శాతం ఉన్న మహిళా ఐపిఎస్‌ల సంఖ్య ఈ సారి 36 శాతానికి పెరిగింది.

ఈ ఐపిఎస్ బ్యాచ్‌లో గతానికంటే ఇంజనీర్ విద్యార్థులు 18 శాతం, వైద్య విద్యార్థులు నాలుగు శాతం తగ్గగా శాస్త్రవేత్తలు 21 శాతానికి పెరిగారు. ఇక తెలంగాణ నుంచి ఇద్దరు అభిజిత్ పాండ్యా, ఎస్.దీప్తి చౌహాన్, ఎపి నుంచి ఐదుగురు చిట్టిరాజు, అశ్విని మని, శ్రీనివాసులు, నాగభారత్, సుజిత్ సంపత్‌లు ఎంపిక కాగా తెలంగాణకు నలుగురు, ఎపికి నలుగురు ఐపిఎస్‌లను కేటాయించారు. 51 శాతం మందికి మునుపటి పని అనుభవం ఉంది మరియు 49% మంది ఇంజనీరింగ్, లా లేదా మెడిసిన్‌లో డిగ్రీలు కలిగి ఉన్నారు. బ్యాచ్ సగటు వయస్సు 28 సంవత్సరాలు, శిక్షణ పొందిన వారిలో గణనీయమైన భాగం ఉత్తరప్రదేశ్ (35), రాజస్థాన్ మరియు మహారాష్ట్ర (ఒక్కొక్కటి 19) నుండి వచ్చినవారని ఆయన తెలియజేశారు.

**తెలంగాణకు కేటాయించిన కేడర్ ..**


తెలంగాణ కేడర్‌కు కేటాయించిన అధికారుల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన అయాషా ఫాతిమా, మహారాష్ట్రకు చెందిన మంధారే సోహమ్ సునీల్, రాజస్థాన్‌కు చెందిన మనీషా నెహ్రా, జార్ఖండ్‌కు చెందిన రాహుల్ కాంత్ ఉన్నారు.

**ఎపికి కేటాయించిన కేడర్ ..**

ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు కేటాయించిన అధికారులలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అశ్విన్ మణి దీప్ కాకుమాను, మహారాష్ట్రకు చెందిన జాధవరావు నిరంజన్ మహేంద్ర సింహ్, ఢిల్లీకి చెందిన జయ శర్మ, హర్యానాకు చెందిన తరుణ్ ఉన్నారు.

**ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణ..**

ఆఫీసర్ ట్రైనీలు ఇండోర్ మరియు అవుట్‌డోర్ సబ్జెక్టులలో శిక్షణ పొందారు. ఇండోర్ సబ్జెక్టలలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం వంటి నవీకరించబడిన భారతీయ చట్టాలు ఉన్నాయి.దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్స్, సైబర్ నేరం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోకరెన్సీ మరియు మరిన్ని, అమిత్ గార్గ్ అన్నారు.బహిరంగ శిక్షణలో శారీరక దృఢత్వం, ఆయుధ శిక్షణ, నిరాయుధ పోరాటం, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు వ్యూహాలు ఉన్నాయని ఆయన అన్నారు. తెలంగాణ కేడర్‌కు చెందిన మంధారే సోహం సునీల్ ఈక్విటేషన్ కోసం టోంక్ కప్‌ను అందుకోగా, తమిళనాడు కేడర్‌కు చెందిన అశ్విని ఎస్ పోలీస్ సైన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ (యన్ఎఫ్ఎస్‌యయు) ట్రోఫీని అందుకుంటారు. నాగాలాండ్‌కు చెందిన వరుణ్ కె గౌడ మణిపూర్ కప్ ఫర్ లాను గెలుచుకోగా, మధ్యప్రదేశ్‌కు చెందిన మనోజ్ కుమార్ కంప్యూటర్ స్టడీస్‌కు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ట్రోఫీని అందుకోనున్నారు.అవుట్‌డోర్ సబ్జెక్టులలో, రాయల్ భూటాన్ పోలీస్ నుండి రిగ్జెన్ చోఫెల్ ప్రావీణ్యం కోసం బిఎస్ఎఫ్ ట్రోఫీతో గుర్తింపు పొందుతారు మరియు ఎజిఎంయుటి నుండి కీర్తి యాదవ్ అవుట్‌డోర్ శిక్షణలో ఉత్తమ మహిళా ప్రొబేషనర్‌గా డైరెక్టర్ ఎస్‌విపిఎన్‌పిఎ ట్రోఫీని అందుకుంటారు.నేపాల్ పోలీసులకు చెందిన సగున్ ఖడ్కా ఫేజ్1లో ఉత్తమ ఫారిన్ ఆఫీసర్ ట్రైనీకి డైరెక్టర్ ట్రోఫీని అందుకుంటారు. 77వ పాసింగ్ అవుట్ పరేడ్ కు పరేడ్ కమాండర్ గా తమిళనాడు రాష్ట్ర కేడర్‌కు చెందిన అంజిత్ ఎ నాయర్ వ్యవహరిస్తారు, ఎన్‌పిఎ ద్వారా ఇప్పటివరకు మొత్తం 6,476 మంది అధికారులకు శిక్షణ ఇవ్వబడింది ఇందులో 380 మంది విదేశీ అధికారులు శిక్షణ పొందారని అమిత్‌గార్గ్ తెలిపారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## రూ.33.97 కోట్ల విలువగల మద్యం, నగదు, డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ :** రాజకీయ పార్టీల నుండి ఓటర్లను ప్రలోభపెట్టకుండా నిరోధించే ప్రయత్నాలలో భాగంగా, ఎన్నికలు జరగనున్న బిహార్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు రూ.33.97 కోట్ల విలువైన నగదు, మాదకద్రవ్యాలు, మద్యం, ఉచిత వస్తువులను స్వాధీనం చేసుకున్నాయి. నవంబర్ 6, 11 తేదీలలో రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా, ఓట్లు నవంబర్ 14న లెక్కించబడతాయి. ఈనెల 6న ఎన్నికలు ప్రకటించినప్పటి నుండి, వివిధ దర్యాప్తు సంస్థలు మొత్తం రూ.33.97 కోట్ల విలువైన నగదు, మద్యం, మాద కద్రవ్యాలు, ఉచిత వస్తువులను స్వాధీనం చేసుకున్నాయని ఎన్నికల కమిషన్ బుధవారం తెలిపింది. అభ్యర్థులు చేసిన ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించడానికి వ్యయ పరిశీలకులను ఇప్పటికే నియమించారు. రెండు దశలకు నోటిఫికేషన్ జారీ చేసిన రోజునే వారు తమ నియోజకవర్గాలకు చేరుకున్నారు. వ్యయ పర్యవేక్షణలో నిమగ్నమైన అన్ని బృందాలను వారు కలుస్తారు.

# ఆయుధం వీడిన అభయ్

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయుధాలు అప్పగించిన మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్

నక్సలైట్ ఉద్యమం ముగింపు ప్రారంభానికి నాంది అన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్



**గడ్చిరోలి :** మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ భూపతి ఆయుధాలను వీడి జనజీవనస్రవంతిలో కలిశారు. మల్లోజులతో పాటు మరో 60 మంది ఆయన సహచరులు బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. వేణుగోపాల్ తలపై రూ.6 కోట్ల రివార్డు ఉంది. ఏడు ఎకె 47, 9 ఇన్సాస్ రైఫిల్స్ సహా మొత్తం 54 ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించారు. భూపతి అలియాస్ సోను మావోయిస్టు సంస్థలో అత్యంత ప్రభావవంతమైన వ్యూహకర్తలలో ఒకరిగా పరిగణించబడ్డాడు. మహారాష్ట్ర–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ప్లాటూన్ కార్యకలాపాలను చాలా కాలం పర్యవేక్షించాడు. మావోయిస్టుల లొంగుబాటు సందర్భంగా సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ సీనియర్ నక్సలైట్ భూపతి, మరో 60 మంది క్యాడర్ల లొంగుబాటు మహారాష్ట్రలో నక్సలైట్ ఉద్యమం ముగింపు ప్రారంభానికి నాంది అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 'రెడ్ కారిడార్' నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని ఫడ్నవీస్ అన్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి నిషిద్ధ (మావోయిస్ట్)కు వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహిస్తున్నందుకు తాను గర్విస్తున్నానన్నారు. ఇంకా కొద్దిమంది నక్సలైట్లు మిగిలి ఉన్నారని, వారు కూడా లొంగిపోవాలని లేదంటే పోలీసు చర్యను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గడ్చిరోలి దేశంలో నక్సలిజంపై పోరాటానికి నాయకత్వం వహిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. తన తలపై రూ. 6 కోట్ల రివార్డు కలిగి గడ్చిరోలిలోని అహేరి, సిరోంచాలో నక్సల్ ఉద్యమాన్ని పెంచిన భూపతి, 60 మంది ఇతర సహచరులు లొంగిపోవడం ఒక పెద్ద పరిణామం అని ఫడ్నవీస్ అన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక పెద్ద విషయమని, భూపతి లొంగిపోవడం మహారాష్ట్రలో నక్సల్ ఉద్యమం ముగింపుకు నాంది అని ఆయన పేర్కొన్నారు. నక్సలైట్లు తాము సైద్ధాంతిక యుద్ధంలో ఓడిపోయామని తెలుసుకోవాలని, జనజీవన స్రవంతిలో చేరడం, భారత రాజ్యాంగాన్ని పాటించడం ద్వారా మాత్రమే సమానత్వం, న్యాయం సాధించగలమని అర్థం చేసుకోవాలన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూడా మావోయిస్టులు తాము సైద్ధాంతిక యుద్ధంలో ఓడిపోయామని, భారత రాజ్యాంగం మాత్రమే తమకు న్యాయం చేయగలదని వారు అర్థం చేసుకున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో కూడా 100 మందికి పైగా నక్సల్స్ లొంగిపోతారని, రెడ్ కారిడార్ అని పిలవబడే నక్సలిజం అంతమవుతుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. లొంగిపోయిన వారికి గౌరవంగా పునరావాసం కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రానున్న 5 నుండి 7 సంవత్సరాలలో గడ్చిరోలి ఉక్కు కేంద్రంగా మారుతుందని, ఈ గడ్డమీద పుట్టిన లక్ష మంది బిడ్డలు జిల్లాలోనే ఉపాధి పొందుతారని చెప్పారు. నక్సలిజంపై పోరాటంలో గడ్చిరోలి పోలీసుల సాహసాన్ని ఫడ్నవీస్ ప్రశంసించారు. జిల్లాలో నక్సలిజం అంతం దగ్గర పడిందని, కానీ పోలీసు శాఖ సంతృప్తి చెంది, విశ్రాంతి తీసుకుంటుందని దీని అర్థం కాదన్నారు. రాబోయే రెండు సంవత్సరాలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యమం ముగింపు దశకు చేరుకున్నప్పుడు, మిగిలిన కొద్దిమంది చివరిసారిగా దాడి చేయడానికి ప్రయత్నిస్తారని సిఎం హెచ్చరించారు. 40 సంవత్సరాలకు పైగా గడ్చిరోలి జిల్లా మావోయిస్టు హింసను చవిచూసిందని, అభివృద్ధికి దూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

**నెల రోజులుగా మల్లోజుల చర్చలు : పోలీసులు**

గత నెలలో ఆయుధాలు వదులుకోవాలనే తన కోరికను సీనియర్ మావోయిస్టు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి తెలియజేసిన తర్వాత పోలీసులు ఆయనతో చర్చలు ప్రారంభించారని బుధవారం ఒక అధికారి తెలిపారు. భూపతితో పాటు మరో 60 మంది ఇతర కేడర్లు రెండు రోజుల క్రితం తూర్పు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో పోలీసుల ముందు లొంగిపోయారని చెప్పారు. గత నెలలో లొంగిపోవాలనే తన ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ కరపత్రాలు, ప్రెస్ నోట్స్ జారీ చేసిన తర్వాత గడ్చిరోలి పోలీసులు తమ నిఘా నెట్‌వర్క్‌ను సక్రియం చేసి, భమ్రాగఢ్ ప్రాంతంలోని వర్గాల ద్వారా చర్చలు ప్రారంభించారని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. మావోయిస్టుల కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడైన 69 ఏళ్ల భూపతి, 1980లో ఏర్పడిన పీపుల్స్ వార్ గ్రూప్ (పిడబ్ల్యుజి) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. మహారాష్ట్ర–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అధికారి తెలిపారు. దాదాపు 10 రోజుల క్రితం భూపతి ఫోడేవాడ ప్రాంతంలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి హింస మార్గాన్ని విడిచిపెట్టడం గురించి తన ఆలోచనలను పంచుకున్నారని ఆయన అన్నారు. భూపతితో సంబంధం ఉన్న ఒక వ్యక్తి అక్టోబర్ 13 తెల్లవారుజామున భమ్రాగఢ్ తాలూకాలోని హోదరి గ్రామం వెలుపల భూపతితో సహా నక్సలైట్ల బృందం లొంగిపోయే అవకాశం ఉందని గడ్చిరోలి పోలీసులకు సమాచారం అందించారని ఆ అధికారి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యాంటీనక్సల్ ఆపరేషన్స్ సందీప్ పాటిల్, గడ్చిరోలి పోలీస్ సూపరింటెండెంట్ నీలోత్పాల్, ఇతర సీనియర్ అధికారులు పరిణామాలను పర్యవేక్షించారని ఆయన చెప్పారు. ఈ వర్గాల ద్వారా లొంగిపోయే స్థలాన్ని నిర్ణయించారని, మొత్తం బృందాన్ని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నట్లు అధికారి తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లను అదే రాత్రి ఆరు వాహనాల్లో గడ్చిరోలికి తరలించారు. ఈ బృందంలో ఒక కేంద్ర కమిటీ సభ్యుడు (భూపతి), ఇద్దరు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 10 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, ఒక డిప్యూటీ కమాండర్, 16 మంది పార్టీ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, 25 మంది సభ్యులు ఉన్నారు. వారి నుండి 54 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు. వాటిలో ఏడు ఎకె47 రైఫిల్స్, ఒక ఎస్‌జి రైఫిల్, తొమ్మిది ఇన్సాస్ రైఫిల్స్, రెండు కార్బైన్లు, ఒక బిజిఎల్ లాంచర్‌తో పాటు పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయని అధికారి తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఆయుధాలు వీడిన 77 మంది నక్సలైట్లు

**కాంకేర్/సుక్మా (ఛత్తీస్‌గఢ్) :** నక్సల్ నెట్‌వర్క్‌కు పెద్ద దెబ్బగా, 42 మంది మహిళా కేడర్లు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన కనీసం ఇద్దరు సభ్యులు సహా 77 మంది మావోయిస్టులు బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, కాంకేర్ జిల్లాల్లో లొంగిపోయారని అధికారులు తెలిపారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో సీనియర్ నక్సలైట్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి, 60 మంది ఇతర కేడర్లు మంగళవారం సామూహికంగా లొంగిపోయిన తర్వాత ఈ పరిణామం జరిగింది. సుక్మా జిల్లాలో, పది మంది మహిళలు సహా 27 మంది నక్సలైట్లు తమ ఆయుధాలను విడిచిపెట్టారు. వారిలో 16 మంది నక్సలైట్లు రూ.50 లక్షల సమిష్టి బహుమతిని కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. కాంకేర్ జిల్లాలో, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఆఫ్ మావోయిస్టులకు చెందిన ఇద్దరు సభ్యులు, 32 మంది మహిళా కేడర్లతో సహా 50 మంది నక్సలైట్లు సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్) శిబిరంలో లొంగిపోయారు. కాంకేర్ గడ్చిరోలికి ఆనుకుని ఉన్న జిల్లా. మావోయిస్టుల దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డికెఎస్‌జెడ్‌సి) సభ్యులు రాజ్‌మాన్ మాండవి, రాజు సలాం నేతృత్వంలోని మావోయిస్టు కేడర్ల బృందం కాంకేర్‌లోని కోయ్లిబెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిఎస్‌ఎఫ్ 40వ బెటాలియన్‌లోని కామ్తేరా శిబిరానికి చేరుకున్నట్లు ఒక అధికారి తెలిపారు. వారు ఏడు ఎకె 47 రైఫిల్స్, రెండు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్స్, నాలుగు ఇన్‌సాస్ రైఫిల్స్, ఒక ఇన్‌సాస్ ఎల్‌ఎంజి (లైట్ మెషిన్ గన్), ఒక స్టెన్ గన్‌తో సహా 39 ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన చెప్పారు.

లొంగిపోయిన వారిలో ఐదుగురు డివిజనల్ కమిటీ సభ్యులు ప్రసాద్ తడామి, హీరాలాల్ కొమ్రా, జుగ్ను కోవాచి, నర్సింగ్ నేతమ్, నందే (రాజ్మాన్ మాండవి భార్య) ఉన్నారు. మిగతా వారిలో 21 మంది ఏరియా కమిటీ సభ్యులు, 21 మంది పార్టీ సభ్యులు ఉన్నారని ఆయన చెప్పారు. సుక్మాలో లొంగిపోయిన నక్సల్స్‌లో మావోయిస్టుల బలమైన సైనిక నిర్మాణంగా పరిగణించబడే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నంబర్ 1 సభ్యుడు ఓయం లఖ్ము (53) ఉన్నారు. అతని తలపై రూ. 10 లక్షల రివార్డు ఉందని అధికారి తెలిపారు. మరో ముగ్గురు పిఎల్‌జిఎ బెటాలియన్ నంబర్ 1లోని మిలిటరీ ప్లాటూన్ యూనిట్‌లో పార్టీ సభ్యురాలు మాద్వి భీమా (18), సునీతా అలియాస్ కవాసి సోమ్డి (24), ప్రాంతీయ మిలిటరీ కంపెనీ నంబర్ 2 సభ్యులు సోడి మాసే (22) ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డు ప్రకటించారని ఆయన చెప్పారు. అంతేకాకుండా, ఒక కేడర్‌కు రూ. 3 లక్షల రివార్డు, రెండు కేడర్‌లకు రూ. 2 లక్షల రివార్డు, తొమ్మిది కేడర్‌లకు రూ. 1 లక్ష చొప్పున బహుమతి లభించిందని ఆయన అన్నారు. గడ్చిరోలిలో మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనుతో సహా 60 మంది నక్సలైట్లు లొంగిపోవడం నక్సలైట్ భావజాలానికి నిర్ణయాత్మక దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో, మార్చి 31, 2026 నాటికి నక్సల్ రహిత భారతదేశాన్ని సాధించాలనే సంకల్పం ఖచ్చితంగా నెరవేరుతుందని తనకు పూర్తి నమ్మకం ఉందని సాయి అన్నారు.

# అట్టహాసంగా తేజస్వి యాదవ్ నామినేషన్

**పాట్నా/హాజీపూర్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ బుధవారం రఘోపూర్ అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ స్థానంలో ఆయన హ్యాట్రిక్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రఘోపూర్ నియోజకవర్గం గతంలో తన తల్లిదండ్రులను, ఇద్దరూ బిహార్ ముఖ్యమంత్రులను ఎన్నుకుంది. 35 ఏళ్ల యాదవ్, వైశాలి జిల్లా ప్రధాన కార్యాలయం అయిన హాజీపూర్‌లోని కలెక్టరేట్‌లో ఆర్‌జెడి అధ్యక్షుడు, తండ్రి లాలూ ప్రసాద్, తల్లి రబ్రీ దేవి సమక్షంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పాటలీపుత్ర ఎంపి, పెద్ద సోదరి, రాజ్యసభ సభ్యుడు మిసా భారతి వంటి అనేక మంది సన్నిహితులు, కుటుంబ సభ్యులు కూడా మాజీ డిప్యూటీ సిఎంతో పాటు ఉన్నారు. నామినేషన్ వేయడానికి ఆర్‌జెడి నాయకులు పాట్నాలోని పార్టీ అధినేత ఇంటి నుండి హాజీపూర్ సబ్ డివిజన్ కార్యాలయం వరకు 40 కిలోమీటర్ల ప్రయాణానానికి కొన్ని గంటలు పట్టింది. 20 సంవత్సరాల తర్వాత పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశిస్తున్న మద్దతుదారులు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా నిలబడి ర్యాలీగా బయలుదేరారు. యాదవ్ తన తల్లిదండ్రులు, సోదరీమణులతో కలిసి ప్రయాణిస్తున్న కారును పూల అలంకరించారు. మద్దతుదారులు మార్గమధ్యలో పూల వర్షం కురిపించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. యాదవ్ కారు దిగి నామినేషన్ పత్రాలు దాఖలు చేయాల్సిన కార్యాలయం వైపు కొన్ని అడుగులు నడిచినప్పుడు కలెక్టరేట్ వద్ద భద్రతా సిబ్బందికి చాలా కష్ట పడాల్సి వచ్చింది. ఆయనతో పాటు వీల్‌చైర్ తీసుకున్న ప్రసాద్, ఇతరులు కూడా ఉన్నారు.

**ఇంటింటికీ ఒక ప్రభుత్వ ఉద్యోగం**

నామినేషన్ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ, రఘోపూర్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి రెండుసార్లు గెలిపించారని, మూడోసారి కూడా ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు.

ఢిల్లీ–ఎన్‌సిఆర్‌లో కఠినమైన షరతులతో...

# గ్రీన్ క్రాకర్ల విక్రయాలు, వినియోగానికి 'సుప్రీం' ఓకే

18నుండి 20వరకు అమ్మకాలకు అనుమతించిన ప్రధానన్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ బెంచ్

ఉదయం 6నుండి 7గంటల వరకు, రాత్రి 8 నుండి 10గంటల సమయం వరకు మాత్రమే పటాకులు కాల్చాలనే షరతు

**న్యూఢిల్లీ :** ఢిల్లీఎన్‌సిఆర్ పరిధి ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా గ్రీన్‌క్రాకర్లు పేల్చడానికి సుప్రీం కోర్టు 'గ్రీన్' సిగ్నల్ ఇవ్వడం పెద్ద ఊరటనిచ్చింది. దీపావళి పండుగ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ సహా దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో పర్యావరణహిత గ్రీన్ క్రాకర్స్ అమ్మడానికి, పేల్చడానికి బుధవారం సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. దీనికి కొన్ని కఠినమైన షరతులు విధించింది. పర్యావరణ, ఆరోగ్య సమస్యలతో సంప్రదాయాలను సమతుల్యం చేసేలక్ష్యంతో ఈ షరతులు ఉన్నాయి. దీపావళికి ముందు రోజు, పండుగ నాడు గ్రీన్ క్రాకర్ల వాడకం నిర్దిష్ట గంటలకే పరిమితం చేయబడుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీపావళి జరుపుకునే అక్టోబర్ 18 నుండి గ్రీన్ 20వ తేదీ వరకు గ్రీన్ క్రాకర్ల అమ్మకానికి అనుమతి ఉంటుంది. ఈ సడలింపు 'పరీక్షా ప్రాతిపదికన మాత్రమే' అని, పేర్కొన్న కాలానికి మాత్రమే ఉంటుందని కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్ట ం చేసింది. ఢిల్లీ ప్రభుత్వం విధించిన పూర్తి నిషేధాన్ని సడలించాలని కోరుతూ కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఉమ్మడి అభ్యర్థనను, గ్రీన్ క్రాకర్ల తయారీదారుల విజ్ఞప్తిని ప్రధానన్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ , జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ధర్మాసనం అనుమతించింది. 'తీవ్రమైన ప్రమాదాలకు దారితీసే తీవ్రమైన పర్యావరణ కాలుష్యం, బాణసంచా కాల్చే వ్యక్తులకు, వారి కార్మికులకు అందుబాటులో ఉన్న జీవించే హక్కు, వృత్తిని కొనసాగించే హక్కుకు విరుద్ధంగా ఉంది. పటాకులు పేల్చడం పండుగ స్ఫూర్తిని వ్యక్తపరుస్తుంది. అంతేకాకుండా మతపరమైన ఇతర శుభకార్యక్రమాలలో ఇది మానసిక స్థితిని పెంచుతుంది. భారతదేశ సాంస్కృతిక కార్యక్రమాలలో ఇది పొందుపరచబడింది' అని ధర్మాసనం పేర్కొంది. 'సంప్రదాయాలు, సాంస్కృతిక లేదా మతపరమైన నిబంధనల ఆధారంగా అనియంత్రిత వినియోగం ద్వారా ఆరోగ్యానికి స్వల్పకాలిక హాని కలిగించే పరిస్థితికి ఇది దారితీయదు. పర్యావరణ ఆరోగ్యం విషయానికి వస్తే వాణిజ్యపరమైన అంశాలు, పండుగ స్ఫూర్తిని వెనక్కి తీసుకోవాలని ఈ కోర్టు తరచుగా చెప్పినట్లుగా మేం పునరుద్ఘాటించకుండా ఉండలేం' అని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ తన 21 పేజీల ఆర్డర్‌లో చెప్పారు. తాత్కాలికగా చర్యగా ఆదేశాలు జారీ చేస్తూ, 2018లో అర్జున్ గోపాల్ కేసులో గ్రీన్ క్రాకర్స్ అనే భావన ఆవిర్భవించిన తర్వాత అనుసరించిన విధానానే ధర్మాసనం అనుసరిస్తుంది అన్నారు. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌ఇఇఆర్‌ఐ) వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన గ్రీన్‌క్రాకర్ల అమ్మకానికి అక్టోబర్ 18నుంచి అనుమతి ఉంది. అక్టోబర్ 20 వరకు మాత్రమే కొనసాగుతుంది' అని ధర్మాసనం పేర్కొంది. జిల్లా యంత్రాంగం, పోలీసులు రెండు రోజులలో అంటే దీపావళికి ముందు రోజు ఉదయం 6నుండి 700గంటల వరకు , రాత్రి 800గంటల నుండి 10గంటల వరకు మాత్రమే పటాకులు కాల్చాలని నిర్ధారించుకోవాలని ధర్మాసనం తెలిపింది. 'దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లోని నిర్ణీత ప్రదేశాల నుండి మాత్రమే గ్రీన్‌క్రాకర్ల అమ్మకాలకు అనుమతి ఉంటుంది. ఆప్రదేశాలను జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి, గుర్తించి, విస్తృత ప్రచారం చేపట్టాలి' అని బెంచ్ తెలిపింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు నామినేట్ చేసిన అధికారులతో సహా, పోలీసు అధికారులు, డిస్ట్రిబ్యూషన్‌తో సంప్రదించి, అమ్మకాల కోసం నియమించబడిన ప్రదేశాలపై నిఘా ఉంచడానికి పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అనుమతించబడిన ఉత్పత్తులు మాత్రమే విక్రయించబడతాయని, అవి కూడా కోడ్‌లను కలిగి ఉన్నాయని, పెట్రోలింగ్ బృందాలు క్రమం తప్పకుండా నిఘా నిర్వహిస్తాయని బెంచ్ తెలిపింది. వారు విశ్లేషణ ప్రయోజనం కోసం యాదృచ్ఛిక నమూనాలను కూడా తీసుకోవాలని సూచించింది. నిషేధిత ఉత్పత్తి తయారీ లేదా అమ్మకంలో పాల్గొన్నవారికి జరిమానా విధించడమే కాకుండా ఎన్‌ఇఇఆర్‌ఐ నుండి వారి లైసెన్స్ / రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయబడుతుందని వెల్లడించింది. లైసెన్స్ పొందిన వ్యాపారుల ద్వారా మాత్రమే క్రాకర్లను విక్రయించవచ్చని, ఎన్‌ఇఇఆర్‌ఐ, పిఇఎస్‌ఒతో నమోదుచేసుకున్న వారి ద్వారానే వాటిని తయారు చేయాలని అత్యున్నత న్యాయస్థానం చెప్పింది.

స్వాధీనం చేసుకున్న క్రాకర్లు, రిజిస్టర్డు మ్యానుఫాక్చరర్లు తయారు చేయనివి జప్తుచేయబడతాయని, బయటి నుండి ఎన్‌సిఆర్ ప్రాంతంలోకి బాణసంచా అనుమతించబడదని పేర్కొంది. బేరియం కలిగిన బాణసంచా, ఎన్‌ఇఇఆర్‌ఐ ఆమోదించని వాటిని గ్రీన్‌క్రాకర్లుగా ఉపయోగించడానికి అనుమతిలేదని, వ్యక్తులు / వ్యాపారుల వద్ద ఉన్నట్లు తేలితే వాటిని జప్తు చేస్తారని, లారిస్ (ఫైర్ క్రాకర్స్ సిరీస్) తయారీ లేదా అమ్మకం ఉండకూడదు అని ధర్మాసనం స్పష్టం చేసింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఎస్‌పిబిలతో సంప్రదించి అక్టోబర్ 14నుండి 25వరకు గాలి నాణ్యత సూచిక (ఎక్యూఐ)ను పర్యవేక్షిస్తాయని, ప్రతీరోజూ ఎక్యూఐని పేర్కొంటూ ఒక నివేదిక దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.



# 57 మందితో జెడియు తొలి జాబితా

**పాట్నా :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు) బుధవారం 57 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. అందులో విజయ్ కుమార్ చౌదరి, శర్వన్ కుమార్, మదన్ సాహ్ని, మంత్రులు రత్నేష్ సదా, మహేశ్వర్ హజారీ వంటి పలువురు మంత్రులు ఉన్నారు. సంవత్సరం క్రితం ఆర్‌జెడిని వీడి జెడి(యు)కి తిరిగి వచ్చిన శ్యామ్ రాజక్, మంగళవారం మోకామా అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంత్ కుమార్ సింగ్ వంటి వారు కూడా ఈ జాబితాలో ఉన్నారు. జెడి(యు) రాష్ట్ర యూనిట్ అధ్యక్షుడు ఉమేష్ కుష్వాహ కూడా మహ్నార్ స్థానం నుండి పోటీలో ఉన్నారు. కుష్వాహ మంగళవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తొలి జాబితా ప్రకారం... మదన్ సాహ్ని బదౌర్‌పూర్ అసెంబ్లీ స్థానం నుండి, రత్నేష్ సదా సోన్‌బార్సా నుండి, మహేశ్వర్ హజారీ సరైరంజన్ నుండి, విజయ్ కుమార్ చౌదరి నలంద నుండి పోటీ చేయనున్నారు.

**ఎన్‌డిఎలో పరిస్థితి బాగా లేదు : ఉపేంద్ర కుష్వా**

ఎన్‌డిఎలో పరిస్థితులు బాగాలేవని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) చీఫ్, రాజ్యసభ ఎంపి ఉపేంద్ర కుష్వా సీట్ల పంపకాల ఏర్పాటుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ బిజెపి నాయకులను కలవడానికి బుధవారం ఢిల్లీకి బయలుదేరిన కుష్వాహ, విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, అంతా బాగానే ఉంటుందన్న ఆశ, నమ్మకంతో తాము ఢిల్లీకి వెళ్తున్నామన్నారు. పార్టీ అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం కుష్వా తన పార్టీకి కేటాయించిన ఆరు సీట్లతో సంతోషంగా లేరు. మహువా స్థానాన్ని మరొక ఎన్‌డిఎ సభ్యుడైన కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)కి కేటాయించడం పట్ల కూడా ఆయన అసంతృప్తితో ఉన్నారు. పాట్నాలోని సీనియర్ బిజెపి నాయకులు కుష్వాను ఒప్పించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్, ఇతర రాష్ట్ర బిజెపి నాయకులు మంగళవారం సాయంత్రం ఇక్కడ కుష్వాను కలిశారు. రాత్రి పొద్దుపోయే వరకు సమావేశం కొనసాగింది, ఆ తర్వాత కుష్వా విలేకరులతో మాట్లాడుతూ ఈసారి ఎన్‌డిఎ పరిస్థితులు ఏమీ బాగా లేవన్నారు. కూటమి భాగస్వాముల మధ్య సీట్ల కేటాయింపు సామరస్యంగా పరిష్కరించబడిందని, చర్చలు చివరి దశలో ఉన్నాయని ఎన్‌డిఎ నాయకులు పేర్కొన్న కొద్దిసేపటికే చిన్న మిత్రపక్షాలలో అసంతృప్తి బయటపడింది.

# 'మహా'లో ఓటర్ల జాబితాలు లోపభూయిష్టం

స్థానిక సంస్థల ఎన్నికలలో వీటిని ఉపయోగించొద్దు

ప్రతిపక్షనేతల డిమాండ్,

**ముంబయి :** మహారాష్ట్రలోని ఓటర్ల జాబితాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, రాజకీయ నేతల ప్రలోభాలకు గురయ్యాయని ప్రతిపక్ష నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వీటిని ఉపయోగించ వద్దని ఎన్‌సిపి (ఎస్‌పి) నేత జయంత్ పాటిల్, కాంగ్రెస్‌కు చెందిన బాలాసాహెబ్ థోరట్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్‌ఇసి) దినేష్ వాగ్మారే, ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) చోకలింగంలను ప్రతిపక్ష నాయకుల బృందం బుధవారం వరుసగా రెండవ రోజు కలిసి ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేసింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) అధినేత రాజ్ థాక్రే కూడా ప్రెస్ మీట్‌లో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు మరో రెండు నెలల్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో జరిగే అవకాశం ఉంది. కాగా, ఇపిఐసి (ఓటర్ల ఫోటో గుర్తింపు కార్డులు), రాజకీయ పార్టీలతో పంచుకున్న ఓటర్ల జాబితాలలో అసంపూర్ణమైన, తప్పుదారి పట్టించే చిరునామాలు సరైన ప్రక్రియ తీవ్రమైన ఉల్లంఘనను సూచిస్తాయని పాటిల్ అన్నారు. ఓటర్ల జాబితాలు రాజకీయ నేతలతో రాజీ పడినట్లుగా కనిపిస్తున్నాయని, చిరునామాలు తప్పుగా ఉన్నాయని, కొంత మంది ఆ చిరునామాల్లో నివసించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తాము సిఇఒ, ఎస్‌ఇసికి నిర్దిష్ట ఉదాహరణలను చూపించామని చెప్పారు. థానే జిల్లా ముర్బాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని బూత్ నంబర్ 8 వద్ద 400 మంది ఓటర్ల చిరునామాకు బదులుగా డాష్ ఉంచారని ఆయన చెప్పారు. అమరావతి బద్నేరా సెగ్మెంట్‌లోని బూత్ నంబర్ 218లో 450 మంది ఓటర్ల ఇంటి చిరునామాకు ముందు ఒక సంఖ్యా సున్నా రాయబడిందన్నారు. కాంప్టీ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎటువంటి నివాస చిరునామా లేకుండా 867 ఓటరు ఐడిలు జారీ చేశారని పాటిల్ పేర్కొన్నారు. ఇపిఐసి నంబర్లు ప్రత్యేకంగా ఉండాలనే భావించినప్పటికీ ఓటర్ల జాబితాలలో ఒకే వ్యక్తి పేరు అనేకసార్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. నల్లసోపారాలో ఆరు వేర్వేరు ఇపిఐసి నంబర్లతో సుషమా గుప్తా అనే పేరు కనిపించింది. ఆగస్టు 12న మీడియాలో ఈ విషయం బయటపడిన తర్వాత, అదే రోజు సాయంత్రం 6 గంటల నాటికి ఆరు ఎంట్రీలను తొలగించారు. ఈ తొలగింపును ఎవరు ఆదేశించారు? ఫిర్యాదును ఎవరు దాఖలు చేశారు? ఏ అధికారి భౌతికంగా ధృవీకరణ నిర్వహించి, అన్ని ఫోటోలు ఒకే మహిళకు చెందినవని నిర్ధారించారు? అధికారులు ఎటువంటి సమాధానాలు ఇవ్వలేదు అని ఆయన చెప్పారు. ఒక ప్రైవేటు సంస్థ ఎన్నికల డేటాబేస్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకుడు పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థలో వేరే ఎవరో పేర్లను చొప్పించారని, అవి బహిర్గతం అయినప్పుడు, గుట్టుచప్పుడు కాకుండా వాటిని తొలగించారని మండిపడ్డారు.

## బిజెపి రెండో జాబితా..

సింగర్ మైథిలీ ఠాకూర్

పాట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల రెండవ జాబితాను భారతీయ జనతా పార్టీ బుధవారంనాడు విడుదల చేసింది. 12 మంది అభ్యర్థులు, వారు పోటీ చేసే నియోజకవర్గాలను తాజాగా ప్రకటించింది. ఈసారి టిక్కెట్ దక్కిన వారిలో ఫోక్ సింగర్ మైథిలీ ఠాకూర్, మాజీ ఐపిఎస్ అధికారి ఆనంద్ మిశ్రా తదితరులు ఉన్నారు. అలీనగర్ నియోజకవర్గం నుంచి మైథిలీ ఠాకూర్ పోటీ చేయనుండగా, బక్సర్ నుంచి ఆనంద్ మిశ్రా పోటీ చేస్తారు. బిహార్‌లోని మధుబని జిల్లా బేనిపట్టికి చెందిన మైథిలీ ఠాకూర్ ఇటీవల బిజెపిలో చేరారు. కాగా, మైథిలీ ఠాకూర్‌తో పాటు మరో మహిళా అభ్యర్థి ఛోటీ కుమారికి ఛాప్రా సీటును బిజెపి కేటాయించింది. బిజెపి మొత్తం 101 స్థానాలకు గాను ఇంతవరకూ 83 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. సోమవారంనాడు తొలి జాబితాలో 71 మంది అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చింది.

# విజయ్ ఆలస్యంగా రావడంవల్లే

తొక్కిసలాటపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటన



**చెన్నై :** తమిళనాడు కరూర్‌లో టివికె చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ప్రచార ర్యాలీలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 60 మంది గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై తమిళనాడు అసెంబ్లీలో బుధవారం చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా టివికె పార్టీ, విజయ్‌పై తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. విజయ్ ఆలస్యంగా రావడమే ఈ ఘటనకు కారణమని వ్యాఖ్యానించారు. కరూర్ తొక్కిసలాట ఘటనకు విజయ్, టివికెనే బాధ్యులని పేర్కొన్నారు. 'టివికె చేసిన షెడ్యూల్ తప్పిదాలే కరూర్ తొక్కిసలాటకు కారణం. విజయ్ మధ్యాహ్నం నాటికి వేదిక వద్దకు చేరుకుంటారని పార్టీ పేర్కొంది. కానీ ఆయన ఏడుగంటలు ఆలస్యంగా వచ్చారు. అప్పటికే అక్కడ జనం పెద్ద ఎత్తున గుమిగూడారు. దీంతో ఆయన ప్రచార వాహనం కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఈ క్రమంలో అక్కడ గందరగోళం నెలకొంది. ఊపిరాడక తొక్కిసలాట చోటు చేసుకుంది. విజయ్ ఆలస్యమే తొక్కిసలాటకు ముఖ్య కారణం. ర్యాలీకి వచ్చిన ప్రజలకు తాగునీరు వంటి కనీస సౌకర్యాలను కల్పించడంలో టివికె పార్టీ విఫలమైంది' అని సిఎం ఆరోపించారు. తొక్కిసలాట అనంతరం క్షతగాత్రులకు సాయం చేసేందుకు ప్రయత్నించిన అంబులెన్స్‌లపై టివికె కార్యకర్తలు దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ దాడిలో అత్యవసర సేవల సిబ్బంది కూడా గాయపడినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సిఎం స్టాలిన్ అసెంబ్లీలో వివరించారు.

ప్రజాపక్షం
గురువారం, 16 అక్టోబరు

# ముంచుకొస్తున్న కాలుష్య ఉప్పెన!

దీపావళి వస్తున్నది. మళ్లీ వాయు కాలుష్య సమస్య తెరపైకి తెస్తున్నది. పర్యావరణ సమస్యకు కూడా మతం ముసుగువేసే ప్రయత్నం మరోసారి మొదలైంది. జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో మంగళవారం సాయంత్రానికి వాయు నాణ్యత సూచీ (ఎక్యూఐ) 210 దాటింది. ప్రమాదాన్ని సూచిస్తున్నది. కాలుష్య సమస్య ఉప్పెనగా మారి, విరుచుకుపడనుంది. శ్వాస తీసుకోవడం కష్టతరమవుతుంది. సమస్యలు పాతవే. పరిష్కరించడంలోనే ప్రభుత్వ వైఫల్యాలు. రాజధానిలో పొగ, ఇతర కాలుష్య కారకాల స్థాయిని పెంచడానికి కారణమవుతున్న వ్యవసాయ వ్యర్థాలు దగ్ధమవుతునే ఉన్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం అమలు కాని పరిస్థితి. వాహనాల నుంచి కర్మాగారాల వరకూ... వ్యవసాయ వ్యర్థాల దగ్ధం నుంచి గ్రీన్ హౌస్ ఉద్ఘారాల వరకూ అడుగడుగునా వైఫల్యాలే. శీతాకాలం ప్రారంభ దశలోనే ఉత్తరాది రాష్ట్రాల్లోని రైతులు తమ తదుపరి సీజన్‌లో విత్తనాలు నాటడానికి వరి దుబ్బులను తగలబెడతారు. దీనివల్ల కాలుష్య స్థాయి పెరుగుతుంది. దీపావళి బాణాసంచా సృష్టించే కాలుష్యాన్ని మరింత తీవ్ర స్థాయికి చేరుస్తుంది. బాణాసంచా వాడకాన్ని నియంత్రించాలనడం మత విశ్వాసాలను దెబ్బతీయడమే అంటూ వితండ వాదనలు. మొండి వైఖరులు. కాలుష్యాన్ని పెంచుతున్నది ఎవరు? వాహన యజమానులా? రైతులా? వాతావరణ పరిస్థితులా? పండుగ సంబరాలా? దోషి ఎవరు అనే దానిపై ఎడతెగని చర్చలు. పరస్పర ఆరోపణలు. అంతులేని రాజకీయ వివాదాలు. ఫలితం మాత్రం శూన్యం. సమస్య ఏటేటా పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. శీతాకాలంలో కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం సఫలమైన సందర్భాలు దాదాపు శూన్యం. ప్రతి సంవత్సరం పండుగ సీజన్‌లో శ్వాసకోశ రుగ్మతల కేసులు పెరుగుతునే ఉన్నాయి. డ్రై క్లీనింగ్ ద్రావణాలు, పెట్రోల్..డీజిల్ ఇంధనాలు, పెయింట్లు, పాలిష్‌లు వంటి సామాగ్రి మిగిల్చే వాయు కాలుష్యం అంతాఇంతా కాదు. వీటికి తోడు, దీపావళి తర్వాత ఢిల్లీలో పొగమంచు కమ్ముకుంటుంది. అనేక మెట్రోలలో గాలి నాణ్యత తగ్గుతుంది. ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఆస్తమా, న్యుమోనియా, దీర్ఘకాలిక కొవిడ్ వంటి సమస్యలు పెరుగుతాయి. ఇది నిత్యం చూస్తున్న సత్యమే... ప్రతిసారీ అధికారుల హడావుడే... సుదీర్ఘ చర్చలే. దీపావళి సంబరాలపై పరిమితులు విధించడం, ఆ వెంటనే మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఓ వర్గం విమర్శలు గుప్పించడం.. ఇంతకు మించి ప్రజలకు జరుగుతున్న మంచి లేనేలేదు. కాలుష్య సమస్యను నియంత్రించే విధానాలపై స్పష్టత శూన్యం. దీర్ఘకాలిక ప్రణాళికలు మృగ్యం. కాలుష్యకారకాలను గుర్తించినా... సుప్రీం కోర్టు నేరుగా ఆదేశాలు జారీ చేసినా, ప్రభుత్వాల స్పందన అంతంత మాత్రం. గత రెండు సంవత్సరాల్లో కాలుష్య సూచీ అత్యధిక స్థాయిని మించి నమోదు అవుతున్నా, నియంత్రణ దిశగా అడుగు ముందుకు పడడం లేదు. భారతదేశ రాజధాని ఢిల్లీ అధికార కేంద్రం మాత్రమేకాదు, ఆర్థిక, సాంస్కృతిక, జనజీవన దృక్కోణంలో భారతదేశ హృదయం కూడా. కానీ, నేడు పొగతో నిండిన కాలుష్య సాగరం. ఈ దుస్థితి హఠాత్తుగా ఊడిపడిన ఉపద్రవం కాదు. ఇది సంవత్సరాల తరబడి కొనసాగిన నిర్లక్ష్యం... అస్తవ్యస్తమైన పరిశ్రమల వ్యవస్థ... దీపావళి వంటి పండుగలు వంటి ఎన్నో అంశాల పెను ప్రభావం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ప్రణాళికలు, కార్యాచరణ విధానాలు అమలుకావడం లేదు. హామీలు నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. ప్రతి శ్వాసలోనూ విషపూరిత కణాలు ప్రజల శరీరంలో చేరుతున్నాయి. పొంగమంచు నిరోధక వ్యవస్థల ఏర్పాటును నిర్లక్ష్యం చేసిన ఫలితం కాలుష్య రూపంలో కబళిస్తున్నది. కృత్రిమ వర్షాన్ని కురిపిస్తామని ఢిల్లీలో ఇటీవల అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్నికల హామీ ఇచ్చింది. అమలు చేయడం లేదు. కాలుష్య సంక్షోభానికి వినూత్న పరిష్కారాలు కనుగొంటే 50 లక్షల రూపాయల బహుమతిని ప్రకటించడంతో బాధ్యత తీరినట్టు వ్యవహరిస్తున్నది. కంటితుడుపు ప్రకటనలు... నామమాత్రపు చర్యలతో పరిస్థితి చక్కబడదు. ఉదాసీన వైఖరికి భారీ మూల్యం తప్పదు. దీపావళికి ముందుగానే కాలుష్య సూచీలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న తరుణంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాఢ నిద్ర నుంచి మేల్కొనాలి. పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలి. మత విశ్వాసాలకు అతీతంగా సమస్యను అధ్యయనం చేయాలి. విశ్లేషించాలి. పరిష్కారాలతో సిద్ధం కావాలి. కాలుష్యంపై జరిగే మహాయుద్ధంలో విజయానికి అన్ని రకాల మార్గాలను అనుసరించాలి. ప్రజల ఆరోగ్యంతో... జీవితాలతో ఆడుకోవడం ప్రభుత్వాలకు ఎంతమాత్రం తగదు.

# భారతదేశం అరుదైన మూలకాల గని

సృష్టి గుప్తా, రోషన్ సోని

అరుదైన భూ మూలకాలపై (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఆధారపడటం గురించి ప్రపంచం 2010లో మేల్కొంది. ప్రాదేశిక వివాదం సమయంలో జపాన్‌కు చైనా ఎగుమతులను నిలిపివేసిందని ఆరోపణలు ఈ భౌగోళిక రాజకీయ సంక్షోభానికి కారణం. ఆ సమయంలో బీజింగ్ ప్రపంచ డిమాండ్‌లో 97 శాతం సరఫరా చేస్తుండేది. అణుయుగం నుండి డిజిటల్ విప్లవం వరకు, కలర్ టెలివిజన్‌లు, పెట్రోలియం శుద్ధి నుండి నేటి ఉపగ్రహాలు, ఎలక్ట్రిక్ వాహనాల వరకు ఆధునిక ప్రపంచం ఆధారపడేలా ఆర్‌ఇఇలు చేస్తున్నాయి.

2021 నాటికి దాదాపు 5.3 బిలియన్ల అమెరికా డాలర్‌ల విలువైన ప్రపంచ అరుదైన భూ మూలకాల మార్కెట్ 2026 నాటికి 10 బిలియన్ల అమెరికన్ డాలర్‌లకు చేరుకుంటుందని అంచనా.

**మారుతున్న గుత్తాధిపత్యం**

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా, యుఎస్‌ఎస్‌ఆర్‌లు భారతదేశం, బ్రెజిల్, ఆఫ్రికాలోని వలసప్రాంతాల నుండి సరఫరాలపై ఆధారపడ్డాయి. 1960ల నాటికి, అణుశక్తి, ఎలక్ట్రానిక్స్‌కు కీలకమైన ఖనిజాలను సరఫరా చేసేయడంలో కాలిఫోర్నియాలోని మౌంటైన్ పాస్ గని అమెరికాకు ఆధిపత్యం దక్కేలా చేసింది.

1990ల నాటికి సమతుల్యత తూర్పు వైపుకు మళ్ళింది. వనరుల సమృద్ధి, సబ్సిడీలు, సాంకేతిక పురోగతి (జు గువాంగ్జియన్ క్యాస్కేడ్ సిద్ధాంతం), పర్యావరణ వ్యయాల భరింపుపై నిర్మించిన పారిశ్రామిక వ్యూహంతో చైనా ఆధిపత్యాన్ని సాధించింది. ఇన్నర్ మంగోలియాలోని బయాన్ ఓబో వంటి గనులు ప్రపంచ సరఫరాకు పర్యాయపదంగా మారాయి. 2010 నాటి ఎగుమతి సంక్షోభం ఆర్‌ఇఇలు కేవలం వస్తువులు కాదని, అవి శక్తి సాధనాలు అని నిరూపించింది.

**ప్రపంచ ఆర్‌ఇఇ ఉత్పత్తి అవలోకనం**

ఆర్‌ఇఇ ఉత్పత్తి సరఫరాలో చైనా ప్రపంచ ఉత్పత్తిలో 69 శాతంతో ఆధిపత్యం చెలాయిస్తోంది. ఆ దేశం ప్రపంచంలోని మొత్తం నిల్వలలో 49 శాతం కలిగి ఉంది. కేవలం 1.6 శాతం నిల్వలతో ఉన్న యునైటెడ్ స్టేట్స్ దాదాపు 12శాతం వాటాను అందిస్తుంది. ఐదవ అతిపెద్ద ప్రపంచ నిల్వలలో 8శాతం కలిగి ఉన్న భారతదేశం, ఒక్క శాతం కంటే తక్కువ ఉత్పత్తి చేస్తుంది. ఇది దాని వినియోగంలో లేని సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది.

భారతదేశ నిల్వలు తూర్పు, దక్షిణ తీరప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మహారాష్ట్ర, గుజరాత్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఈ మోనజైట్ నిక్షేపాలు భారతదేశ శుద్ధ ఇంధనం(క్లీన్ ఎనర్జీ), రక్షణ పరిశ్రమలకు లంగరు వేయగలవు.

2000, 2020 మధ్య చైనా తన ఉత్పత్తిని 70,000 నుండి 140,000 టన్నులకు రెట్టింపు చేసింది. ఇది క్రమంగా 3.5 శాతం వృద్ధి చెందింది. అమెరికా ఉత్పత్తిని 5,000 నుండి 38,000 టన్నులకు పెంచింది. ఇది సంవత్సరానికి 10.67 శాతం పెరుగుదల. ఉత్పత్తి ప్రతి ఏడు సంవత్సరాలకు రెట్టింపు అవుతుంది. భారతదేశం 2,700 నుండి 3,000 టన్నులకు పెరిగింది. ఇక్కడ వార్షిక వృద్ధి రేటు 0.5 శాతం. కాబట్టి, చైనా వాటా కుంచించుకుపోతుండగా, అమెరికా తిరిగి పట్టును సాధిస్తుంది. భారతదేశం 'స్లీపింగ్ జెయింట్ (నిద్రిస్తున్న బాహుబలి)'గా మిగిలిపోయింది.

**చైనా ప్రారంభం, దాని వ్యయాలు**

నేటి చైనా నాయకత్వం పర్యావరణానికి భారీ నష్టాన్ని కలిగిస్తోంది. జియాంగ్జీ, ఇన్నర్ మంగోలియాలో క్రమబద్ధీకరించని మైనింగ్ కారణంగా కలుషితమైన నీరు, విషపూరితమైన నేల, బంజరు వ్యవసాయ భూములు మిగిలిపోయాయి. ప్రకృతి రమణీయ దృశ్యాలు పునరుద్ధరణకు 50–100 సంవత్సరాలు పట్టవచ్చు. బయాన్ ఓబో సమీపంలోని అపఖ్యాతి పాలైన విషపూరిత సరస్సు అదుపులేని వృద్ధి, వినాశకరమైన పర్యావరణ మూల్యాన్ని గుర్తు చేస్తుంది. ప్రభావిత ప్రాంతాలలో మానవ నష్టం తీవ్రంగా ఉంది. అక్కడ క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, రేడియోధార్మిక వ్యర్థాలు, రసాయనాలకు గురికావడంతో ముడిపడి ఉన్న జనన లోపాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.



గనుల సమీపంలో నివసించే సమాజాలు కలుషితమైన భూగర్భ జలాలు, అసురక్షిత గాలి, దీర్ఘకాలిక ఆరోగ్య సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఇవన్నీ ఆర్థిక శక్తిగా చైనా ఆధిపత్యాన్ని చాటే కథ వెనుక మాటున లోతైన సామాజిక, పర్యావరణ మచ్చలతో ఉన్నాయి.

**భారతదేశం వైరుధ్యం**

భారతదేశంలో 1950 నుండి ఐఆర్‌ఇఎల్ (ఇండియా) లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ సంస్థ ఏకైక ఆర్‌ఇఇ వెలికితీతదారుగా ఉంది. భారతదేశం పరిమిత ఖనిజాన్ని తవ్వుతుంది కానీ, చాలావరకు తుది ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుంది. 2024–25లో దేశీయ ఉత్పత్తి 3,000 టన్నుల కంటే తక్కువగా ఉండగా, దాదాపు 54,000 టన్నుల అరుదైన భూమి అయస్కాంతాలను దిగుమతి అవుతుంది. కాలం చెల్లిన వసతులు, పరిమిత పరిశోధన, అభివృద్ధితో పాటు ప్రైవేట్ భాగస్వామ్యంపై చారిత్రాత్మక నిషేధంతో ఆవిష్కరణలను అణచివేత దీనికి కారణాలు. చైనా వేగవంతమైన, అస్థిరమైన వృద్ధికి భిన్నంగా మన దేశంలో కఠినమైన కార్మిక, పర్యావరణ నిబంధనలు కూడా ఆర్‌ఇఇల విస్తరణను మందగించాయి.

ఈ అంతరాన్ని తగ్గించడానికి ప్రభుత్వం నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ (2025)ను ప్రారంభించింది. దీనిపై దృష్టి సారించింది:

- **అన్వేషణ, మైనింగ్:** 2030 నాటికి 1,200 కి పైగా ప్రాజెక్టులు ప్రణాళిక రచించబడింది. ఇప్పటికే 195 అమలులో ఉన్నాయి.
- **ప్రాసెసింగ్, విలువ గొలుసులు:** 2030 నాటికి దాదాపు రెట్టింపు నియోడైమియం ఉత్పత్తికి ఐఆర్‌ఇఎల్ తన ఒడిశా ప్లాంట్‌ను విస్తరిస్తోంది.
- **అంతర్జాతీయ భాగస్వామ్యాలు:** కెఎబిఐఎల్ ద్వారా అర్జెంటీనా (లిథియం), ఆస్ట్రేలియా (ఆర్‌ఇఇ) లతో భారతదేశం అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది.
- **రీసైక్లింగ్, ప్రత్యామ్నాయాలు:** అయస్కాంత రహిత మోటార్లను, ఫ్లై యాష్, ఎర్ర బురద వంటి పారిశ్రామిక వ్యర్థాల నుండి రికవరీ గురించి ఐఐటిలలో పరిశోధన ద్వారా అన్వేషిస్తోంది. అయినప్పటికీ రీసైక్లింగ్ అసమర్థమైనది. 100,000 ఐఫోన్లను విడదీయడం ద్వారా కేవలం 11 కిలోల ఆర్‌ఇఇలు మాత్రమే లభిస్తాయి.

ప్రభావ అంచనాలు, కమ్యూనిటీ సంప్రదింపులు, చైనా తప్పులు పునరావృతం కాకుండా ఉండటానికి జీరో డిశ్చార్జ్ టెక్నాలజీలను స్వీకరించే విషయంలో పర్యావరణ నియంత్రణలు ఇప్పుడు అవసరం.

> భారతదేశం శుద్ధమైన సాంకేతికతకు, కఠినమైన పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. వృద్ధి స్థిరత్వంపై ఆధారపడి ఉండాలి. ఎందుకంటే పురోగతికి నిజమైన కొలమానం ఉత్పత్తి పరిమాణంలో మాత్రమే కాకుండా, భూగ్రహాన్ని సంరక్షించడాన్ని సాకారం చేయడంలో ఉంటుంది.

భారతదేశం ఖనిజ స్వావలంబన సాధించడం కోసం పర్యావరణ బాధ్యతను నిర్ధారించుకోవడం ఒక సవాలు, అలాగే అవకాశం కూడా. ఎంఎంఆర్ చట్ట సంస్కరణలు, ఎన్‌సిఎంఎం 2025 –2031 ద్వారా అర్జెంటీనా నుండి ఆస్ట్రేలియా వరకు భాగస్వామ్యాల ద్వారా శుద్ధి, రీసైక్లింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, విదేశీ ఆస్తులను భద్రపరుచుకునేందుకు భారతదేశం నిబద్ధతను నొక్కి చెబుతున్నది. అయితే, మైనింగ్, ప్రాసెసింగ్ తరచుగా విషపూరితమైన రేడియోధార్మిక వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయి. ఇతర చోట్ల కనిపించే పర్యావరణ విపత్తులను నివారించడానికి భారతదేశం శుద్ధమైన సాంకేతికతకు, కఠినమైన పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. వృద్ధి స్థిరత్వంపై ఆధారపడి ఉండాలి. ఎందుకంటే పురోగతికి నిజమైన కొలమానం ఉత్పత్తి పరిమాణంలో మాత్రమే కాకుండా, భూగ్రహాన్ని సంరక్షించడాన్ని సాకారం చేయడంలో ఉంటుంది.

**సృష్టి గుప్తా టాటా చైర్ యూనిట్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ అసిస్టెంట్ ప్రొఫెసర్**
**రోషన్ సోని ఢిల్లీ యూనివర్సిటీలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎంఏ ఎకనామిక్స్ (ఎఫ్) చేశారు**
**(ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో)**

# ఫీజు బకాయిలు... విద్యార్థుల భవిష్యత్తు?




**కసిరెడ్డి మణికంఠ రెడ్డి**
ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు
7569548477

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యార్థుల బాధలు తీరడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడి చదువుకుంటున్న పేద విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాలేజీ విద్యార్థుల ట్యూషన్ ఫీజు విడుదల చేయడం లేదు. చివరికి పాఠశాల స్థాయిలో అమలవుతున్న బెస్ట్ అవలైబుల్ స్కీమ్(బిఎఎస్)కు నిధులివ్వకపోవడంతో ఆ స్కీమ్ కింద చదువుతున్న విద్యార్థులను ఆయా యాజమాన్యాలు స్కూళ్లకు రానివ్వని పరిస్థితి తలెత్తింది. విద్యా సమానత్వానికి ప్రతీకగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్, బిఎఎస్ స్కీమ్‌ల బకాయిల విడుదలలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీసింది.

రాష్ట్రంలో గత 4 సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సకాలంలో విడుదల అవక విద్యార్థులు పడుతున్న బాధలు అంతా ఇంతా కాదు. దాదాపు 8,000 కోట్ల పైన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్లకోసం కాలేజీలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాలేదని సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీంతో చాలామంది తమ సర్టిఫికెట్లను తీసుకెళ్లలేకపోతున్నారు. తప్పనిసరి అవసరం ఉంటే ఫీజు చెల్లించి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక, ఫీజులు వసూలుకాక యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వడంలోనూ జాప్యం చేస్తున్నాయి. కాలేజీ మేనేజ్‌మెంట్లు రెండు, మూడుసార్లు కళాశాలలు బంద్ చేస్తే ఇదిగో విడుదల అదిగో విడుదల అంటూ ప్రభుత్వం చర్చలతో కాలయాపన చేసి ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోంది.

పేద పిల్లలకు సైతం కార్పొరేట్ విద్య దక్కాలనే సదాశయంతో ప్రభుత్వం 'బెస్ట్ అవైలబుల్ స్కూల్' పథకం అమలు చేస్తోంది. ఎస్‌సి, ఎస్‌టి కులాలకు చెందిన విద్యార్థులను లాటరీ విధానంలో ఎంపికచేసి ప్రైవేటు పాఠశాలలో ప్రవేశం కల్పిస్తున్నారు. వారి ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. అయితే ఈ పథకం కింద రాష్ట్రంలో ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు బకాయిలు రాక యాజమాన్యాలు విద్యార్థులను తరగతులకు రానివ్వడం లేదు. రాష్ట్రంలో 238 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉండగా వాటిలో సుమారు 7వేల మంది ఎస్‌టి, 23వేల మంది ఎస్‌సి విద్యార్థులు చదువుకుంటున్నారు. డే స్కాలర్స్ స్టూడెంట్స్ కి ఏటా రూ.28వేలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ.42వేల చొప్పున ఆయా స్కూల్స్‌కి ప్రభుత్వం ఫీజులు చెల్లించాలి. అయితే 2023–24 నుంచి ఇప్పటివరకూ ఈ స్కీం కింద చెల్లించాల్సిన స్టూడెంట్స్ ఫీజులు ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.180 కోట్ల బకాయిలు పేరుకు పోయాయని బిఎఎస్ స్కీం కింద ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య కమిటీల వారు తెలుపుతూ దీనిపై ఇటీవల కమిటీ సభ్యులు మీటింగ్ పెట్టుకొని స్టూడెంట్స్‌ని పాఠశాలకు అనుమతించకూడదని నిర్ణయించాయి. ఈ మేరకు అన్ని స్కూల్స్ తరఫున ఒకేసారి పేరెంట్స్‌కి లెటర్స్ పంపించి ఇప్పటికీ దసరా సెలవులు తర్వాత పాఠశాలలు ప్రారంభమై అనేక రోజులు గడుస్తున్నా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లోకి యాజమాన్యాలు పాఠశాలలకు వస్తున్న విద్యార్థులను రానివ్వడం లేదు.



ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను ఎప్పటికప్పుడు విడుదల చేస్తే ప్రభుత్వానికి ఇన్ని కోట్ల బకాయిలు ఉండేవి కావు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలలో ప్రతి సెమిస్టర్‌కి ముందే నిధులు విడుదలయ్యేలా పద్ధతి రూపొందిస్తే విద్యార్థులు, కళాశాలలు రెండింటికీ న్యాయం జరుగుతుంది. పాఠశాలల్లో విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీంతో చదివేవారికి ప్రతి విద్యా సంవత్సరం పూర్తయ్యేలోపు బకాయిలు విడుదల చేసేలా ప్రణాళికలు చేసి పథకాల అమలు తీరులో పారదర్శకత, సమయపాలన, బాధ్యతాయుత వ్యవస్థ అవసరం. ప్రభుత్వాలు విద్యార్థులపై పెట్టే ఖర్చు ఎప్పటికీ వృథా కాదు. చదువుకున్న యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యమవుతుందనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ విధానాల పరిపాలన పై ఆధారపడి ఉంది. కాబట్టి ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ బకాయిల విడుదల కేవలం తాత్కాలిక ఉపశమనం కాకుండా, దీర్ఘకాలిక ఇబ్బందులు లేకుండా ప్రతి బడ్జెట్ లో నిధులు కేటాయించి బకాయిలు విడుదల చేయాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి విద్యార్థుల బంగారు భవిష్యత్తు వారి చదువులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

# సుప్రీంకోర్టులో బిసిలకు న్యాయం చేకూరేనా?



**ఉజ్జిని రత్నాకర్ రావు**
9490952646

రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చలను, వాదోపవాదాలను పరిశీలించినట్లయితే రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదనే అనిపిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూచేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని బలపరుస్తూ వచ్చినా బిఆర్‌ఎస్, బిజెపిలు.. బిసి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాల్సింది పోయి అక్కసుతో అడుగడుగునా అడ్డుకుంటున్నాయి. కులగణన సర్వే మొదలు, హైకోర్టులో స్టే వరకు మొత్తం ప్రక్రియ లో ఈ రెండు పార్టీలు కూడబలుక్కొని బిసిలకు అన్యాయం చేస్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించిన రిజర్వేషన్ల పెంపుబిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొక్కి పెట్టింది. రాష్ట్ర బిజెపి నేతలు పేద ముస్లింలను నెపంగా చూపిస్తూ బిల్లును అడ్డుకుంటున్నారు. నేడు హైకోర్టు తీర్పుతో విభిన్న వాదనలతో రాష్ట్ర కాంగ్రెస్ అందుకు బాధ్యత వహించాలని విమర్శలను గుప్పిస్తున్నారు... స్థానిక ఎన్నికల్లో 42శాతం బిసి రిజర్వేషన్ల కోసం తెచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే మంజూరు చేసింది. దానితోపాటు జీవో 41, 42 ల పై కూడా స్టే ని హైకోర్టు మంజూరు చేసింది. రాష్ట్ర హైకోర్టు తన తీర్పులో స్పష్టంగా 50 శాతం రిజర్వేషన్ మించకుండా ఎన్నికలు జరుపుకోవచ్చని పేర్కొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.

**ఖచ్చితంగా బిసిలకు న్యాయం చేస్తాం–కాంగ్రెస్ :**

సామాజిక న్యాయంకోసం 'ఎవరెంతో వారికంత న్యాయం' అని సిద్ధాంతానికి కట్టుబడి కాంగ్రెస్ జనాభాపరంగా 85 శాతానికి పైగా ఉన్న బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 'కామారెడ్డి బిసి డిక్లరేషన్' పేరుతో బిసి జనాభాకు అనుగుణంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగానే కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచింది. దీంతో దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పై ఒత్తిడి రావడంతో జాతీయ స్థాయి లో కులగణన చేపట్టడానికి కేంద్రం సిద్ధంగా ఉందని ప్రకటించింది.

**సర్వే నివేదిక ఆధారంగా బిసి లకు 42శాతం రిజర్వేషన్లు:**

రాష్ట్ర కేబినెట్ ఏకగ్రీవ తీర్మానం మేరకు సమగ్ర సాంఘిక, ఆర్థిక సర్వే రాష్ట్రంలో 60 రోజులపాటు జరిగిందని ఆ సర్వే నివేదికను ఆధారంగా చేసుకుని 42 శాతం బిసిలకు రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర అసెంబ్లీ 17, మార్చి 2025 రోజున ఏకగ్రీవంగా ఆమోదించిందని, అది గవర్నర్‌కు 22 మార్చి 2025 రోజున ఆమోదం కోసం పంపించారు. కానీ గవర్నర్ ఆ బిల్లును ఆమోదించకుండా కేంద్రానికి అంటే రాష్ట్రపతికి పంపించారు. ఆరుమాసాలు పైగా పెండింగ్‌లోనే ఉంది.

ఆరు మాసాలకు పైగా పెండింగ్‌లో ఉన్నందున 'గవర్నర్ వర్సెస్ తమిళనాడు' కేసును ఉదహరిస్తూ అదే విధంగా సెక్షన్ 285ఎని సవరిస్తూ 1.07.2025న ఆర్డినెన్స్ ప్రభుత్వం జారీ చేసిన తర్వాత డేటాని పరిగణలోనికి తీసుకొని 26.9.2025 న బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఎంఎస్ నెంబర్లు 9,41,42 లని జారీ చేసింది.

**జిఒలపై స్టే విధించిన హైకోర్టు :**

ఈ జిఒల ద్వారా రిజర్వేషన్ల కల్పిస్తూ జారీచేసిన జిఒలను చాలెంజ్ చేస్తూ రెడ్డి జాగృతి సంస్థ హైకోర్టులో ఛాలెంజ్ చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు అనేక బిసి సంఘాలు ఈ కేసులో ఇంప్లీడ్ అయినవి. దీనిపై అక్టోబర్ 8, 9 తేదీలలో ప్రభుత్వ, ప్రతివాదుల వాదనలు సుదీర్ఘంగా విన్న హైకోర్టు ధర్మాసనం.. 42 శాతం రిజర్వేషన్లపై ఇచ్చిన జిఒల అమలుపై స్టే విధించింది.

**సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగానైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సిఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నందున హైకోర్టు ఇచ్చిన తీర్పులో ప్రతి అంశాన్ని పరిశీలించి, బిసి రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జిఒ 9ను నిలిపివేస్తూ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులపై న్యాయ నిపుణులతో చర్చలు జరిపారు. ప్రధానంగా హైకోర్టు తమ వాదనలు పూర్తిగా వినకుండానే స్టే విధించిందనే అంశంతోనే.. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. ఇందులో రాష్ట్రంలో సమగ్రంగా ఒబిసిల వివరాలను సేకరించాం. అందుకు ప్రత్యేకంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్ అధ్యయనం తర్వాత రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించాం. కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో 56 శాతాని కి పైగా బిసిలు ఉన్నారని' తెలింది. జనాభా నిష్పత్తి ప్రకారమే వారికి 42శాతం కేటాయించాలని నిర్ణయించాం. కానీ హైకోర్టు స్టే ఇవ్వడం అత్యంత బాధాకరం. సుప్రీంకోర్టులో సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం. సుదీర్ఘ చర్చలు పరిశీలన తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ తెలిపారు.

**రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో రిలీఫ్ వచ్చేనా?**

రిజర్వేషన్లపై ఇచ్చిన స్టేను సవాలుచేస్తూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టులో ఏమైనా రిలీఫ్ (ఉపశమనం) వస్తుందా అనే విషయంలో న్యాయ నిపుణులకు విభిన్న అనుమానాలతో ఉన్నారు. హైకోర్టు తమ వాదనలు పూర్తిగా వినలేదని సుప్రీంకోర్టులో మాకు రిలీఫ్ వస్తుందని ప్రభుత్వం భావిస్తుంది! ఏదిఏమైనా, ఈ జిఒ కోర్టులో నిలిచే అవకాశం ఉందని ప్రభుత్వం భరోసాతో ఉంది! బిసిల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకునే ప్రయత్నమా? అన్ని రాజకీయ పక్షాలు బిసిలకు రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్నాయా? దీనిపై అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే విధంగా ఉన్నవి?

**రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ బిసి జెఎసి:**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన ఎన్నికలకు నామినేషన్లు వేస్తున్న సందర్భంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని అన్ని బిసిల సంఘాలు, కుల సంఘాలు ఐక్యమై రిజర్వేషన్ల సాధనకు 'తెలంగాణ బిసి జెఎసి' ఏర్పాటు చేసుకున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కమిటీలు వేస్తూ ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు.'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో మొదటి కార్యాచరణగా అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు.

రాష్ట్ర బంద్ కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు, సంస్థలకు, ఉద్యోగ కార్మిక సంఘాలకు, విద్యార్థి యువజన సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికీ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిజెఎస్ తదితర పార్టీలు మద్దతు తెలిపారు. తెలంగాణ బిసి జెఎసి తరపున చేపడుతున్న రాష్ట్ర బంద్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగానైతే చేపట్టామో.. అంతకన్నా ఎక్కువగా బిసి ఉద్యమాన్ని నడిపిస్తామని జెసి చైర్మన్ ఎంపి ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

రాష్ట్ర హైకోర్టు తీర్పు.. రాష్ట్రంలో బిసిలను ఐక్యం చేస్తూ ఉద్యమానికి శ్రీకారం చుట్టే విధంగా ప్రోత్సహించినట్లయింది.

## లేఖ

అమెరికా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించి మూయించేసిన థర్మల్ విద్యుత్ కేంద్రాలు వదిలించుకోవాలని ఎన్రాన్ లాంటి కంపెనీలు తిన్నగా ఎక్కడకి వెళ్తాయో తెలుసా? మనలాంటి బీద దేశాలలో నాయకులను పట్టుకుంటారు. అయితే ఏ పార్టీ జెండా పెట్టుకోకుండా ఇక్కడి ప్రజలు సాగించిన ప్రజాపోరాటాల వల్ల మన సోంపేట, కాకరాపల్లితో సహా ఎక్కడా ప్రభుత్వాల ఆటలు సాగలేదు. ఇప్పుడు మళ్లీ కథ మొదటికొచ్చింది. ఈసారి డేటా సెంటర్ల రూపం లో ప్రజలు అప్రమత్తం కావాలి.

యూరోప్‌లోని ఐర్లాండ్, నెదర్లాండ్స్, డెన్మార్క్ ఇవన్నీ అభివృద్ధి చెందిన దేశాలు.

ఐర్లాండ్‌లో డేటా సెంటర్ పెట్టాలని గూగుల్ ప్రయత్నం చేయగా, మా దేశ ప్రజలంతా కలిసి వాడేంత పవర్ ఒక్క మీ డేటా సెంటర్ కే ఇవ్వాలి, మా దేశంలో మీ డేటా సెంటర్ వద్దు అని తిరస్కరించింది ఐర్లాండ్ ప్రభుత్వం.

నెదర్లాండ్స్‌లో డేటా సెంటర్ పెట్టాలని మెటా ప్రయత్నం చేయగా, అక్కడి ప్రజలు వ్యతిరేకించటంతో వారి అప్లికేషన్‌ను తిరస్కరించింది నెదర్లాండ్స్ ప్రభుత్వం. అంతే కాదు, దేశంలో పెద్ద డేటా సెంటర్లు పెట్టటానికి వీలు లేదు అని ఏకంగా చట్టమే చేసింది.

డెన్మార్క్ కూడా పెద్ద డేటా సెంటర్లు పెట్టటం వలన పవర్ గ్రిడ్లు దెబ్బతినటం తప్ప ఉపయోగం తక్కువ అని అనుమతులు ఇవ్వటం లేదు.

ఇక గూగుల్ లాటిన్ అమెరికా దేశాలైన చిలీ,ఉరుగ్వే, మెక్సికో దేశాల్లో డేటా సెంటర్ పెట్టాలని ప్రయత్నించింది. ఎలాగోలా ఆ ప్రభుత్వాల నుంచి కొంత సానుకూలత వ్యక్తమైనప్పటికీ అక్కడి ప్రజలు, పర్యావరణవేత్తలు నిరసన వ్యక్తం చేయటంతో ఈ పెద్ద కంపెనీలు ముందుకు కదలలేని పరిస్థితుల్లో ఇరుక్కున్నాయి.

> **డేటా సెంటర్లపై అక్కడ తీవ్ర వ్యతిరేకత**

ఇక అమెరికాలో డేటా సెంటర్ హబ్‌గా పేరొందిన రాష్ట్రం వర్జీనియా. పవర్ గ్రిడ్‌మీద పడే లోడు, పెరిగిన కరెంట్ బిల్లులు, వాటి నుంచి నిరంతరం వచ్చే ఎమిషన్స్, శబ్దాలు, విపరీతమైన నీటి వినియోగం, అవి తీసుకునే వందల ఎకరాల భూమి, ఇవన్నీ గమనించాక వాటిలో వచ్చే ఉద్యోగాల కన్నా నష్టపోయేది ఎక్కువ అని గ్రహించిన అక్కడి ప్రజలు NIMBY (Not In My BackYard) అంటూ వాటిని వ్యతిరేకిస్తున్నారు. ఏ రాజకీయ నాయకుడు అయినా వాటికి మద్దతుగా మాట్లాడితే అక్కడి ప్రజలు ఎన్నికల్లో ఓడిస్తున్నారు. ఇప్పుడు అక్కడ అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ కూడా వాటిని వ్యతిరేకిస్తున్నారు. చెప్పులు, గుడ్డలు కూడా ఇక్కడే తయారు చేయాలని, విదేశాల్లో ఇన్వెస్ట్ చేయటానికి వీలులేదని రోజూ గొడవ చేసే ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు కూడా వీటి విషయంలో మాత్రం ఏమీ అనటం లేదు.

ఆ దేశాల్లో అవసరాన్ని మించి కరెంట్ ఉత్పత్తి అవుతుంది. అంటే power surplus ఉన్న దేశాలు అవి. మన మీద నీటి వనరులు ఎక్కువ. అయినా సరే డేటా సెంటర్లు పెట్టటానికి ఒప్పుకోకపోవటంతో ఈ పెద్ద కంపెనీలు సముద్రం ఒడ్డున ఉండే third world దేశాలవైపు చూస్తున్నాయి. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలు తమ e wasteను ఆఫ్రికా, ఆసియాలోని కొన్ని దేశాల్లో డంప్‌చేస్తూ ఉంటాయి. కొంచెం అటుఇటుగా ఈ డేటా సెంటర్లు కూడా అటువంటివే! ఇక్కడ విషాదం ఏమిటంటే మన ప్రభుత్వాలు వారు అడగని బెనిఫిట్లు కూడా ఇచ్చి, లాభనష్టాలు బేరీజు వేసే అవకాశం ప్రజలకు ఇవ్వకుండా వాటికి ఎర్ర తివాచీ పరవటం!!

**రమేష్ అడుసుమిల్లి**

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా:** నారాయణపేట జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆయన కార్యాలయంలో ఎస్పీ పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా జడ్జి, నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపి, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ , న్యాయ పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం, కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంలో సమన్వయం, తదితర అంశాలపై ఇద్దరు అధికారులు చర్చించారు.

## ఖర్గేను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ప్రజాపక్షం/జడ్చర్ల:** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను బుధవారం ఢిల్లీలో కలిసి మరోసారి ఆయనను పరామర్శించామని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొంది కోలుకున్న ఖర్గేను అనిరుధ్‌రెడ్డి ఇదివరకు బెంగుళూరులోని ఖర్గే నివాసంలో కలిసి పరామర్శించి వచ్చారు. తాజాగా బుధవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, మహబూబ్‌నగర్ ఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహా, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డితో కలిసి మరోసారి ఖర్గేను కలిసి పరామర్శించారు. ఆయన పూర్తి స్థాయిలో కోలుకొని పార్టీని ముందుకు నడిపించాలని, బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసేలా దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించామని అనిరుధ్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు అందించాలి



ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సురేష్

**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించక నెలలు గడుస్తున్న ఎవరి పట్టించుకోవడం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ మండిపడ్డారు. బుధవారం నాడు జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ముందు తాము చేపట్టిన రిలయన్స్ శిక్షకు అధికారులు స్పందించి హామీ ఇచ్చిన నేటికి అమలు కాలేదని ప్రస్తుతం దీపావళి పండగ వస్తున్నందున వేతనాలు చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక పర్యాయాలు ఆందోళన కార్యక్రమాలు నిరసనలు వ్యక్తం చేసిన కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఏజెన్సీ కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుని కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వారందరూ బస్సులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏకాభిప్రాయంతోనే డిసిసి అధ్యక్షుడి ఎన్నిక



**ప్రజాపక్షం/కొత్తకోట :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం (కొత్తకోట మున్సిపాలిటీ, కొత్తకోట మదనపురం మండలాల సమన్వయ కమిటీ సమావేశం) కొత్తకోట మండల కాంగ్రెస్ కార్యాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే అమీర్ అలీఖాన్, టీపీసీసీ అబ్జర్వర్లు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేశామని తెలియజేశారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయాలు మేరకు అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ, డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా:** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్ణీత షెడ్యూలు ప్రకారం పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. పశువులకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఇటీవలే ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిందని, ఆ పథకం కింద రాష్ట్రంలోని నాలుగు జిల్లాలు జనగామ, నాగర్‌కర్నూల్, గద్వాలతో పాటు నారాయణపేట జిల్లాను కూడా ఎంపిక చేసిందని గుర్తు చేశారు. దాదాపు లక్ష టీకాల డోసులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పశువైద్యాధికారి అనిరుద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/జడ్చర్ల:** డీసీసీ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ కోసం ఈనెల 17 జడ్చర్లలో అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ పరిశీలకుడు కూడా హాజరుకానున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుని ఎన్నికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఈ విషయంగా పార్టీ వర్గాల అభిప్రాయ సేకరణ కోసం పార్టీ అధిష్టానం ఈ సమావేశాన్ని నిర్వహిస్తోందని బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక చంద్రగార్డెన్స్‌లో 17వ తేదీ శుక్రవారం ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్లాక్ ఏ, బ్లాక్ బీగా రెండు దశలుగా సాగే ఈ సమావేశం ఒకేరోజు పూర్తవుతుందన్నారు. బ్లాక్ ఏలో ఉన్న జడ్చర్ల, మిడ్జిల్, ఊర్కొండ, మండలాల పార్టీ నేతలు కార్యకర్తల సమావేశం ఉదయం 10 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. భోజన విరామం అనంతరం బ్లాక్ బీలోని నవాబుపేట, రాజాపూర్, బాలానగర్ మండలాల సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు మొదలవుతుందని వివరించారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని అనిరుధ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల నుండి పార్టీ నేతలు, కార్యకర్తలను తీసుకొచ్చే బాధ్యత ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలదేనని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అధికారులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నామని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో టిపిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గీతా పారిశ్రామిక డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా కలిసి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు, అమరచింత మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కావలసినంత ఇసుకను సరఫరా చేయాలని ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా సూచించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి ఇసుక విషయంలో ఇబ్బందులు పెట్టవద్దని ఇందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు అధికారులు ఇబ్బందులు పెట్టకుండా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, కమిషనర్ చికెనే శశిధర్, సీఐ శివ కుమార్, ఎస్సై నరేందర్, ఏపీఎం పారిజాతమ్మ ఆయా శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరమేష్ తులసిరాజ్ యాదవ్, నల్లగొండ శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి బాలకృష్ణన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడా లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియ

కలెక్టర్ ఆదర్శ్ సురభి



**ప్రజాపక్షం/వనపర్తి :** గత రెండు సీజన్ల మాదిరిగానే ఖరీఫ్ 2025–26 సీజన్లో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్‌తో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో అక్టోబర్ చివరి వారంలో పంటలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఆలోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపుగా 400 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 25 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాలో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరి అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకపు యంత్రాలు, తేయ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని అన్నారు. టార్పలిన్‌లు, గన్ని సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, డిఆర్‌డిఓ పిడి ఉమాదేవి, డిసిఓ రాణి, డిసిఓ మానస, వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ విజయేందిర బోయి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్:** ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా పౌరసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డిఎం రవి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, తూనికలు కొలతలు శాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

**కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి**

పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీసీఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరలను తెలిపే గోడ ప్రతులను మంగళ వారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల లో కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం రవి నాయక్ డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబంద్‌కు సిపిఐ మద్దతు

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** ఈనెల 18న జరగనున్న తెలంగాణ రాష్ట్రబంద్‌కు సిపిఐ రాష్ట్ర సమితి సంపూర్ణమద్దతు ఇచ్చిందని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ అన్నారు. అందులో భాగంగానే జిల్లాలో ఉన్న బిసిసంఘాల జేఏసి ఇతర ఉద్యమసంస్థలు 18వతేదిన నిర్వహించే బంద్‌కు జిల్లాలోకూడా జిల్లాకార్యవర్గం కౌన్సిల్ ప్రజాసంఘాల నాయకులు, మండల కార్యదర్శులు ఇతర గ్రామ పట్టణ కార్యదర్శులు మనపార్టీ నాయకత్వం అంతాకూడా తమ తమ మండలాల్లో ప్రాంతాల్లో ఉన్న బిసి ఉద్యమకారులతో సమన్వయం చేసుకొని 18న జరగనున్న బంద్‌కు మద్దతు ఇచ్చి పాల్గొనాలని కోరారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ చేస్తున్న బంద్‌ను విజయవంతం అయ్యేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న పార్టీ యంత్రాంగమంతా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

**మరోపోరాటానికి సిద్ధం కావాలి**



18న తెలంగాణ రాష్ట్రబంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఈర్లభూపేష్ అన్నారు. బుధవారం సిపిఐ బిజినేపల్లి మండలసమితి ఆధ్వర్యంలో రిజర్వేషన్లసాధనకోసం ఆయన మాట్లాడుతూ బిసిలను దశాబ్దాలుగా పాలకులు మోసం చేస్తున్నారని ఇప్పటికైనా బిసి రిజర్వేషన్ల సాధనకోసం మరో స్వాతంత్ర్యపోరాటంలా ఉద్యమాలను ఉధృతం చేయాలని బిసి సమాజానికి పిలుపునిచ్చారు. బిసిలను పాలకులందరూ పదే పదే మోసం చేస్తున్నారని 56శాతంపైగా ఉన్న బిసిలకు కేవలం విద్య, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లను అమలుచేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. 5శాతంకూడాలేని అగ్రవర్ణాలకు 10శాతం ఇడబ్ల్యూఎస్ ద్వారా రిజర్వేషన్లను ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం బిసిలను ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా దేశవ్యాప్తంగా జనగణన, కులగణనచేసి బిసిలకు దామాషా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు చట్టసభలతోపాటు విద్య, ఉద్యోగరంగాల్లో కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 18వతేదిన జరిగేటటువంటి బంద్‌కు సిపిఐపార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మంగంపేట శ్రీనివాసులు, శ్రీనివాసులు, మోహన్, సాయికుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేడు మహబూబ్‌నగర్‌కు గవర్నర్ రాక

భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ డి.జానకి సమీక్ష



**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్ నగర్ జిల్లాకు అధికారిక పర్యటనలో భాగంగా పాలమూరు యూనివర్సిటీ నందు జరగనున్న నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమం, ఐడిఓసి కలెక్టర్ కార్యాలయం నందు జరుగనున్న అధికారిక కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ డి.జానకి బుధవారం పాలమూరు యూనివర్సిటీ నందు పర్యటన ప్రదేశాన్ని సందర్శించి అనంతరం హైటెక్ ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు నందు పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందువల్ల ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రాకపోకలు, వాహనాల పార్కింగ్, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్ బీ డిఎస్పీ రమణా రెడ్డి, డిటీసి డిఎస్పి గిరిబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వుమెన్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్ బి ఇన్‌స్పెక్టర్ మగ్దూమ్ అలీ, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్లు రత్నం, పరమేశ్వర్ గౌడ్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**ప్రజాపక్షం/వనపర్తి న్యూటౌన్ :** అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడు ఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఇదే ఆవరణలో 15 కోట్ల రూపాయలతో జిమ్ము స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లు క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు సైతం ఎమ్మెల్యేగా నేను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా శివసేనరెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థుల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఆధునిక సమాజ పోకడలకు వెళ్లకుండా మొబైల్ ఫోన్ మత్తులో పడకుండా వారి వారి గోల్స్‌ను రీచ్ అయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, విద్యాశాఖ అధికారులు ఆయా మండలాల క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**మిస్సైల్ మ్యాన్ కలాం జయంతి**

బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 4.53 లక్షల మెట్రిక్‌టన్నుల వరి దిగుబడి అంచనా

కొనుగోలు ప్రక్రియకు జిల్లా యంత్రాంగం సిద్ధం

కలెక్టర్ బదావత్ సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** జిల్లాలో ఖరీఫ్‌సీజన్‌లో 4.53లక్షల మెట్రిక్‌టన్నుల వరి దిగుబడి అంచనావేయడం జరిగిందని, వరికొనుగోలు ప్రక్రియకు జిల్లాయంత్రాంగం సిద్ధమని, కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు, పారదర్శకతతో ఉన్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియోసమావేశమందిరం నుండి అదనపు కలెక్టర్లు అమరేందర్, సంబంధితశాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో వానకాలం ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 1,62,097ఎకరాల్లో వరిసాగు జరిగిందని, 4,53,873 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి ఉండవచ్చని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సమస్యలు రాకుండా ఎక్కువ లారీలను వినియోగించేందుకు చర్యలు తీసుకున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. వరి కొనుగోలు ప్రక్రియపై జిల్లాలో తాను ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కృషిచేయనున్నట్లు మంత్రులకు కలెక్టర్ వివరించారు. ఈసమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఆర్‌డిఏ పిడి చిన్న ఓబులేసు, డిఎంసివిల్‌సప్లై రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సిరంజిత్‌సింగ్, జిల్లా కోపరేటివ్ అధికారి, వ్యవసాయ , వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

జిల్లా పరిపాలనలో సమర్థతను పెంపొందించడమేకాకుండా , ప్రభుత్వసేవలు ప్రజలకు వేగవంతంగా అందించాలని బుధవారం సాయంత్రం ఆకస్మికంగా ఆర్‌డిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆకస్మికంగా తనిఖీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఉద్యోగులను హెచ్చరించారు. ఉద్యోగుల హాజరు, సమయపాలనపై ఆరాతీశారు. సమయానికి కార్యాలయానికి హాజరుకాని ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను అర్థంచేసుకొని , ప్రజల సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినాలేదా ఆలస్యంగా హాజరైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. నాగర్‌కర్నూల్ రెవెన్యూ డివిజన్‌పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాల రికార్డులను కూడా పరిశీలించారు. భూభారతిలో నమోదైన దరఖాస్తుల వివరాలు, భూమి పట్టాదారుల సమాచారాన్ని సమీక్షించారు. భూములపై వివాదాలులేకుండా, రికార్డులు కచ్చితంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.



**గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలి**

గ్రామీణప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికితీసి, చదువుతోపాటు క్రీడలను సమానంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ సూచించారు. క్రీడలలో విజయం సాధించడంమాత్రమేకాదు, క్రీడా విలువలను ఆచరించడం కూడా విద్యార్థుల జీవితానికి ప్రేరణకావాలని పేర్కొన్నారు. ఇటీవల జడ్చర్ల బాదేపల్లి వేదికగా జరిగిన ఉమ్మడి జిల్లా అండర్17వాలీబాల్ క్రీడల్లో ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైన నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ శాలువాలు కప్పి, మెమోంటోలు అందజేస్తూ సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడలుకూడా సమాన ప్రాధాన్యత పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎ.రమేష్‌కుమార్, ఎస్‌జిఎఫ్ జిల్లాకార్యదర్శి పాండు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, జిల్లా టెక్స్ట్‌బుక్స్ ఇంచార్జీ నర్సింహ్ములు, ఉపాధ్యాయులు మని, అరుణ, తులసి, శివ పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు నివాళులు

**ప్రజాపక్షం/చిట్యాల:** మాజీ రాష్ట్రపతి, భారత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతిని నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ఘణంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ మాట్లాడుతూ ఇండియన్ మిస్సైల్‌గా పిలువబడే కలాం భారతదేశ కీర్తిని పెంపొందించారని కొనియాడారు. భారతదేశం గర్వపడేలా అంతరిక్ష రంగాన్ని అభివృద్ధి చేశారని విద్యార్థులకు తెలియజేశారు. ఆయన చరిత్రను తెలుసుకుని, ఆయన అడుగుజాడల్లో విద్యార్థులు పయనించాలని నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, షమీమున్నీసాబేగం, గణేష్, ఎస్ జ్యోతి, పి రమాదేవి, జుబేదా, ధనలక్ష్మి, సంతోష, మౌనిక, మాధవి, స్వాతి, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/నందికొండ:** నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించినబాలుర కోకో అండర్ 14,అండర్ 17 విభాగంలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల నుండి 15 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచి అండర్ 17,14 విభాగంలో కోకో క్రీడలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే కోకో పోటీలకు అండర్ 14,17 విభాగం నుంచి 12మంది విద్యార్థులు ఎంపిక కాగా వాలీబాల్ అండర్14 విభాగం నుంచి ఒక విద్యార్థి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.




## రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం):** రైతులు పండించిన దొడ్డు వడ్లను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుందని దేశం లోనే తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషి వల్ల సాధ్యమైంది అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.బుధవారం శాలిగౌరారం చిత్తలూరు, తుదిమిడి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లోనే విక్ర మద్దతు ధర పొందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా నిశ్చింతగా ఉండాలన్నారు. రైతులకు లారీల ట్రాన్స్ పోర్ట్ విషయం ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ బి వరప్రసాద్,ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి,ఏపీఎం శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు పాదూరి శంకర్ రెడ్డి,నరిగె నరసింహ, సింగిల్ విండో చెర్మన్ తాళ్లూరి మురళి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ, పరిశీలకులు బిశ్వాత్ రాజ్ మహతి, ఎంఎల్‌సి కేతావత్ శంకర్‌నాయక్‌లతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుల ఎన్నికపై పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతమవుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ అభ్యర్థులకు టికెట్లకు సిఫారస్ చేసే అధికారం డిసిసిలకే ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రక్రియలో మండల, గ్రామ పార్టీ నాయకులకు కీలక అధికారాలు అప్పగిస్తారని వివరించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైందని, పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించి ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనేలా అభియాన్ కార్యచరణతో ముందుకెళ్లుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన బత్తాయి తోటలు



**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలం ఈశ్వర్ నగర్ సమీపంలోని వరద కాలువ కింద ఉన్నడి8 మైనర్ కాలువకు భారీ వర్షాల కారణంగా గండి పడింది. దీంతో కాల్వ సమీపంలోని మల్ రెడ్డి జనార్ధన్ రెడ్డి తోపాటు పలువురు రైతులకు చెందిన బత్తాయి తోటలు నీటి మునిగాయి. రోజుల తరబడి బత్తాయి తోటలో వరద కాలువ నీళ్లు వెళ్తుండడంతో బత్తాయి చెట్లు నీటి ఊట పట్టి తోటలు ధ్వంసం అవుతున్నాయి. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుముల శివారులో ఉన్న మల్ రెడ్డి జనార్ధన్ రెడ్డిఅనే రైతు తోట వరకే మైనర్ కాలవను తీయడంతో అక్కడి నుంచి నీళ్లు కాల్వ బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో వరద కాలువ నీరు అంత బత్తాయి తోట మీదుగా భారీ వరద వెళ్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈశ్వర్ నగర్ సమీపంలో వరద కాలువకు పడిన గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులను కోరుతున్నారు.

# బిసి రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి

### సిపిఐ, బిసి హక్కుల సాధన సమితి అధ్వర్యంలో పలుచోట్ల నిరసన ర్యాలీలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్లు అమలు కొరకు పార్లమెంటులో చట్టం చేయాలని బిసిహక్కుల సాధన సమితి నల్లగొండ జిల్లా కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక సుభాష్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టరు. గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి మాట్లాడుతూ42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18 నాడు రాష్ట్ర బంద్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ ,ఎండి యూసఫ్, సంగిశెట్టి శ్రీనివాస్, ఎం. నందం, సుజాత ,విజయ,మాధవి ,నారాయణ, తెళ్లమల దశరథ, రామకోటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### బిసిలపై కేంద్రం కక్షపూరిత వైఖరి

**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జే.పి ప్రభుత్వానిది బిసిలపై కక్షపూరిత వైఖరి అవలంభిస్తు స్థానిక సంస్థల బిసిల 42 శాతం బిల్లును ఆమోదించలేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం కేంద్రం బి.సి బిల్లును ఆమోదించకపోవడం, హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే విధించడాన్ని నిరసిస్తు సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి అధ్వర్యంలో కోదాడ పట్టణ ప్రదాన రహదారి ఆర్‌టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ స్తారోకోలో మండల పార్టీ కార్యదర్శి బత్తినేని హనుమంత రావు, ఎస్‌కె లతీఫ్, మాతంగి ప్రసాద్, ఉప్పతల శ్రీనివాస్, కోటేశ్వరావు, గోపినాయక్, రెహమాన్, సట్టు పార్వతిలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు :** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించే జీవో నెంబర్ 9 ను 99 షెడ్యూల్లో చేర్చి ఆమోదించే వరకు సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ, బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గూరి నరసింహ, తిర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాష్,మండల కార్యవర్గ సభ్యులు మందుల పాండు,బండమీది యాదయ్య,మాధగోని సత్తమ్మ,ఉప్పునూతల రమేష్, దుబ్బ వెంకన్న,రేవెల్లి అంజయ్య,తీర్పారి కృష్ణయ్య, కట్కూరి లింగస్వామి, కట్ట దశరథ,తిరందా శ్రీనివాసులు, ఎండి జానీ, యాదయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్ అన్నారు. హైకోర్టు ఇచ్చిన నిలుపుదలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భువనగిరి తాసిల్దార్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు. రెడ్డి జాగృతి సంస్థ బుట్టెం మాధవరెడ్డి హైకోర్టులో వేసిన ప్రతులను తాసిల్దార్ కార్యాలయం ముందు తగుల పెట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, బీసీ సంఘం నాయకులు రాసాల బాలస్వామి పాల్గొన్నారు.







## భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన జీపీఓలు ఎప్పుడు గ్రామాల పరిధిలో అందుబాటులో ఉండాలన్నారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యలపై క్షేత్రస్థాయిలోపరిశీలించాలన్నారు. భూసమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయ, ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్‌లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు. పూర్తి స్థాయి నిర్మాణ పనులు అయిన ఇండ్లు ఎన్ని అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ, వరకు పూర్తి అయినా ఇండ్లని పరిశీలించారు.లబ్ధిదారులు అందరూ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## బైక్ చోరీల నిందితులు అరెస్ట్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పట్టణంలో పలు చోట్ల బైక్ దొంగతనాలను పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం భువనగిరిలోని పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిందితుల వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 141 భువనగిరి పట్టణ పరిధిలోని పెద్ద చెరువు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టిన క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. వారిని అదుపు లోకి తీసుకొని విచారింపగా అనుమానస్పదంగా, విచారణలో పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారిని పూర్తి స్థాయిలో విచారించినట్లు చెప్పారు. విచారణలో బాగాంగా హైదరాబాద్లోని యాకుత్పురకు చెందిన సయ్యద్ తాలేర్‌అలీ అలియాస్ సమీర్, సైదాబాద్కు చెందిన అలుబా, యాకుతుప్పురకు చెందిన రేహాన్, పహాడిషారీఫ్కు చెందిన ఎండి.సాజిద్రలు కలిసి పలు చోట్ల పార్కు చేసి ఉన్న బైక్లను దొంగలించినట్లు చెప్పారు. దొంగలించబడిన బైక్లను వికారాబాద్ జిల్లా పూడూర్కు చెందిన మహ్మద్ సోహేలీబ్కు ఇవ్వడంతో అతను వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులను ఐదుగురు సమానంగా పంచుకుని జల్సాలు చేసేవారని చెప్పారు. గతంలో సమీర్, అలుబా, రేహాన్, ఎండి. సాజిద్ అలీలు హైదరాబాద్లోని మిరౌచౌక్, నల్లకుంట, మల్కాజ్గిరి, అత్తాపూర్, లంగర్హౌస్, గచ్చిబౌలి, నార్సింగ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేయడంతో వీరిపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనాయని చెప్పారు. ఆ కేసుల్లో జైలుకు వెళ్ళివచ్చినట్లు తెలిపారు. ఈనెల 8న భువనగిరి పట్టణంలోని జంఖాన్గాడ చౌరస్తాలో ఓ ఇంటి ముందు పార్కు చేసిన ఉన్న బైక్ను సమీర్, అలుబా, రేహాన్లు దొంగలించినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. వారి వద్ద నుంచి గతంలో దొంగలించబడిన 5 బైక్లు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు రూ.4.80 లక్షలు ఉంటుందని, వీరిలో అలుబా, రేహాన్లను అదుపులోకి తీసుకోలేదని వారికోసం విచారణ జరుపుతున్నామని, మిగిలిన వారిని రిమాండ్కు రలించినట్లు సీఐ ఎం.రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్.లక్ష్మి నారాయణ, క్రైమ్ సిబ్బంది ఎన్.రమేష్, కొండారెడ్డి, రామకృష్ణలు ఉన్నారు.

## కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఆరోగ్యవంతమైన మహిళ కోసం కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పోషణ మాసంలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మించడమే పోషణ మాసం లక్ష్యమని, అందుకు క్రిందిస్థాయిలో కృషి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు అభినందనలు తెలిపారు. గర్భిణీల పోషణలో ప్రతి గడపలోని అత్త, మామ, అమ్మ, నాన్న, భర్త, పిల్లల పాత్ర ఉంటుందని ప్రతి సమావేశంలో వీరందరిని భాగస్వాములను చేయాలన్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాల్య ఆరంభ దశ సంరక్షణ అలాగే విద్యపై దృష్టి సారించాలని, ప్రతి పిల్లవాడు వెళ్లె మొట్టమొదటి బడి అంగన్‌వాడీ కేంద్రమేనని స్పష్టం చేశారు. పిల్లవాని అభివృద్ధికి పునాదులు వేసే అంగన్‌వాడీ కేంద్రం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. తల్లులు, పిల్లల ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని అన్నారు. పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్లే మన ఆరోగ్యమని, పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుబ్బలక్ష్మి, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ జిల్లా బ్లాక్ కోఆర్డినేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల్లో ఆకస్మిక తనిఖీలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను నల్లగొండ డీటీవో లావణ్య, మిర్యాలగూడ ఎంవీఐ చంద్రశేఖర్‌గౌడ్‌లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో పలు ప్రైవేట్ బస్సుల్లో అటెండర్లు లేకపోవడం, ఓవర్ లోడ్‌తో వెళ్తుండడం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు లేని తొమ్మిది బస్సులను గుర్తించి వాటిపై కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంవీఐ కార్యాలయంలో వారు విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యా సంస్థల యాజమాన్యాలు రవాణాశాఖ నిబంధనలను తప్పక పాటించాలని, ప్రతి బస్సుకు ప్రాక్సిమిటీ మిర్రర్ ఏర్పాటు చేయాలని, అటెండర్‌ను బస్సుల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తనిఖీల్లో ఏఎంవీఐ సోనిప్రియా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల పరిశోధనలే సమాజానికి దిక్సూచి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యూఏసీ ఆధ్వర్యంలో 2028లో జరగనున్న మూడవ విడత నాక్ మూల్యాంకనం పై సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు గోపికృష్ణ, ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో మారం గోన రెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ అధ్యాపకులు ప్రతి ఒక్కరూ పరిశోధనపై దృష్టి సారించాలని, విశ్వవిద్యాలయ పరిశోధనలు, సమాజానికి దిక్సూచిలా ముందుకు నడపాలన్నారు. ప్రతి అధ్యాపకుడు తనతోపాటు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులను సైతం పరిశోధనల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఉన్నత ప్రమాణాల జర్నలలో ప్రచురించిన పరిశోధకులకు ప్రోత్సాహకాలు సైతం ఈ ఏడాది నుంచి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నాక్ మూడో విడత మూల్యాంకనం 2028లో జరగనున్న దృష్ట్యా విశ్వవిద్యాలయం గత పనితీరు, రాబోవు రోజుల్లో వివిధ విభాగాల చొరవ, వారి భాగస్వామ్యం పై చర్చించారు. ఈ విడత నాక్ ఏ గ్రేడ్ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అనంతరం ఆచార్య గోపికృష్ణ మాట్లాడుతూ నాక్ ఎప్పుడు ఆవిష్కరణలు మరియు ఉన్నత ప్రమాణాలపై సానుకూలత దృష్ట్యా ప్రతి విభాగం తమ పరిధిలో ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని, పర్యావరణహితమైన పద్ధతులపై మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఐక్యసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, డీన్లు ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య రేఖ,ఆచార్య అన్నపూర్ణ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా సుధారాణి,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ అరుణప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీగంధం చెట్లను నరికిన నిందితులు అరెస్ట్

### నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి వెల్లడి



**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ ,సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో గత రెండు నెలలుగా రైతులు కొన్ని సంవత్సరాల కాలం పాటు పెంచుకున్న శ్రీగంధం చెట్లను అక్రమంగా నరికి దొంగతనాలను పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి తెలిపారు. డిఎస్‌పి కార్యాలయంలో బుధవారం ఏర్పటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలన అర్ధ రాత్రి సమయంలో కనగల్ మండల పరిధిలోని నేషనల్ హైవే 595 రోడ్ కి సమీపములోని ఒక శ్రీ గంధం చెట్లు ఉన్న చిలుక విద్యాసాగర్ తోట లోకి వెళ్ళి చెట్లు కోసే రంపం మిషన్ లు, గొడ్డల్లు, ఉపయోగించి తోటలో 10 శ్రీగంధం చెట్ల మొద్దులు దొంగిలించుకొని, 5 శ్రీగంధం చెట్ల నరికి వదిలివేసినారు.దీనిపై విద్యాసాగర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసుకొని నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయుచుండగా బుధవారం ఉదయం 6.00 గంటల సమయంలో కనగల్ పోలీసులు నల్లగొండదేవరకొండ రహదారిపై రంగారెడ్డి బంగ్లా వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా దేవరకొండ వైపు నుండి నల్లగొండ వైపు కి రెండు బైక్ ఎపి31బిఎస్1571, ఎపి28 డిక్యు2491 లపై వెళ్ళు చున్న ముగ్గురు అనుమానాస్పదంగా వెనుకకు తన బైక్‌లను తిప్పుకొని వెళ్ళు చుండగా వారిని కనగల్ పోలీస్ వారు పట్టుబడి చేసి వారిని తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న 3 రంపాలు, 3 గొడ్డల్లు, ఫన్సింగ్ వైర్ కట్ చేసే ఒక కట్టర్, ఒక ఆక్సల్ బ్లేడ్, మూడు మొబైల్ ఫోన్‌లు రెండు బైక్‌లపై వెళ్తున్నా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకోగా నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. సమావేశంలో చండూరు కె ఆదిరెడ్డి, ఎస్ఐ లు కె రాజీవ్ రెడ్డి,ఎస్ఐలు వెంకన్న,డి సైదా బాబు, రైటర్ వి.రమేష్,జానకి రాములు, తిరుమలేష్, శ్రీకాంత్, రాజు, బాలకోటి, శంకర్, శేఖర్, బి సురేష్,.రమేష్,టి వెంకట్ రెడ్డి ఉన్నారు.

# క్రీడ

# ఇషాన్ సెంచరీ




రంజీ ట్రోఫీ బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాత్మక దేశవాళి టోర్నమెంట్‌ని సెంచరీతో ప్రారంభించాడు యువ క్రికెటర్ ఇషాన్ కిషన్. తమిళనాడుతో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జార్ఖండ జట్టు తొలుత బ్యాటింగ్ చేసేందుకు ముందుకొచ్చింది. దీంతో ఐదో స్థానంలో బరిలోకి దిగిన కిషన్ 137 బంతుల్లో 12 బౌండరీలు, 2 సిక్సుల సాయంతో సెంచరీ (101) చేశాడు. ఇషాన్‌తో పాటు బ్యాటింగ్ చేస్తున్న మరో ఆటగాడు సాహిల్ రాజ్ కూడా అర్ధశతకం సాధించాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి జార్ఖండ 90 ఓవర్లలో 307 పరుగులు చేసింది. క్రీజ్‌లో కిషన్ (125), రాజ్ (64) ఉన్నారు. అంతకు ముందు జార్ఖండ్ ఇన్నింగ్స్‌లో శిఖర్ మోహన్ 10, శరన్‌దీప్ సింగ్ 48, కుమార్ సూరజ్ 3, విరాట్ సింగ్ 28, కుమార్ కుషాగ్రా 11, అనుకూల్ రాయ్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. తమిళనాడు బౌలింగ్‌లో గుర్జప్నీత్ సింగ్ 3, డిటి చంద్రశేఖర్ 2, సందీప్ వారియర్ 1 వికెట్ తీశారు.

# ఆసీస్‌కు విరాట్, రోహిత్

వెస్టిండీస్ సిరీస్‌ని విజయవంతంగా పూర్తి చేసుకున్న భారత జట్టు ఆస్ట్రేలియాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో తొలి బ్యాచ్‌లో కొంతమంది క్రికెటర్లు ఆస్ట్రేలియాలకు పయనమయ్యారు. వీరిలో వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు.. స్టార్ బ్యాట్స్‌మెన్లు.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఉన్నారు. వీరితో పాటు టెస్ట్ వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ కూడా ఢిల్లీ విమానాశ్రయంలో కనిపించారు. కొంత మంది సహాయక సిబ్బంది కూడా వీరి వెంట ఉన్నారు.



అయితే తొలి బ్యాచ్‌లో జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం వెళ్లడం లేదు. రెండో బ్యాచ్‌తో కలిసి సాయంత్రం ఆయన ఆస్ట్రేలియాకు పయనం కానున్నారు. ఇక ఆస్ట్రేలియాతో టీం ఇండియా మూడు వన్డేలు, ఐదు టి20ల్లో తలపడనుంది. ఈ నెల 19 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం అవుతుండగా.. 29 నుంచి టి20 సిరీస్ ప్రారంభం అవుతుంది.



# కామన్వెల్త్ గేమ్స్‌కు భారత్ ఆతిథ్యం

## 2030లో అహ్మదాబాద్ వేదికగా మెగా పోటీలు

ప్రతిష్ఠాత్మకమైన కామన్వెల్త్ క్రీడలకు భారత్ రెండో ఆతిథ్యం ఇవ్వనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030లో కామన్‌వెలత్త్ పోటీలు జరుగనున్నాయి. ఇంతకుముందు 2010లో రాజధాని ఢిల్లీలో కామన్వెల్త్ పోటీలను నిర్వహించారు. తాజాగా రెండోసారి మెగా పోటీలకు భారత్ వేదికగా నిలువనుంది. ఒలింపిక్స్ తర్వాత ప్రపంచ క్రీడల్లో రెండో అతి పెద్ద క్రీడా సంగ్రామంగా కామన్‌వెల్త్ గేమ్స్ పేరు తెచ్చుకున్నాయి. మరో ఐదేళ్ల తర్వాత జరిగే పోటీలను అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు కామన్వెల్త్ స్పోర్ట్స్ బాడీ నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతి పెద్ద స్టేడియంగా పేరు తెచ్చుకున్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రీడా మైదానం ఈ పోటీలకు వేదికగా ఎంపికైంది. నైజీరియాలోని అబూజా నగరంతో పోటీ పడి అహ్మదాబాద్ మెగా క్రీడలను నిర్వహించే ఛాన్స్‌ను దక్కించుకుంది. నవంబర్ 26న గ్లాస్గోలో జరిగే కామన్‌వెల్త్ గేమ్స్ ప్రత్యేక వార్షిక సమావేశంలో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, ఢిల్లీ తర్వాత ఈ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న నగరంగా అహ్మదాబాద్ అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఇంగ్లాండ్ కెనడా, భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియాలతో సహా గతంలో ఆంగ్లేయుల పాలనలో ఉన్న దేశాలు ఈ పోటీల్లో పాల్గొనడం అనవాయితీగా వస్తోంది. కొన్నేళ్లుగా జరుగుతున్న కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ అసాధారణ ఆటతో పతకాల పంట పండిస్తోంది. ఇక సొంత గడ్డపై జరిగే క్రీడల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేయడం ఖాయం.

### గర్వించదగిన విషయం – అమిత్ షా

కామన్వెల్త్ క్రీడలు భారత్‌లో జరగనుండడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు కామన్వెల్త్ అసోసియేషన్ ఆమోదం తెలపడం గర్వించదగిన విషయమన్నారు. ప్రపంచ క్రీడా పటంలో భారత్‌ను ఉంచడానికి ప్రధాని మోదీ చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఇది నిదర్శనమన్నారు.

# ఫోకస్

# చరిత్ర

## ఖనిజ తవ్వకాలకు ముందే..



లోహ పరిజ్ఞానం (మెటలర్జీ) పూర్తిగా అభివృద్ధి చెందని కాలంలోనే, ఉత్తర అమెరికా గ్రేట్ లేక్స్ ప్రాంతంలో ఒక అసాధారణ స్థానిక సంస్కృతి వికసించినట్టు పురవస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇది సుమారు 9,500 సంవత్సరాల క్రితం అర్కాయక్ యుగానికి చెందినవిగా వారు పేర్కొంటున్నారు. అప్పట్లో ప్రజలు, మిషిగాన్ రాష్ట్రంలోని అప్పర్ పెనిన్సులా ప్రాంతాల్లో మంచు ప్రవాహాలతో భూమి మీదకు వచ్చిన దాదాపు 99 శాతం శుద్ధత కలిగిన ఖనిజాలను కనుగొన్నారు. ఈ సమాజాలు దానిని కరిగించకుండా, రాళ్ల హమ్మర్లు, మంటల ఉష్ణతతో మృదువుగా చేసి, 'కోల్డ్ వర్కింగ్' పద్ధతిలో కత్తులు, గాలాలు, ఆయుధాలు, ఆభరణాలు, పూజా వస్తువులను తయారు చేసేవారు. ఐల్ రాయల్, కీవినా పెనిన్సులా ప్రాంతాలు ప్రధాన తాపాకపు ఉత్పత్తి కేంద్రాలుగా నిలిచాయి. కాలక్రమేణా, సుమారు క్రీస్తుపూర్వం 1000 నాటికి, ఈ ఖనిజాన్ని ప్రతిష్ఠా చిహ్నంగా, ఆభరణాల రూపంలో ఉపయోగించడం ప్రారంభమైంది. దీనితో సామాజిక స్థాయిలు, అధికార వర్గాలు స్పష్టంగా పెరిగాయి. ఈ తాపాకపు వస్తువులు గ్రేట్‌లేక్స్ ప్రాంతం దాటి ఖండంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ఓల్డ్ కాపర్ కాంప్లెక్స్ మానవుడి లోహ వినియోగ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం, వాణిజ్య సంబంధాల అభివృద్ధికి ప్రతీకగా నిలిచింది. లోహాన్ని కరిగించే ప్రక్రియలు విస్తరించకముందే ఈ వివిధ ఆకృతులను తయారు చేసే విజ్ఞానం పరిశోధకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఈ ఓల్డ్ కాపర్ కాంప్లెక్స్ అనేది ఆదిమ మానవుల లోహ పట్ల ఉన్న అవగాహన, సాంకేతిక వినూత్నత, అంతర్జాతీయ మార్పిడి అంత్యంత గొప్ప ప్రబలమైన ఉదాహరణగా నిలిచింది.


## చరిత్ర, సంగీతం మధ్య అనుబంధం!



చరిత్రకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని తాజా పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. పురావస్తు శాస్త్రవేత్తలు, సంగీత పరిశోధకులు సమష్టిగా రెండు విశ్వప్రసిద్ధ పురాతన సాంస్కృతిక సంప్రదాయాల మధ్య అద్భుత సంబంధాన్ని వెలికితీశారు. సైరియా (ఉగరిట్) ప్రాంతంలో 3,000 సంవత్సరాల కిందటి ఒక మట్టికప్పపై లభ్యమైన 'హైమ్ టు నిక్కల్' ప్రపంచంలో అత్యంత పురాతన సంగీత ఆనవాలు. ఈ హైమ్‌లోని తాళ, స్వర రూపాలు భారతదేశంలోని ప్రాచీన ఋగ్వేదం శ్లోకాలలో వినిపించే విధానాన్ని, అందులోని సంగీతాన్ని గుర్తు చేసే విధంగా ఉండడం ఆశ్చర్యకం. శాంటా బార్బరాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన డాన్ సి. బాసియు నేతృత్వంలో జరిగిన తాజా కంప్యూటర్ ఆధారిత అధ్యయనం ప్రకారం ఋగ్వేదంలో ప్రతి అయిదు శ్లోకాలలో ఒకటి సైరియన్ హైమ్‌లో ఉండే అదే తాళపు ముగింపుతోనే ముగుస్తుంది. దీనిని యాదృచ్ఛికమని శాస్త్రవేత్తలు భావించడం లేదు. అలాంటి అవకాశాలు పది లక్షల్లో ఒకటి మాత్రమేనని అంటున్నారు. అంతేకాదు, స్వర ప్రస్తావన కలిపినపుడు, 3 శాతం ఋగ్వేద శ్లోకాలు సైరియన్ సంగీతానికి నిలువ బంధాన్ని చూపిస్తున్నాయి. ఇవి యాదృచ్ఛికం కంటే చాలా ఎక్కువ, క్రీస్తు పూర్వం సుమారు 1400 ప్రాంతం (కాంస్య యుగ కాలం)లో ఆసియాలో సంగీతం ఒక ముఖ్యమైన సాంస్కృతిక వారధిగా విరాజిల్లిందని ఈ పరిశోధన సూచిస్తుంది. ఈ 'హైమ్ టు నిక్కల్'లో రెండు రకాల తాళపులు ఉన్నాయి. ఒక తాళం ఎంతో సరళంగా, గుండె కవాటాన్ని పోలి ఉంటుంది. రెండోది కాస్త సంక్లిష్టంగా ఉంటుంది. ఇవే ఋగ్వేదంలోనూ కనిపిస్తున్నాయి. సరళ తాళం చాలా శ్లోకాల ముగింపులో, సంక్లిష్ట తాళం త్రిష్టుభ్ ఛందస్సులో కనిపిస్తుంది. సైరియన్ గీతంలోని స్వరాల ఎత్తులు, ఋగ్వేద ఛందసులోనూ అవే శబ్ద తరంగాలు పదేపదే కనిపిస్తున్నాయి. ఈ సంప్రదాయాల మధ్య ఉన్న బంధం యాదృచ్ఛికం కాదు, శాస్త్రీయంగా నిర్ధారించబడిన సంగీత సమ్మిళితంగా పేర్కొనవచ్చు. కాంస్య యుగంలో, మితానీ రాజ్యం విరాజిల్లింది. ఇది మసాపోటామియా, భారతదేశాన్ని కలిపే ప్రదేశంలో ఉండేది. అందుకే, ఇది ప్రాచీన సామ్రాజ్యాలకు, సంగీత సంప్రదాయాలకు మధ్య వారధిగా ఉండేదని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ శాస్త్రీయ పరిశోధన ద్వారా, ప్రపంచ పురాతన నాగరికతలు ఒంటరిగా కాక, విస్తృతంగా పరస్పరం కలిసిపోయి, సంగీతాన్ని ఆధునిక జీవితానికి సంగమబంధంగా మార్చుకున్నారనే విషయం స్పష్టమవుతుంది. సంగీతం అంటే వాద్యాల రూపంలోనే కాక, అనుబంధాన్ని, సంస్కృతి మార్పిడిని చాటే తొలి భాషగానే గుర్తించాల్సి ఉంటుంది.

## ఆశ్చర్యానికి గురి చేస్తున్న కాంక్రీటు

సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం, రోమన్ ఇంజనీర్లు తయారు చేసిన కాంక్రీటు ఇప్పటికీ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తోంది. అగ్నిపర్వతం నుంచి వెలువడి, ఘనీభవించిన లావా, సున్నం, సముద్రపు నీళ్లను కలిపి ప్రత్యేకమైన మిశ్రమాన్ని రూపొందించారు. ఈ మిశ్రమం వల్ల సముద్రపర ప్రాంతాల్లో నిర్మాణాలు నీటి క్రింద కూరిగి, కాలక్రమంలో ఇంకా బలంగా మారేవి. రోమన్ కాలం నాటి కాంక్రీటులో సముద్రపు నీళ్లు, అగ్నిపర్వతం పొడితో కలిసి రసాయనిక చర్యలకు లోనై,



టోబర్మొరైట్, ఫిలిప్‌సైట్ అనే క్రిస్టల్ సమ్మేళనాలను తయారు చేసిందని పరిశోధకులు గుర్తించారు. ఇవి కాంక్రీటు బలాన్ని పెంపొందిస్తాయి. ఇటలీలోని కొన్ని పురాతన రేవులు, పియర్లు ఇప్పటికీ ఠీవిగా నిలబడడం గమనార్హం. ఆధునిక కాంక్రీటు కొన్ని దశాబ్దాలలోనే పాడవుతుండగా, వేలాది సంవత్సరాల క్రితం నాటి కాంక్రిట్ మాత్రం స్థిరంగా ఉండడం అందరినీ అబ్బురపరుస్తున్నది. తాజా పరిశోధనల ప్రకారం రోమన్లు హాట్ మిక్సింగ్ అనే ప్రత్యేక పద్ధతిని వాడారు.




ఇందులో తక్షణ సున్నం ఉపయోగించడం వల్ల కాంక్రీటు తేమను తీసుకున్న తర్వాత కొద్దిగా బీటలు పడ్డా, అది తనను తాను మళ్లీ పునరుద్ధరించుకున్నట్టు పరిశోధకులు తేల్చారు. మొత్తం మీద రెండువేల సంవత్సరాల తర్వాత కూడా, రోమన్ ఇంజనీరింగ్ మౌలికాలు మనకు శాశ్వత నిర్మాణాలను, ప్రకృతికి మిత్రంగా ఉండే నిర్మాణ పద్ధతులను తెలుసుకునే అవకాశాన్ని అందజేస్తున్నాయి. నీటి కనుగుణంగా నిలిచి ఉండే, కాలానికి తట్టుకోగలిగే నిర్మాణాలను నిర్మించడానికి ఇవి మార్గదర్శిగా నిలుస్తున్నాయి.

# బిసి కోటాకు సామాజిక ఉద్యమంగా ముందుకెళ్లాలి : సుధాకర్



ప్రజాపక్షం/నిజామాబాద్ : 18న జరిగే తెలంగాణ బంద్‌కు సిపిఐ పూర్తి మద్దతు తెలుపుతుందని సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సగం మాకు సగం నినాదంతో బంద్‌కు పిలుపునివ్వటం జరిగిందని ఈ తెలంగాణ బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జిఓతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించటంతో, రిజర్వేషన్ల అమలు జిఓతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించటంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపిలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం కులగనన సర్వే నిర్వహించి బిసిలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపించినా ఆమోదించకపోవటంతో రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బిజెపి కులతత్వ, మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని మనుధర్మ శాస్త్రాన్ని అమ లు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళలకు రావల్సిన హక్కులన్నింటిని కాలరాసుందని ధ్వజమెత్తారు. బిసిల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌ను సమావేశపర్చి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఐ నగర కార్యదర్శి ఓమయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

# బిసి ఉద్యమకారులను సమన్వయం చేసుకుని 18న బంద్‌లో పాల్గొనాలి : ఫయాజ్



ప్రజాపక్షం/బిజినేపల్లి : ఈనెల 18న జరగనున్న తెలంగాణ రాష్ట్రబంద్‌కు సిపిఐరాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ అన్నారు. అందులో భాగంగానే జిల్లాలో ఉన్న బిసి సంఘాల జెఎసి ఇతర ఉద్యమ సంస్థలు 18వతేదిన నిర్వహించే బంద్‌కు జిల్లాలో కూడా జిల్లా కార్యవర్గం కౌన్సిల్ ప్రజాసంఘాల నాయకులు , మండల కార్యదర్శులు ఇతర గ్రామ పట్టణ కార్యదర్శులు పార్టీ నాయకత్వం అంతాకూడా తమ తమ మండలాల్లో ప్రాంతాల్లో ఉన్న బిసి ఉద్యమకారులతో సమన్వయం చేసుకొని 18న జరగనున్న బంద్‌కు మద్దతు ఇచ్చి పాల్గొనాలని కోరారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న బంద్‌ను విజయవంతం అయ్యేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న పార్టీ యంత్రాంగమంతా కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.



హనుమకొండలో...



భద్రాద్రి కొత్తగూడెం ...

# బిసి రిజర్వేషన్లు అమలయ్యేదాక పోరాటం ఆగదు

## రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చకుంటే అగ్నిగుండమే : తాటిపాముల

ప్రజాపక్షం / ఖిలా వరంగల్ : స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిపే దాకా ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని, కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హెచ్చరించారు. బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సిపిఐ బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారఖో,నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ శాసనసభలో బిసి రిజర్వేషన్‌పై ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ఆరు నెలలు దాటిన పట్టించుకోకపోవడం బిసిలను అవమానపరచడమేనన్నారు . రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే శక్తి లేకపోతే రాజీనామా చేయాలన్నారు. ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల బిసి సంఘాల ప్రతినిధులతో ప్రధానమంత్రి దగ్గరికి రాష్ట్రపతి దగ్గరికి తీసుకెళ్తానని చేసిన వాగ్దానం ఏమైందన్నారు. జిఒ 9పై హైకోర్టులో పిటిషన్ వేసిన రెడ్డి జాగృతికి చెందిన బుట్ట మాధవరెడ్డినితో పాటు బిసి ద్రోహులకు తగిన గుణపాఠం తప్పదన్నారు. బిసి వ్యతిరేక విధానాలను విడనాడకపోతే వారికి పుట్టగతులుండవని హెచ్చరించారు. బిసిలకు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం లభించే వరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడి పోరాడుతామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి ప్రసంగిస్తూ రాజ్యాధికారం కోసం బిసిలు ఐక్యంగా పోరాడాలని బిసి పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా నాయకులు దండు లక్ష్మ ణ్ ,గన్నారపు రమేష్, గుండె బద్రి, సంగీ ఏలేంధర్ బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, బిసి హక్కుల సాదన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజు, సిపిఐ సమితి సభ్యులు ఎండి అక్బర్ పాషా, సుంకరి భవాని, యాకాగ్రమ చారి,దగ్రు బిసి హక్కుల సాదన సమితి నాయకులు చిట్యాల సువర్ణ, పరికరాల రమేష్, నల్లతీగల కుమార్, రాజేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి బిసి వ్యతిరేక విధానాన్ని నిరసించండి : సిపిఐ,బిసి సంఘ నాయకుల పిలుపు

హనుమకొండ : దేశంలో జనగణనతోపాటు కుల గణన చేసి బహుజనుల యొక్క జనాభా ఆధారంగా చట్టసభల లో స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో ఉపాధి రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి కేంద్ర పాలకులపై ధ్వజమెత్తారు. బుధవారం హనుమకొండలోని కాళోజీ నారాయణరావు సెంటర్లో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ రాస్తారోకో నిర్వహించడం జరిగినది. ఈ నిరసన రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కార్రే బిక్షపతి, రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా జీవో 9 ద్వారా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్‌కు పంపించడం జరిగినా గవర్నర్ వివక్షతతో కేంద్రానికి పంపకుండా పెండింగ్‌లో పెట్టడాన్ని రాష్ట్ర హైకోర్టు స్టే ద్వారా బిసి రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని ధ్వజమెత్తారు. ఈనెల 18న బిసి ఐక్య కార్యాచరణ జరిపే బంధును విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మ ణ్, ఊట్కూరు రాములు, ఏదునూరి మునిగాల బిక్షపతి యేశ బోయిన శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు గుంటి రాజేందర్, బిసి హక్కుల సాధన సమితి జిల్లా అ ధ్యక్ష కార్యదర్శులు బత్తిని సదానందం, నేదునూరి రాజమౌళి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

### బిసి రిజర్వేషన్ బిల్లుకు మోకాలడ్డుతున్న మోదీ : సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్రంలోని మోడి ప్రభుత్వం మోకాలు అడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బిసిల పట్ల కేంద్రానికున్న వైఖరి బహిర్గతమవుతోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ అనుబంధ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం బిసిహెచ్‌ఎస్, సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ తెలంగాణ ఉభయ సభల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించి ఆర్డినెన్స్ ఇవ్వకుండా మోదీ ప్రభుత్వం తొక్కిపట్టిందని ఆరోపించారు. బిసి జెఎసి తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్య లు కంచర్ల జమలయ్య, ఎస్‌కే ఫహీమ్ జిలాల్ సమితి స భ్యులు ధీటి లక్ష్మీ పతి, భూక్యా శ్రీనివాస్, గుత్తుల సత్యనారాయణ, నాయకులు చింతాలరాజు, బోయిన విజయ్‌కుమార్ ఏ లక్ష్మీ నారాయణ, బత్తుల రమేష్, జహీర్, శ్రీను, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్లకు బిజెపి అడ్డు తగదు :లక్ష్మ ణ్

మంచిర్యాల : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుపడటం తగదని, హైకోర్టు స్టేను వెంటనే రద్దు చేసి 42 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు. బిసి హక్కుల సాధన సమితి, సిపిఐ ఇ చ్చిన పిలుపులో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబి చౌరస్తాలో సిపిఐ, బిసి హక్కుల సాధన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వనం సత్యనారాయణ, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెండ్ల శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీ ఖాన్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి కుంచాల శంకరయ్య, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

### బిసిలకు వ్యతిరేకంగా ఉన్న బిజెపిని గద్దె దింపాలి : పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ: బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ సిపిఐ కార్యాలయం నుండి ఐబి, కోర్టు, బస్టాండ్ వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ముందు 167వ జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక కర్త, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ, బిసి హక్కుల సాధన సమితి, బిసి సంఘం నాయకులు పల్లా రంగారెడ్డి, వెంకట్రాములు, యాదయ్య, వెంకటయ్య,వెంగలయ్య, అనిత, జనార్ధన్‌రాజు, శ్రీను, యాదయ్య, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో...



దేవరకొండలో...

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేటలో నూతనంగా నిర్మించిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని కీసర ఆర్‌డిఒ వెంకట ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట తహాశీల్దార్ యాదగిరిరెడ్డిలు బుధవారం పరిశీలించారు. శామీర్‌పేట గ్రామంలో అద్దె భవనంలో నడుస్తున్న ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని దర్గా సమీపంలో నిర్మించిన నూతన భవనాన్ని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు గురువారం తరలించనున్నారు. నూతన భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆర్‌డిఒ, శామీర్‌పేట తహాశీల్దార్‌లు పర్యవేక్షించి సంబంధిత అధికారులతో చర్చించారు.



## గురుకుల పాఠశాల పూర్వవైభవానికి కృషి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** గురుకుల్ పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై అఖిలపక్ష సమావేశంలో గురుకుల్ పాఠశాలకు పూర్వవైభవానికి మన మందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అఖిలపక్ష నాయకులు సింగిరెడ్డి రాంరెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, వేముల సంజీవ గౌడ్, జెఎసి కన్వీనర్, రేసు లక్ష్మారెడ్డిలు తెలిపారు. బుధవారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి ప్రధానోపాధ్యాయురాలుతో పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు చందుపట్ల మైపాల్ రెడ్డి, నాయకులు కొమ్మిడి మధుసూదన్ రెడ్డి, అనుభయ్, సారా మురళి గౌడ్, ఎండి నజీర్, అల్లు కమలాకర్, ఖలీల్, బబ్బురి శ్రీనివాస్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, రజిని, సోషల్ మీడియా ఎండి సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారుడి ప్రాణాలు కాపాడిన శివకుమార్



**ప్రజాపక్షం/దుండిగల్ :** జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సూరారం సిగ్నల్ వద్ద బాలనగర్ నుంచి మెదక్ వెళ్తున్న బస్ కింద ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి బస్ కింద పడడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్నటువంటి ట్రాఫిక్ మార్షల్ కట్టేబోయిన శివకుమార్ వెంటనే స్పందించి సెకండ్ సమయంలో ద్విచక్ర వాహనదారుడి ప్రాణాలు కాపాడాడు. ఈ విజువల్స్ చూసిన పలువురి వాహనదారులు వాహనాలు పక్కకు ఆపేసి ప్రాణాలు కాపాడిన శివకుమార్ ను అభినందించారు.




## రాశి పంప్స్ కంపెనీ ప్రారంభం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేజ్ 2లో నూతనంగా ఏర్పాటు చేసిన రాశి పంప్స్ పరిశ్రమను ఎపి మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌కుమార్‌తో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి వస్తున్న తొలి మోటర్ పంప్స్ రాశి పంప్స్ అని ఇది గర్వించదగ్గ విషయమని అన్నారు. రాశి పంప్స్ అధినేత ఎలిశాల కృష్ణ సాధారణ కుటుంబం నుండి వచ్చి మంచి పంప్స్ కంపెనీ ప్రారంభించడాన్ని ఆయన అభినందించి హర్షం వ్యక్తంచేశారు. కృష్ణ మాట్లాడుతూ రాశి పంప్స్ వినియోగదారుల కోసం నాణ్యమైన మోటర్లను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దుర్వాసనలో దుండిగల్ డబుల్ బెడ్రూమ్స్

**ప్రజాపక్షం/దుండిగల్ :** సిపిఎం పార్టీ దుండిగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో దుండిగల్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను సందర్శించారు. దుండిగల్ గండి మైసమ్మ మండల కార్యదర్శి బొడిగె. లింగస్వామి సమస్యలను తెలుసుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు వివిధ సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుండిగల్ డబుల్ బెడ్ రూమ్స్ లో డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని డ్రైనేజీలు మొత్తం నిండిపోయి రోడ్లమీద పారుతుందని తెలిపారు. దీనితో దుర్వాసన వస్తుందని దోమలు విపరీతంగా వస్తున్నాయని అక్కడ నివాసం ఉన్న ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉందని, పారిశుద్ధ్యం సరిగా లేదని మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని లేనియెడల ప్రజలందరిని సమీకరించి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దివ్య, జ్యోతి, రాధిక, డి.లక్ష్మి, సుజాత, సమరీన్, విజయలక్ష్మి, ముంతాజ్ బేగం, అస్మా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్ బిల్లు

# పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాల్సిందే

* సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్? బోస్
* 18న రాష్ట్ర బంద్‌కు పిలుపిస్తూ ర్యాలీ




**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలన్న డిమాండ్‌తో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి, బిసి హక్కుల సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఇసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్ నుండి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్‌లు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సకుటుంబ సర్వే గణాంకాల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానించిన మేరకు పంపిన బిల్లును పార్లమెంట్ ఆమోదించాల్సిందేనన్నారు. దేశ జనాభాలో 'మేమెంత–మాకంత' అన్న నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలు గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్‌రెడ్డి, స్వామి, సిపిఐ కార్యవర్గ సభ్యులు శంకర్, లక్ష్మి, కిషన్, ధర్మేంద్ర, హరినాథ్, శ్రీనివాస్, సత్యప్రసాద్, బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి జి.కృష్ణ, అధ్యక్షులు బాపిరాజు, గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ్, సిపిఐ సభ్యులు బి.శ్రీనివాస్, ప్రమీల, మహాలక్ష్మి, సిహెచ్ మాధవి, తెలంగాణా రాష్ట్ర రైతు సంఘ రాష్ట్ర కోశాధికారి డిజి నరేందర్, ప్రసాద్, జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తే కేసులు పెడతాం

### మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి




**ప్రజాపక్షం/శామీర్‌పేటః** ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయానికి తరలించాలని, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను దిక్కరించి మరోచోట ఉన్న భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ భవనాన్ని తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులపై, నాయకులపై లోకాయుక్తలో కేసులు పెడతామని మేడ్చల్ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన శామీర్‌పేటలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శామీర్‌పేట గ్రామం లో నడుస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అరకొర వసతులతో నడుస్తోందని, వినియోగదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ప్రభుత్వ హయాంలో దాతల సహకారంతో శామీర్‌పేట దర్గా సమీపంలో నూతన భవనాన్ని నిర్మించారని చెప్పారు. తేది 15/09/2025 నాడు ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీధర్, 23/09/ 2025 నాడు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి లు మండల పరిషత్ కార్యాలయానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని చెప్పారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని ప్రజలందరికి అందుబాటులో, సౌకర్యంగా, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలతో ఉన్న మండల పరిషత్‌కు సబ్ రిజిస్ట్రార్‌ను తరలించాలని ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించిన, బేఖాతార్ చేసిన సంబంధిత అధికారులు, నాయకులపై తీవ్రమైన కేసులు పెడతానని హెచ్చరించా రు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డిపై లోకాయుక్త లో కేసులు పెట్టానని ఆయ న గుర్తు చేశారు. ఈ భవనం ప్రారంభోత్సవానికి సంబంధిత శాఖల మంత్రి వస్తాడని చెబుతున్నారని ఎవరొచ్చినా ప్రభుత్వ నిబంధనలను పాటించకుంటే నూతన భవనం ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని చెప్పారు. దాతల సహకారంతో నిర్మించిన భవనానికి అనుమతులు లేవని అలాంటి చట్టవిరుద్ధమైన భవనాన్ని అధికారులు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, అలియాబాద్ మాజి సర్పంచ్ కమఠం కృష్ణారెడ్డి, శామీర్‌పేట సొసైటీ డైరక్టర్ తుంకి బిక్షపతి, మజీద్‌పూర్ మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేష్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఊరడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం కోరల్లో చెంగిచెర్ల...

### బిక్కుబిక్కుమని బ్రతుకుతున్న గ్రామ ప్రజలు



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** హైదరాబాద్ మహానగరానికి అతి సమీపంలో ఉన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి బాగా జరుగుతుందని అనుకోని ఎన్నో ఆశలతో ప్రతి రూపాయి కూడా పెట్టి ఎన్నో ఆశలతో మంచి వాతావరణం లో ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో కలసి బ్రతుకుతున్న జనజీవనంలోకి ఒక మహమ్మారి సంస్థ జంతువుల యొక్క కళేబరాలతో చేస్తున్న నిర్వాకం వలన తీవ్ర వాతావరణ కాలుష్యంతో అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులకు గురౌతు అనేక రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కొత్త చెందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చెంగిచెర్ల ప్రజలతో కలసి మండి ముట్టడి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కొత్త చెందర్ గౌడ్ మాట్లాడుతూ, మండి దాదాపు 16 సంవత్సరాల నుండి ఉందని కానీ కొంతకాలంగా మండిలో బైలరింగ్ పేరు తో ఇతర జంతువులయొక్క కళేబరాలు (బయోఆర్గానిక్స్), ఎముకలు, జంతువుల యొక్క చర్మం వంటి వాటితో ఆయిల్ తయారీ కర్మాగారం ఏర్పాటు చేయడంతో ఆయిల్ తయారీ కర్మాగారంనుండి విపరీతమైన కాలు ష్యం పెరిగి భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై పొగ ప్రాణాంతకమై విషపూరితమైన దుర్వాసనతో కూడుకున్న గాలికి చిన్న పిల్లలనుండి పెద్దలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. శ్వాసకోశ, గుండెకు సంబందించిన వ్యాధులు, చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని సందర్భాలలో శ్వాసఆడక ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలూ ఉన్నాయన్నారు. రోజంతా దట్టమైన పొగ, భయంకరమైన దుర్వాసనలతో స్థానికంగా ఉండే ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ భయంకరమైన కాలుష్యం ఒకవైపు ఉంటే జంతువుల యొక్క కళేబరాలు ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో కుక్కలు, పందులు, ఈగ లు, దోమలు, పెరిగి ప్రజలు అనేక అనారోగ్యాల బారినపడుతున్నారని, మండి నిర్వాహికులపై మండిపడ్డారు. దుర్వసన వస్తే చెంగిచెర్ల ప్రజలతో కలసి పెద్దస్థాయిలో ప్రతిఘటిస్తాం అని హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు కొత్త ప్రభాకర్, కుర్రి శివశంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, కొత్త సుశాంత్ గౌడ్, గణేష్ నాయక్, ఉమేష్ చారీ, లింగస్వామి, కట్ట జగన్ సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా ఏర్పాట్లు : కలెక్టర్




**ప్రజాపక్షం/వికారాబాద్ :** ధాన్యం సేకరణ ప్రక్రియ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సరిహద్దులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది లు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని మంత్రులకు వివరించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులు పలు సుచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ట్రైనింగ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

# అక్రమ పార్కింగ్... ట్రాఫిక్ పోలీసులు చోద్యం



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** రామంతాపూర్, ఉప్పల్, నాచారం, ఎఎస్‌రావు నగర్‌లాంటి ప్రధాన రహదార్లలో నిత్యం వందలాది వాహనా ల రాకపోకలకు తోడు ఇరు పక్కలా ఉండే వ్యాపార సంస్థలు, చిరు వ్యాపారాల స్థావరాల్లో కొనసాగుతున్న అక్రమ పార్కింగ్‌లతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన ట్రాఫిక్ పోలీసులు వ్యాపారస్తులతో ఏర్పరచుకొన్న లావాదేవీల కారణంగా నామమాత్రపు చర్యలు, తూతూ మంత్రంగా చలానులు విధిస్తూ చోద్యం చూస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జిహెచ్‌ఎంసి ఉప్పల్, కాప్రా, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఆల్వాల్ సర్కిళ్ల ప్రాంతాలతో పాటు మున్సిపల్ కమిషనరేట్ పరిధుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఫలితంగా పలు ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, వ్యాపార సముదాయాలు, చిరు వ్యాపారాలు చేసే తోపుడు బళ్లు, మొబైల్ టిఫిన్ సెంటర్ల వద్ద ఒక్కోచోట పదుల సంఖ్యలో వాహనాలు అక్రమంగా పార్కింగ్ చేస్తుండటం వల్ల ఆ రహదార్ల లో వెళ్లే వాహనదారులకే కాకుండా పాదచారులు సైతం నానా ఇబ్బంది పడుతున్నారు. వివిధ పనుల కోసం వచ్చే వాహనాలు వందల్లో ఉంటుండగా వీటిని ఎక్కడ పడితే అక్కడ నిలుపుతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వ్యాపార సంస్థలకు అనుమతులివ్వటంలో విధిగా పార్కింగ్ సదుపాయం ఉండాలన్న నిబంధనలను అమలు చేయటంలో మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోక పోవటమే దీనికి కారణమవుతోంది. దీనికి తోడు సాయం త్రం అయ్యేసరికి అన్ని ప్రాంతాల్లోని ప్రధాన రహదార్ల పక్కనే చాట్ వ్యాపారుల సంఖ్య అధికంగా ఉండటం సమస్యను మరింత తీవ్రం చేస్తోంది.

**విధి లేక నిలిపిన వాహనదార్లకు మాత్రమే ట్రాఫిక్ చలానులా**

ఉప్పల్, నాచారం, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో వ్యాపారులతో ఉండే లావాదేవీల కారణంగా ఆయా దుకాణాల వద్ద అక్రమ పార్కింగ్ చేస్తున్న వారిని చూసీ చూడనట్లు వదిలి పెడుతున్న ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు తప్పని సరిగా తమ పనులకు అక్కడికి వచ్చే వారికి స్థలం లేక కాసేపు నిలిపినా చలానుల కొరడా ఝుళిపిస్తుండటం విడ్డూరంగా ఉందని ఆక్షేపిస్తున్నారు.

కొనుగోళ్ల కోసం వచ్చే తమకు ఆయా వ్యాపారులు పార్కింగ్ సదుపాయం ఏర్పరచపోవటం వల్లే తాము సమీపంలో పార్కింగ్ చేసి కాసేపట్లో వచ్చినా ట్రాఫిక్ పోలీసులు చలాను విధించటం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు. పార్కింగ్ వసతి కల్పించకుండా వాహనదారుల జేబులు ఖాళీ చేస్తుండటం సరైంది కాదని, పార్కింగ్‌లేని వ్యాపారులపై ఎందుకు చర్యలు తీసుకోరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు గత 5 మాసాలలో సగటున రోజుకు వంద చొప్పున కేవలం 14111 అక్రమ పార్కింగ్‌లపై చలానులు విధించిన తీరు ఆశ్చర్యం కల్గిస్తోంది. ఉప్పల్, రామంతాపూర్, నాచారం ప్రధాన రహదార్లలో వేలాది సంఖ్యలో ఉన్న వ్యాపార సంస్థల వద్ద ఉంటున్న అక్రమ పార్కింగ్ వాహనాలకు ట్రాఫిక్ పోలీసులకు కనపడవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.




## యాదగిరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తెలంగాణ రాష్ట్ర అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డును డా.శివరాత్రి యాదగిరి అందుకున్నారు. ఈ కార్యక్రానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. ఇండియా 2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును మగ్దుంనగర్‌లోని చైతన్య విద్యా నికేతన్ హైస్కూల్ చైర్మన్ తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.శివరాత్రి యాదగిరి గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ భారత నిర్వాహకులు సుదర్శన్ ఆచార్య, మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంతోష్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డిలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికార్లతో కల్సి బుధవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణాబాయి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా కోఆపరేటీవ్ అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొంటోందని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు అవసరమైన చర్యలన్నీ సకాలంలో తీసుకోవాలన్నారు. మంత్రులు జిల్లా కలెక్టర్లకు దీనికి సంబంధించి సూచనలతో కూడిన ఆదేశాలు జారీ చేసారు.



## మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య వినతి

**ప్రజాపక్షం/కోట్‌పల్లి:** మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోట్‌పల్లి మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డకింద అంజయ్య వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మత్సశాఖ సంఘం మాజీ అధ్యక్షలు నక్కల బందయ్య, విట్టల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో 19వ వార్షిక రాజీవ్‌గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** తెలంగాణ ఎన్ఎస్‌యుఐ తరపున రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో బుధవారం ఐడిపిఎల్ వద్ద 19వ వార్షిక రాజీవ్‌గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం బహుమతి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు కూన రాఘవేంద్రగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎన్ఎస్‌కెకె కళాశాల మొదటి బహుమతిని, విద్యా కళాశాల రెండవ బహుమతిని, ఎస్ఆర్ జూనియర్ కళాశాల మూడవ బహుమతిని గెలుచుకున్నాయి. విజేతలకు రూ.5000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులో పోటీస్ఫూర్తిని పెంపొందించేందుకు శారీరక, మానసిక దృఢత్వాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతీ సంవత్సరం ఇలాంటి క్రీడా సమ్మేళనాలను నిర్వహిస్తున్నందుకు గొల్ల జాన్‌ని ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ బిల్లా, యువజన కాంగ్రెస్ నాయకుడు శివ, ఎన్ఎస్‌యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయిస్తా : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్‌టిసి కాలనీఫేజ్2లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బుధవారం పర్యటించి క్షేత్రస్థాయిలో గల సమస్యలు తెలుసుకున్నారు కాలనీ వాసులు మాట్లాడుతు ఆర్‌టి సి కాలనీఫేజ్2 కాలనీలోని ప్రధాన డ్రైనేజీ ట్రంక్ లైన్‌లు పని చేయకపోవడం వల్ల సాయిబాబా ఆలయ వీధి డ్రైనేజ్ లైన్ఎత్తుగా మారిందని దీని వలన వర్షాకాలంలో, డ్రైనేజి నీరు నిలిచి ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త డ్రైనేజ్ లైన్ పనులకు, రోడ్డు పునరుద్ధరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అతి త్వరలోనే నిధులు మంజూరు చేయడం జరుగుతుంది.రాబోయే రోజుల్లోకాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
### డిసి వంశీకృష్ణ, కార్పొరేటర్ లచ్చిరెడ్డి




**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు అన్నారు. బుధవారం డివిజన్‌లోని విజయపురి కాలనీ ఫేస్2, మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో నిర్వహించిన మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంను జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ కాలనీలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ జరుపుతున్నామని వారు తెలిపారు. కాలనీ ప్రజలు శుభ్రత విషయంలో జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ నీలిమా, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ అధ్యక్షులు మూర్తి, విజయపురి కాలనీ ఫేస్2 అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ చారి, పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మహేందర్‌రెడ్డి, విజయ్, మురళి, రాజు, జిహెచ్‌ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది



**ప్రజాపక్షం/కొందుర్గు:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని బిఆర్‌ఎస్ నాయకుడు బోడంపాటి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని మహదేవ్‌పూర్ గ్రామంలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న రజిత అనే ఉపాధ్యాయురాలు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రజిత అనే ఉపాధ్యాయురాలు పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థుల చదువు కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. విద్యార్థులకు చిన్నతనం నుండే సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఎంతోమంది విద్యార్థులకు గురుకులాలు పంపించిన ఘనత రజిత అనే ఉపాధ్యాయురాలిదేనని అన్నారు. అప్యాయంగా పలకరించడంతో పాటు క్రమ శిక్షణతో కూడిన విద్యనే అంధించడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలు ప్రమోషన్ రావడంతో వేరే స్కూల్‌కు బదిలీపై వెళ్ళడంతో గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు దుఖ సాగరంతో విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజా రామేశ్వర్‌రెడ్డి, రామచంద్రయ్య, పాఠశాల చైర్మన్ రవీందర్, రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు పోషక ఆహారం అందించాలి : జ్యోత్స్న



**ప్రజాపక్షం/కొందుర్గు:** గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం ఇవ్వడంతోపాటు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేయించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొందుర్గు సెక్టార్ ఇన్‌చార్జి జ్యోత్స్న అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషక ఆహారం, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించారు. పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోత్స్న మాట్లాడు తూ పోషక ఆహారం మానవ శరీరానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు చిన్నారులకు పోషక ఆహారం అంధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతోపాటు పోషకాహారం, రోగ నిరోధక వ్యవస్థలను బలోపేతం చే స్తుందని వివరించారు. జీర్ణక్రీయను మెరుగు పరుస్తుందని, మానసిన ఆరోగ్యాన్ని సైతం అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. పోషక ఆహారం చర్మం, జుట్టు, ఆకృతిని మెరుగు పరచడంలో ఎంతో సహాయ పడుతాయని వివరించారు. ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడి కేంద్రాలకు అంధించేందుకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి గర్భిణీ, బాలింతలు విధిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి..
### గున్‌గల్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/యాచారం :** గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని యాచారం సిఐ నందిశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గున్‌గల్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొందరు చెడు వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్త్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి డగ్స్ వల్ల ఎంతో మంది చిన్నారుల జీవితాలు అగమై పోతున్నాయని పెర్కోన్నారు. గంజాయి రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొందమంది యువకులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. యువత సమాజాభివృద్ధి కోసం పాటు పడాల్సిన అవసరం ఉందని పేర్కోన్నారు. కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్ దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హదుకుమార్, కాళాశాల ప్రిన్సిపాల్ . ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



# సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి
### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని,ఈ సర్వేలో ఉద్యోగులందరు పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టాలని తెలిపారు.అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు,ఎన్.ఆర్.ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ ఈ నెల 14వ తేదీ మంగళవారం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈనెల 25వ తేదీ వరకు జరిగే విజన్ 2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను,కోడ్‌ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పా టు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.

## జంతుహింస నివారణ చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సదర్ పండుగకు అనుమతి ఇచ్చే ముందుకు చట్ట ప్రకారం జం తు హింస నివారణ చర్యలు తీసుకోవాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. జంతు హిం స నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నా రో చెప్పాలని పశు సంవర్థకశాఖ ముఖ్య కార్యదర్శి, హైదరాబాద్, సైబరాబాద్, రామగుండం పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. సదర్ పండుగ పేరుతో జంతు హింస జరుగుతోందంటూ వినతిపత్రం ఇచ్చినా డిజిపి చర్య లు తీసుకోలేదనంటూ కరీంనగర్ జిల్లాకు చెందిన గౌతం వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ బుధవారం విచారించారు. జంతు హింస నివారణా చట్టాన్ని ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాల ని పిటిషనర్ కోరారు. దీనిపై న్యాయమూర్తి స్పం దిస్తూ, సదర్ అనుమతి మంజూరు చేసేముందు పిటిషనర్ వినతి పత్రంలోని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించా రు. విచారణ 27కు వాయిదా వేశారు.

### రాడార్ ప్రాజెక్ట్ సెంటర్‌కు భూ కేటాయింపుపై కేంద్రం రాష్ట్రాలకు నోటీసులు

వికారబాద్ జిల్లా దామగుండం ఇఎల్‌ఎఫ్ రాడార్ ప్రాజెక్ట్ సెంటర్‌కు కేంద్రానికి సుమా రు 3 వేల ఎకరాల అటవీ భూమి కేటాయిం పు చేస్తూ రాష్ట్రం తీసుకున్న నిర్ణయాన్ని సవా లు చేసిన పిటిషన్‌ను హైకోర్ట్ విచారించింది. కౌంటర్లు దాఖలు చేయాలని, గతంలో సమర్పించిన వివరాలకు అదనపు వివరాలివ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. బయోడైవర్సిటీ యాక్ట్ కమిటీ పనిచేస్తోందో లే దో చెప్పాలంది. ఫారెస్ట్ ల్యాండ్ కేటాయింపు నేపథ్యంలో అదనపు అటవీ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలంది. దామగుండం ఫారెస్ట్ ప్రొటెక్షన్ జేఏసీ వేసిన పిటిషన్‌పై విచారణను నవంబర్ 13కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ బెంచ్ ఆదేశించింది. 2020 నాటి పిటిషన్‌లో ఇప్పటి వరకు రాష్ట్రం కౌంటర్ వేయలేదని, కేంద్రం వేసినప్పటికీ అందులో వివరాలు పూర్తిగా లేవని అమికస్‌క్యూరీ చెప్పారు. దీంతో డివిజన్ బెంచ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మరోసారి నోటీసులు ఇచ్చింది.

## పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి
### శంకర్‌పల్లి ఎపిడిఓ వెంకయ్య గౌడ్

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని శంకర్ పల్లి ఎంపిడిఓ వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆయన గ్రామ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నపూర్తి చేయించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారందరికీ డబ్బులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, మెయింటెనెన్స్ ఎలా ఉంది తదితర అం శాల గురించి కూడా చెప్పడం జరిగింది అన్నారు. ఎంపిఒ గిరి రాజు, సూపర్డెంట్ గోపాలకృష్ణ, ఎపిఒ నాగభూషణం, పంచాయత్ రాజ్ ఎఇ,ఎఇ మిషన్ భగీరథ,ఎఇ హౌసింగ్ తదితరులు ఉన్నారు.

## కాలనీవాసుల కష్టాలు తీరుస్తా : మధుయాష్కీ



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** ఎల్‌బినగర్‌లోని సింధూర్ ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.ఎల్బీనగర్‌లోని సింధూర్ ఎంక్లేవ్ కాలనీలోని యువేరా అపార్ట్మెంట్‌లో స్థానికులు ఏర్పాటు చేసిన సమావేశములో మధుయాష్కి గౌడ్ మాట్లాడుతు కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నామని, ప్రైవేట్ టాక్సీవాళ్లు రోడ్ల పక్కనే వాహనాలు పార్కు చేస్తున్నారని, ఇదేమని అడిగితే దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్కును అభివృద్ధి చేయాలని డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. ఎల్బీనగర్ ప్రధాన జాతీయ రహదారి నుంచి సింధూర్ ఎంక్లేవ్ కు నేరుగా రోడ్డు కనెక్టివిటీ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సర్వీస్ రోడ్డులో కాలనీకి వచ్చే దారిలో అడ్డగోలుగా పార్కింగ్ చేయకుండా పోలీసు అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి లాండ్ ఆర్డర్ ఎస్ఐతోనూఎల్బీనగర్ మాట్లాడి టాక్సీ డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రోడ్ డవలప్మెంట్ చైర్మెన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మనసురాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి అపార్ట్మెంట్ వాసులు నర్సిరెడ్డి రాజేందర్ రెడ్డి జానకి రామ్ రెడ్డి రాజు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## భూములు ప్రభుత్వానికి ఇచ్చే ప్రసక్తే లేదు
### మొండిగౌరేల్లి గ్రామానికి చెందిన రైతులు తహసీల్దారుకు వినతి..



**ప్రజాపక్షం/యాచారం :** యాచారం మండల పరిధిలోని మొండిగౌరేల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వానికి ఇచ్చే ప్రసక్తే లేదని ఆగ్రామ రైతు లు తెల్చి చెప్పారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు అయ్యప్పకు అంద జేశారు. ఈ సంధర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో సమావేశం నిర్వహించాల్సి ఉండగా యాచారం తహశీల్దారు కార్యాలయం లో నిర్వహిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమన్నా రు. దానిని పూర్తిగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. మొండిగౌరేల్లి గ్రామంలోని సర్వే నంబర్ 19,68,127లో821ఎకరాల 11 గుంటల భూమిని,సేకరించేందుకు మార్చి 10న టిజి ఐఐసి ప్రకటన విడుదల చేసిందన్నారు.విటిలో ప్రభుత్వ అసైన్‌మేంటు భూములు, పట్టా భూములున్నాయని రైతులు తెలిపారు.అధికారులు సర్వే చేస్తారని తెలువడంతో రై తులు పెద్దెత్తున తహశీల్దారు కార్యాలయంకు వచ్చి అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో టిజిఐఐసి తీసుకుంటున్న భూముల్లో దాదాపు 150 ఎకరాల వరకు పట్టా భూములున్నాయని అన్నారు.ఎకరం భూమికి కోటి రూపాయలకు పైగానే ధర పలుకుతుంది. ఆ భూములను వదులు కోవడానికి రైతులు సిద్దంగా లేరని తెలిపారు. ప్రాణాలైన అర్పిస్తాం మా భూములు ఇవ్వమని రైతులు తెల్చి చేబుతున్నారు.రైతులు తహశీల్దారు కార్యాలయంకు వచ్చారని తెలుసుకున్న అర్డిఒ అక్కడి రాలేదు. దింతో గత్యంతరం లేని పరిస్తితిలో రైతులు వేనుదిరిగారు. గ్రామంలో దండోర వేసి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగంగా రైతులతో సమావేశం ఎర్పాటు చేయాలని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి , రైతులు తదితరులు పాల్గోన్నారు.

# రానున్న మూడేళ్లలో బిసిలదే రాజ్యాధికారం
### బిసిలు జెండాలు మోయడమే కాదు.. ఎ జెండాలు చేయాలి : తీర్మాన్ మల్లన్న



**ప్రజాపక్షం/షాద్‌నగర్:**బిసిలు జెండాలు మోయడమే కాకుండా ఏజెండాలను తయారు చేసే విధంగా సిద్ధం కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బిసిలకు ఓటు బ్యాంకుగానే చూశారే తప్పా ఏనాడు రాజ్యాధికారం దిశగా కృషి చేయలేదన్నారు. సుమారు 78ఏళ్లుగా బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, రానున్న మూడేళ్ల కాలంలో బిసిలదే రాజ్యం అన్న విషయాన్ని ప్రతి ఒక్క బిసి బిడ్డ గుర్తించుకోవాలని సూచించారు. బిసి ఐక్యత బలపడితేనే బిసిలకు రాజ్యాధికారం త్వరగా వచ్చేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బిసిల ఐక్యత అనేది క్రమంగా పెరుగుతుందని వివరించారు. తాను నేతృత్వం వహిస్తున్న టిఆర్‌పి పార్టీ బిసిల హక్కుల కోసం కడపటి దాకా పోరాడుతుందని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడటంతో పాటు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయమే కాకుండా సామాజిక, సమానత్వం కోసం పాటుపడుతుందని, తెలంగాణ రాజ్యాంధికార పార్టీ వైపు బిసిలు మొగ్గు చూపిస్తున్నారని వివరించారు. గత 78ఏళ్లుగా అగ్రవర్ణా కులాల చేతుల్లో బిసిలు మోసానికి గురయ్యారని మండిపడ్డారు. చరిత్రలో బిసిలు వివిధ రాజకీయ పార్టీల జెండాలను మోశారే తప్పా ఏనాడు వారికి పార్టీలు రా జ్యాధికారం ఇవ్వలేదని మండిపడ్డారు. రానున్న మూడేళ్ల కాలంలో బిసిలు రాజ్యాధికారం దిశగా ముందుకు వెళ్ళడం జరగుతుందని, చైతన్యం కావాల్సిన అవసరం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీధర్ వర్మ మాట్లాడుతూ బీసిల హ క్కుల సాధన కోసం గ్రామీణ ప్రాంతాల్లో చైతన్య సాధన కోసం కార్యచరణ రూపొంధించనున్నట్లు తెలిపారు. రాజ్యాధికారమే లక్ష్యంగా బీసిలు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌పి నేతలు నీర టి ఆంజనేయులు, గుడాల గిరిబాబు, జనార్ధన్, రంగారెడ్డి జిల్లా బిసి మహాసభ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ, సోలిపేట శంకర్, నర్సింలు, గణేష్, యాదగిరి, రవి, శేఖర్, కూతలి వేణుగోపాల్, రామచందర్, యాదయ్యలు పాల్గొన్నారు.

## విశ్రాంత రాయబారి డా.సురేష్‌బాబుకి మంగోలియా ప్రతిష్ఠాత్మక అవార్డు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ టి.సురేష్ బాబుకు మంగోలియా ప్రతిష్ఠాత్మక 'ది ఆర్డర్ ఆఫ్ పోలర్ స్టార్' అవార్డు దక్కింది. భారతదేశంమంగోలియా దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మంగోలియా అధ్యక్షులు ఖురేల్సుఖ్ ఉఖానా మంగోలియా ప్రతిష్ఠాత్మక అవార్డుతో డాక్టర్ టి.సురేష్ బాబును సత్కరించారు. భారత దేశం, మంగోలియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారత రాయబారిగా డాక్టర్ సురేష్ చేసిన అత్యుత్తమ కృషిని ఈ అవార్డు ద్వారా మంగోలియా గుర్తించింది. డాక్టర్ సురేష్ ప్రతిష్ఠాత్మక 'ది ఆర్డర్ ఆఫ్ పోలర్ స్టార్' అవార్డును అందుకోవడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని సిఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించిన చిలుక ఉపేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ఏకై క లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ఆహ్వానం మేరకు నూతనంగా ప్రారంభమైన బస్సు సేవలను దిల్‌షుఖ్‌నగర్ డిపో మేనేజర్ సమంతతో కలిసి ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించడమే తన భాధ్యత అని అన్నారు. కరోనా త ర్వాత కాలనీలో బస్ సేవలు నిలిచిపోయాయని, గత ఐదు సంవత్సరాల నుంచి స్థానిక ప్రజలు ఎదుర్కుంటున్న బస్సు లోపాన్ని గుర్తించి పునఃప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా గత నెలల్లో వివిధ పను ల అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కెఎల్‌ఆర్, టిపిసిసి ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి ల దృష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కరానికి మార్గం చూపినట్లు వివరించారు. ఇది ఒక ప్రారంభం మాత్రమే, డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ మేరకు ఆర్‌కెపురం డివిజన్ ప్ర జల కల నిజమైందని, ఆర్‌టీసి బస్సుల సేవల పునఃప్రారంభించినందుకు ఉపేందర్‌రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్‌లు తలాటి రమేష్‌నేత, కుంచారపు సురేష్, జ్ఞానేశ్వర్‌యాదవ్, పెద్ద పూర సైదులు, శేఖర్, మహేందర్, మహమ్మద్, లింగస్వామి గౌడ్, జగిని రమేష్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బంద్‌కు ఎంఆర్‌పిఎస్ మద్దతు
### బిసిల వాటా సాధనకు కృషి చేయాలి : మందకృష్ణ మాదిగ పిలుపు




**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** బిసిలకు ' స్థానిక సంస్థల్లో' 42శాతం రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న నిర్వహించతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణలో బిసిలందించిన సహకారం మరిచిపోలేమన్నారు. కనుక, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు సైతం బిసిల న్యాయమైన వాటా సాధనలో కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకు సిఎం రేవంత్‌రెడ్డి తీసుకొన్న నిర్ణయం అభినందనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బిసిల రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిన బిజెపి పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి రాకుండా తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడినా పార్లమెంట్‌లో చట్టం తేవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బిఆర్‌ఎస్ బిసి రిజర్వేషన్ల సాధనలో తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 50శాతం రిజర్వేషన్ల నిబంధన తొలిగిపోతే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు జనాభాకనుగుణంగా రిజర్వేషన్ల పెరుగుతాయని, తద్వారా సామాజిక న్యాయం దక్కుతుందని మందకృష్ణ పేర్కొన్నారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్ తదితర నేతలు పాల్గొన్నారు.

### 23న రాజ్‌భవన్ ముట్టడి

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 23 నుంచి 28 వరకు వివిధ రూపాల్లో ఉద్యమిస్తామని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి మేధావుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల రామకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. 23న రాజ్‌భవన్ ముట్టడి, 25న ప్రజా సంఘాలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం, 26న ఒయు ఆర్ట్స్ కళాశాల ముందు ప్రదర్శన, 28న బిజెపి రాష్ట్ర కార్యాలయం, కేంద్రమంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ రంగాల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకూ పోరాడుతాం



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేసే వరకు పోరాడుతామని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. బుధవారం ఎల్‌బినగర్ శ్రీకాంతచారి చౌరస్తాలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పలువురు బిసి నాయకులతో కలిసి బొడ్డుపల్లి కృష్ణ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిసిలకు రిజర్వేన్లు దక్కకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మండిపడ్డారు. 9వ షెడ్యూల్‌లో చేర్చి రాష్ట్రంలో బిసి బిల్లును రాజ్యాంగ సవరణ చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.చుక్కయ్య, ఉడతల మల్లేష్‌గౌడ్, గోరుగంటి కృష్ణ, డి.నిరంజన్, పగిళ్ల జోజి, తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో ఇద్దరు బాలుర అదృశ్యం

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు బాలురు అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్‌లోని గ్రీన్ ఫీల్డ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న శ్యామ్ సూర్య వెంకటేష్ (14) అక్టోబర్ 14వ తేదిన పాఠశాల ముగిసిన తరువాత సాయంత్రం 4.30 ప్రాంతంలో ట్యూషన్‌కు వెలుతున్నాని తెలిపి ఇంటి నుండి వెళ్ళాడని కాని అదే ట్యూషన్‌లో శ్యామ్ సూర్య వెంకటేష్ సోదరి కూడా చదువుకోవడానికి వెలుతుందని తెలిపారు. తన సోదరుడు శ్యామ్ ట్యూషన్‌కు రాలేదని సోదరి ఇంట్లో తెలపడంతో తల్లిదండ్రులు పోలీసులను అశ్రాయించారని తెలిపారు. అదే విధంగా శ్యామ్ సూర్య వెంకటేష్ చదువుతున్న పాఠశాలలోనే సాయి స్వదీప్ (14)9వ తరగతి చదువుతున్నాడని అతను కూడ అక్టోబర్ 14వ తేది నుండి కనిపించకపోవడంతో వారి తల్లిదండ్రులు అరా తీయగా అతడు కూడా ట్యూషన్‌కు వెళ్ళుతున్నానని చెప్పి ట్యూషన్‌కు వెళ్ళకపోవడంతో ఇద్దరు కలసి అదృశ్యమైనారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




# చాలా నచ్చింది

## చిట్ చాట్‌లో సిద్ధు జొన్నలగడ్డ

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మించినమ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. నీరజా కోన దర్శకత్వంలోటిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా సిద్ధు జొన్నలగడ్డ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఏడాదిన్నర క్రితమే నీరజ కోన కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. అయితే క్యారెక్టరైజేషన్ మీద ఇంకా వర్క్ చేద్దాము అని చెప్పాను. టిల్లు స్క్వేర్ చేసిన తర్వాతసినిమా కాబట్టి క్యారెక్టరైజేషన్ స్ట్రాంగ్‌గా వుండాలని భావించాం. క్యారెక్టరైజేషన్ చాలా సినిమాలు ముందుకు తీసుకెళ్తుంది. అలా స్టోరీ లాక్ చేసుకున్న తర్వాత అనౌన్స్ చేశాం. తెలుసు కదా సినిమాలో నా క్యారెక్టర్ చాలా స్ట్రాంగ్‌గా ఉండబోతుంది. కచ్చితంగా ఆడియన్స్‌ని షాక్ చేస్తుందని నమ్ముతున్నాను. ఇందులో మంచి హ్యూమర్ కూడా ఉంటుంది. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత సినిమా మీద అద్భుతమైన బజ్ వచ్చింది. ఇందులో వరుణ్ క్యారెక్టర్ తను మామూలుగా ఉన్నప్పటికీ తన ఆలోచనలు చాలా రాడికల్ గా ఉంటాయి. ఖచ్చితంగా ఆడియన్స్‌కి ఆ క్యారెక్టర్ చాలా కొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని నమ్మకం ఉంది.ఇది ఒరిజినల్ ఫిల్మ్.ఇందులో మీరు 80% కొత్త సీన్స్ ఉంటాయి. ఇంతకుముందు చూసిన సీన్స్ లాగ ఉండవు. లవ్ స్టోరీ లవ్ మ్యారేజ్ ఫ్యామిలీ రిలేషన్ షిప్ గురించి డిస్కషన్ ఉంటుంది. కానీ ప్రతి సీను చాలా కొత్తగా ఉంటుంది. నీరజచాలా స్ట్రాంగ్ క్యారెక్టర్స్‌తో వచ్చారు. రాశి, శ్రీనిధి క్యారెక్టర్స్ స్ట్రాంగ్ ఉంటాయి. వాళ్ళకి మించిన స్ట్రాంగ్ క్యారెక్టర్ హీరోది. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత దీని కంటూ ఒక జానెర్ ఏర్పడుతుందని అనిపిస్తుంది. నీరజ ఐడియా చాలా కొత్తగా ఉంది. నాకు నచ్చింది. అయితే క్యారెక్టర్ కుదిరితేనే షూటింగ్‌కి వస్తానని తనకు ముందుగానే చెప్పాను. అలాంటి క్యారెక్టర్ కుదిరిన తర్వాతే షూట్ స్టార్ట్ చేశాము. ట్రైలర్‌లో ఉన్న ప్రతి సీన్ సినిమాలో ఉంటుంది. ట్రైలర్‌లో చివర్లో వైవా హర్ష సీన్ తప్పితే మిగతా అన్ని సీన్లు సినిమాలో వుంటాయి. నాకే నా మీద ఎక్కువ అంచనా ఉంది. ఏ సినిమా చేసిన అందుకే చివరి క్షణం వరకు వదలకుండా కూర్చుంటాను.ఒక క్రేజీ క్యారెక్టర్ చేస్తున్నామని మనకి అనిపించాలి కదా. ఇప్పుడు డిటిఎస్ చూసి వచ్చిన తర్వాత చాలా ఎక్సట్ అవుతున్నా. ఇదే ఆడియన్స్ కూడా ఫీల్ అవుతారని భావిస్తాను.కథ లో ఒక యూనిక్ నెస్ ఉంది. తనకి తొలి రోజు నుంచి అదే విషయం చెప్పాను. కథ చాలా బాగుంది. దానికి తగ్గట్టు క్యారెక్టర్జేషన్ డెవలప్ అయితేనే చేద్దామని చెప్పాను. అలాంటి యూనిక్ క్యారెక్టర్ ఇందులో కుదిరింది. ఒక ప్రాజెక్టు కమిట్ అయినప్పుడు నిర్మాత ఎవరిని బేస్ చేసుకుని ఆ ప్రాజెక్ట్ చేస్తున్నారనేది చాలా ఇంపార్టెంట్. తెలుసు కదా విషయానికొస్తే విశ్వమీకు నచ్చింది కాబట్టి సినిమా చేయండి అని చెప్పారు. అలాంటప్పుడు నాకు చాలా రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. నేను ఇన్వాల్వ్ అయ్యాను అంటే నాకు ఎవరు కథలు చెప్పలేదు. నాకోసం ఎవరు కథలు రాయలేదు. సినిమా ఎలా తీయాలో నేర్చుకోవాల్సి వచ్చింది. నా ప్రొడ్యూసర్స్ నన్ను నమ్మి సినిమా చేస్తున్నప్పుడు 100% దానికి నేను న్యాయం చేయాలి. సినిమా హిట్ అయితే గ్రేట్ డైరెక్షన్, మ్యూజిక్, సినిమాటోగ్రఫీ, యాక్టింగ్ అంటారు. అదే సినిమా పోతే నేను ఇన్వాల్వ్ అయ్యాను కాబట్టి నా వల్ల పోయింది. హిట్ అయితే అందరికీ క్రెడిట్ పోతే.. నా ఒక్కడికే బ్లేమ్. దానికి తెగించే ఇక్కడ ఉన్నాను. డైలాగ్ చెప్పి కార్వాన్‌లోకి వెళ్లిపోవాలని నాకు ఉంటుంది. నేను ఇన్వాల్వ్ అవ్వకుండా సినిమా చేయడం అనేది నా కల. అయితే నాకు ఆ లగ్జరీ లేదు. ఫిలిం మేకింగ్‌లో ఎక్కువ వుండటంతో ప్రాసెస్ ని ఎంజాయ్ చేయలేకపోతున్నాను. ఆడియన్స్ థియేటర్ ఎక్స్పీరియన్స్‌ని నేను ఎంజాయ్ చేస్తున్నాను. నేను అనుకున్నది వాళ్లు కూడా ఫీలవుతున్నారా లేదా అనేది కిక్ ఇస్తోంది. జాక్ సినిమా తర్వాత ఒకరోజు డైరెక్టర్ కొరటాల శివఫోన్ చేసి' టిల్లుతో ఆల్ టైం హై చూశావు, జాక్‌లో చూశావు.. ఇక నువ్వు ఏం చేసినా ఆ రెండిటి మధ్య చూస్తావు' అన్నారు.ఈ మాట ఇకపై ఎలాంటి సిచువేషన్స్ అయినా ఇలా చూడాలని ఒక థాట్ ని కలిగించింది. కొత్తవారితో కలిసి వర్క్ చేయడం ఒక రిస్క్‌తో కూడుకున్న పనే. అయితే రిస్క్ తో పాటు ఒక రివార్డు కూడా వుంటుంది. నీరజ గారితో వర్క్ చేయాలనుకున్నప్పుడు ఎలాంటి టీంతో వెళ్ళాలనేది ముందుగానే నిర్ణయించుకున్నాం. పీపుల్ మీడియా ప్రొడక్షన్ హౌస్, మ్యూజిక్ తమన్, ఎడిటర్ నవీన్ ఇలా చాలా ఎక్స్పీరియన్స్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పనిచేశారు. మీరు ట్రైలర్ టీజర్ చూస్తే ఎక్కడ కూడా కొత్త సినిమా కొత్త డైరెక్టర్ చేసిన సినిమాలా వుండదు.ఒక పెద్ద సినిమా మేకింగ్ లానే ఉంటుంది. నా క్యారెక్టర్ సినిమాలో 23 నిమిషం తర్వాత ఒక వైల్డ్ టర్న్ తీసుకుంటుంది. ఖచ్చితంగా డైరెక్షన్ చేస్తాను. ఐడియాస్ ఉన్నాయి. అయితే దానికి సమయం కుదరాలి. ఈ కథకైతే ముగింపు ఉంది. టిల్లుకి కూడా మేము సీక్వెల్ చేస్తామని ఎప్పుడు అనుకోలేదు. జనం కోరుకున్నారు కాబట్టి అది జరిగింది. వరుణ్ క్యారెక్టర్‌కి ఆ డిమాండ్ వస్తే చేసే అవకాశం ఉంటుంది.

# ఆ కామెంట్స్ పట్టించుకోను

చిట్ చాట్‌లో ప్రియదర్శి



ప్రియదర్శి హీరోగా తెలుగు అమ్మాయి నిహారిక హీరోయిన్ గా నటిస్తున్న సినిమా మిత్ర మనాలి. కామెడీ ప్రధానంగా తెరకెక్కిన సినిమా ఇది. మిత్ర మండలి సినిమా నేడు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలోహీరో ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు.

*** జాతి రత్నాలు ఇచ్చిన కాన్ఫిడెంట్‌తోనే ఈ మూవీని ఓకే చేశారా?**

అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మను.

*** సోషల్ మీడియాలో వచ్చే నెగెటివ్ కామెంట్లు, క్రింజ్ అనే కామెంట్ల మీద మీ అభిప్రాయం ఏంటి?**

అవతలి వాళ్లని నవ్వించే ప్రయత్నం చేయడం తప్పు కాదు. కానీ అవతలి వాళ్లని తక్కువ చేసి కామెడీ చేయడమే నా దృష్టిలో క్రింజ్ అవుతుంది. కొన్ని సార్లు వాదనలు గెలవలేనప్పుడు, మనల్ని ఏమీ చేయలేకపోతోన్నప్పుడు అలాంటి నెగెటివ్ కామెంట్లను చేస్తుంటారు. కొన్ని కొందరికి వర్కౌట్ అవుతుంది.. ఇంకొన్ని కొందరికి వర్కౌట్ కావు.

*** ఇప్పుడు ఏ కామెడీ సినిమా వచ్చినా కూడా 'జాతి రత్నాలు'తో పోల్చుతున్నారు ? ఈ జానర్‌లోనే సినిమా ఎందుకు చేస్తున్నారు?**

'జాతి రత్నాలు', 'మిత్ర మండలి' ఒకేలా ఉండవు. 'జాతి రత్నాలు' తరువాత '35 చిన్న కథ కాదు', 'కోర్ట్' వంటి డిఫరెంట్ చిత్రాలు చేశాను. ఎప్పుడూ ఒకే రకమైన జానర్ చిత్రాల్ని చేయడం నాకు కూడా ఇష్టం ఉండవు. 'జాతి రత్నాలు' టైపులో ఎవరైనా కథ చెబితే కూడా వద్దని అంటాను.

*** మీ 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ జరుగుతోందా?**

విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది. నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే బాగుంటుంది. కానీ కావాలనే ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారు. కించ పర్చాలని, కిందకు తొక్కాలని టార్గెటెడ్‌గా హేట్‌ను వ్యాప్తి చేస్తున్నారు. అలాంటి ద్వేషాన్ని వ్యాప్తి చేసే వాళ్ల కోసం మేం నలుగురు కలిసి ఆ ఫన్నీ వీడియోని చేశాం. అలా టార్గెటెడ్ హేట్రెడ్‌ని స్ప్రెడ్ చేసే వాళ్లు కనీసం సొంత పేరు కూడా పెట్టుకోరు. ఏవేవో పేర్లతో, ఫేక్ ఐడీలతో ఇలాంటి పనుల్ని చేసే వారిని మనం ఏం చేయగలం.

***మిత్రమండలి' ఆడియెన్స్‌కి నచ్చకపోతే.. నా నెక్స్ట్ సినిమాని చూడకండి' అని అంత పెద్ద స్టేట్‌మెంట్ ఎందుకు ఇచ్చారు?**

'మిత్ర మండలి' మీద నాకున్న నమ్మకంతోనే అలా అన్నాను. నాని అన్నకి 'కోర్ట్' మీద ఉన్న నమ్మకంతో ఈవెంట్‌లో అలా చెప్పారు. నాక్కూడా నా 'మిత్ర మండలి' మీద అంతే ప్రేమ, నమ్మకం ఉంది. అందుకే అలా అన్నాను. అంతే కానీ మిగతా చిత్రాల్ని తక్కువ చేయాలనే ఉద్దేశం నాకు లేదు.

*** మీ చేతిలో ప్రస్తుతం ఎన్ని ప్రాజెక్ట్‌లు, ఎన్ని డిఫరెంట్ కథలు ఉన్నాయి?**

ప్రస్తుతం నా దగ్గరకు చాలా డిఫరెంట్ కథలు వచ్చాయి. అందులో 'ప్రేమంటే' అనే మూవీ షూటింగ్ జరుగుతోంది. మరో రెండు కథలు నాకెంతో నచ్చాయి. వాటికి సంబంధించిన ప్రకటన త్వరలోనే జరుగుతుంది.

# తొలితరం గాయని రావు బాల సరస్వతి కన్నుమూత



తెలుగు సినిమా తొలి తరం నటి, గాయని రావు బాల సరస్వతి కన్ను మూశారు. తొంభై ఏడు సంవత్సరాల వయసున్న రావు బాల సరస్వతి వృద్ధాప్య సమస్యలతో గత కొద్దిరోజులుగా బాధ పడుతున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో ఆమె తుది శ్వాస విడిచారు. రావు బాలసరస్వతీ దేవి 1928 ఆగష్టు 29న జన్మించారు. .పాతతరం తెలుగు చలనచిత్ర నటి, నేపథ్యగాయని. లలిత సంగీత సామ్రాజ్ఞిగా బాలసరస్వతీ దేవి ప్రసిద్ధి పొందారు.ఆకాశవాణి సంగీత కార్యక్రమాలలో ఆమె కంఠం తెలుగు వారికి సుపరిచితం. సినిమాలలో నేపథ్యగాయనిగా ఆమె తెలుగు వారి హృదయాలను దోచుకున్నారు. మధురమైన కంఠస్వరం బాలసరస్వతీదేవిది. ఆరో ఏట ప్రారంభమైన ఆమె గాత్ర మాధుర్యం అరవయ్యో ఏట వరకు కొనసాగింది. రావు బాల సరస్వతి మద్రాసులో పుట్టి పెరిగినప్పటికీ 1934లో వీరి కుటుంబం గుంటూరు తరలి వచ్చింది. హెచ్.ఎం.వి. ద్వారా ఈవిడ పాటలన్నీ విని సి.పుల్లయ్య 'సతీ అనసూయ' చిత్రంలో అవకాశమిచ్చారు. అప్పుడు ఈవిడ వయసు ఏడేళ్ళు. ఆ విధంగా ఈవిడ 80 యేళ్ళ క్రితం తన మొదటి చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో గంగ పాత్రలో పాడుతూ నటించింది. కవి బలిజేపల్లి లక్ష్మీకాంతం 'ఏది దారి నాకిచట ఈ కలుష భూతములపాలైతిని..' అనేది ఈ సినిమాలో ఈవిడ పాడిన పాట. ఆకుల నరసింహారావు సంగీతం. చిన్న వయసులో సినిమా పాటపాడి గాయనిగా, నటిగా అందరి ప్రశంసలు అందుకున్నది. 1936లో విడుదలైన ఈ చిత్రంలో 60 మంది చిన్నపిల్లలు నటించడమేఈ సినిమాలోని ప్రత్యేకత. భక్తతుకారాం, 'ఇల్లాలు', భక్త కుచేల, బాలయోగిని వంటి సినిమాలో నటించడంతో పాటు ఆమె పాటలు కూడా పాడారు. తెలుగు సినిమా ప్రముఖులు చిరంజీవి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నిర్మాత దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ వంటి పలువురు ప్రముఖులు ఆమెకు సంతాపం ప్రకటించారు.

# 'ఎద మాటున' పాట ఆవిష్కరణ



టీఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న క్రైమ్ థ్రిల్లర్ సీమంతం. హీరోగా వజ్రయోగి, హీరోయిన్‌గా శ్రేయ భర్తీ నటిస్తున్నారు. సుధాకర్ పాణి దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమా 'యద మాటున' పాటను ప్రముఖ సంగీత దర్శకులు ఆర్.పి.పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్.పి.పట్నాయక్ మాట్లాడుతూ.. మంచి కాన్సెప్ట్‌తో వస్తోన్న సీమంతం సినిమా విజయం సాధించాలి, అందరికి మంచి పేరు రావాలని, నవంబర్ 14న థియేటర్స్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమాను అందరూ ఆధరించాలి, అలాగే యద మాటున సాంగ్ బాగుందని అన్నారు. ఈ చిత్రం ప్రశాంత్ టాటా నిర్మాణంలో, గాయత్రి సౌమ్య గుడిసేవ సహనిర్మాతగా తెరకెక్కుతుంది.






# బిజెపిలో బిసిలు ఎక్కడ?

## కేంద్రమంత్రిని ప్రశ్నించిన రాజాసింగ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిపై మరోమారు ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ టికెట్ కేటాయించిన నిమిషాల వ్యవధిలో ఆయన చేసిన వ్యాఖ్యలు చేశారు. 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, కిషన్ రెడ్డి రాజ్యం, కిషన్ రెడ్డి రాజ్యం. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తు లో ఒక బిసి తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల కానీ, పెద్ద ఎన్నికల కానీ వస్తే బిసిలనే మర్చిపోతారు అని రాజాసింగ్ ఆరోపించారు. 'బిసిలను మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్‌సిలు, బిసిలు, ఎస్‌టిలు లేదా ఓబిసిల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బిసి కార్డును ప్లే చేసి, బిసి సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మరోసారి ఘటు విమర్శలు చేశారు. బిసి సమాజాన్ని మోసం చేస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# కేంద్రం విముఖత (మొదటి పేజీ తరువాయి)

క్లీనర్లు, టార్పలిన్లు, మున్నగు వాటి జిల్లాల వారిగా లభ్యతపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సిసిఐ టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, వెంటనే కలెక్టర్లు జిన్నింగ్ సెంటర్లు గురువారంలోపు నోటిఫై చేసి,పత్తి కొనుగోళ్లు కూడా ఆరంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పంటల కొనుగోళ్లకు ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఒక హెచ్ఒడిని సమన్వయ అధికారిగా నియమించా మని, వీరు ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లతో సమన్వయం చేసుకుని రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హకా ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయి పాల్గొన్నారు.
























Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com